ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543

ఉదయం

TELEPHONE: 4343

చందా రేట్లు

	పోస్టు ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో. బా.నెం. 334 విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 12/2/87

సంపుటి 9 సంచిక 171 విజయవాడ, డిసెంబర్ 23, 1968 సోమవారం 6 పేజీలు 12 పైసలు

అంధుని అనల్ప ప్రజ్ఞ

పాట్నా, డిసెంబర్ 22— అంధుడైన ఒక వ్యక్తి మగధ విశ్వ విద్యాలయం నుంచి రాజకీయ శాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీని సంపాదించాడు. మిత్రత్వం ఒలి. ధైర్యోత్సాహాల పట్ల అచంచల అఖండ ప్రతిజ్ఞను ప్రదర్శించ గలిగాడు.

ఈ వ్యక్తి పేరు శ్రీ భరత్‌మిశ్రా. ఈయన బీహార్ రాష్ట్ర అంధుల సంఘానికి సంస్థాపకుడు. 1958 లో అంధుల పాఠశాల నుంచి మెట్రిక్యులేషన్‌లో ఉత్తీర్ణుడైనాడు. తర్వాత పాట్నా యూనివర్శిటీలో ఎం. ఏ. డిగ్రీని పొందాడు.

అమెరికన్‌ల చంద్రమండల యాత్రలో తొలిఘట్టం

50 వేల మైళ్ళు వెళ్ళిన పిదప మార్గాన్ని తప్పిపోకుండా నౌకను మళ్ళించుకున్న వైనం

లక్ష్యంవైపు విజయవంతంగా పయనిస్తున్న ముగ్గురు గగనవిజేతల అపూర్వానుభవాలు

కేప్ కెనెడీ, డిసెంబర్ 22—

ముగ్గురు యాత్రికులతో చంద్రమండలంవైపు పయనిస్తున్న అపోలో-8 రోదసీ నౌక తన మార్గాన్ని ఏమాత్రం తప్పిపోకుండా తొలిసారి గమనాన్ని విజయవంతంగా మార్చుకొని, అపూర్వ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నది.

భూమి నుంచి బయలుదేరి సుమారు వద కొండు గంటలు గడచిన తర్వాత అపోలో-8 రోదసీ నౌక ఈ అద్భుత విన్యాసాన్ని జరిపింది. ఆ సమయానికి అది భూమి నుంచి 50,000 మైళ్ళపైగా ప్రయాణించింది.

ఈ నౌక తన గమ్యాన్ని చేరేలోగా ఇట్టి విన్యాసాలను పెక్కుసార్లు నిర్వహించవలసి వున్నది

కాటర్న్‌రాకెట్ మూడవ ఘట్టం నుంచి విముక్తమైనప్పుడు అపోలో నౌకలో ఏదో చిన్న లీ ఎం ఏర్పడింది. అందుచేత దాన్ని తొలిసారిగా తిన్నటి మార్గానికి మళ్ళించడం కొంచెం కష్టమైంది.

ఈ విన్యాసంవల నౌక ఇంజన్ సామర్థ్యాన్ని పరీక్షించడానికి పైలట్లకు అవకాశం చిక్కింది అది సమర్థంగా పని చేసినప్పుడే వారు చంద్రమండలం కక్ష్యలో ప్రవేశించి, తిరిగి దానిలో నుంచి వెలుపలికి రాగలుగుతారు.

వారు మూడు సెకండ్లుపాటు ఇంజన్‌ను నడుపుకొని తమ నౌకను తిరిగి తిన్నటి మార్గంలో వుంచుకొన్నారు. ఇంజన్ సక్రమంగా పనిచేస్తున్నట్టు వారు కనుగొన్నారు.

విన్నర్మాత్ 11-30 గంటలయేసరికి అపోలో నౌక 19 000 మైళ్ళు ప్రయాణించింది, తమ యాత్ర సాఫీగా కొనసాగుతున్నదని రోదసీ యాత్రికులు తెలియజెశారు.

చంద్రలోకయాత్ర జరుపుతున్న యాత్రికులు అంత ఎత్తునుంచి చూస్తే భూమి తమకు ఎలా కనిపిస్తున్నదో అభివర్ణిస్తూ ఇలా అన్నారు. "అది మనోహరమైన దృశ్యం."

జేమ్స్ లొవెల్ ఇలా చెప్పారు; "నేను చిటచిపరవున్న చిలీ మొదలుకొని మొత్తం అమెరికాను చూడగలిగాను.

"మిత్రమా! భూమి నాకు ఎలా కనిపిస్తున్నదో అభివర్ణించడానికి నిజంగా మాటలు చాలడంలేదు.

"నేను ఒక గుండ్రని కిటికీ నుంచి విశ్వాన్ని చూస్తున్నాను భూమి ఎలా కనిపిస్తున్నదనుకున్నావు: దానికంటె నా కిటికీయే పెద్దదిగా వున్నట్టు నేను భావించాను. పశ్చిమ ఆఫ్రికా కూడా చాలా స్పష్టంగా వున్నది."

జనరల్ ఫిలిప్స్ ప్రకటన

అపోలో-8 తన చంద్రమండల యాత్రకు ఉపక్రమించిన తర్వాత జరిగిన పత్రికా గోష్ఠిలో బ్రోగ్రామ్ డైరెక్టర్, మేజర్ జనరల్ కామ్యుల్ ఫిలిప్స్ మాట్లాడుతూ ఇలా చెప్పారు:

"అపోలో-8 చంద్రమండల యాత్ర జరుపుతున్నది. అది అంతా సక్రమంగా పనిచేస్తున్నది. కాటర్న్-5 యాత్ర పూర్తిగా లోపరహితమైనది. అదే విధంగా రోదసీ నౌక పనిచేసిన తీరుకూడా అమోఘం.

"కొన్ని క్లిష్ట దశలను అధిగమించగల్గాము. అయితే, ముమ్ముందు మరి కొన్ని విషమ ఘట్టాలను ఎదుర్కొనవలసి వున్న మాట మేము మరువలేదు నౌకా సామర్థ్యంపై మాకు పూర్తివిశ్వాసం వుంది. మా నావికులు తమ యాత్రను దిగ్విజయం చేయగలరు."

ఈ అత్యద్భుతమైన ప్రయోగాన్ని తిలకించిన వారిలో నౌకాయాత్ర వైతాళికుడు ఛార్లెస్ లిన్‌బర్గ్, మసాచూసెట్స్ సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీ, అయన సతీమణీ వున్నారు.

ఈ పరమాద్భుత ప్రక్రియను దెబ్బయి పైగా దేశాల రాయబారులు, దౌత్య ప్రతినిధులు వీక్షించారు.

ముగురు చంద్రమండల యాత్రికులు భారత కాలమానం ప్రకారం నేటి ఉదయం 1.06 గంటలకు నిద్రలేచారు.

అపోలో-8 రోదసీనౌక చంద్రమండలం వైపు పయనిస్తున్నదు తటస్థ మండలాన్ని చేరగానే భూమ్యాకర్షణ ప్రభావం వల్ల గమనవేగం గంటకు సుమారు 2,500 మైళ్ళకు తగ్గుతుంది. అప్పటికి అది రెండు వంతుల ప్రయాణాన్ని పూర్తి చేస్తుంది.

అటు తర్వాత చంద్రమండల ఆకర్షణ వల్ల అది తిరిగి తన గమనవేగాన్ని గంటకు సుమారు 5,000 మైళ్ళ వరకు పెంచుకుంటుంది.

క్రిస్మస్‌కు ముందు రోజున చంద్రమండలం దరిదాపులలోకి వెళ్ళగానే అపోలో-8 తన సర్వీస్ మాడల్ మోటార్‌ను ప్రయోగించుకొని, వేగాన్ని తగ్గించుకొని, చంద్రమండలం కక్ష్యలో ప్రవేశిస్తుంది. ఇప్పటి అంచనాల ప్రకారం అది చంద్రమండలం చుట్టూ పదిసార్లు తిరుగుతుంది.

పదవ చంద్రమండల పరిభ్రమణం పూర్తికాగానే సర్వీస్ మోడల్ మరల అపోలో-8 నౌకను భూమివైపుకు మళ్ళిస్తుంది, భూమికి తిరిగిరావడం, భూ వాతావరణంలో పునఃప్రవేశం జరపడం ఈ యాత్రలో అత్యంత క్లిష్టమైన ఘట్టాలు.

ఫ్రాంక్ బోర్మన్ చంద్రమండలంపైకలో ఎదురవుతూ తనకు కలిగిన అపూర్వానుభవాలను తెలియజేశారు.

తాను ఒక వైపున జిబ్రాల్టర్‌ను మరొక వైపున ఫ్లారిడాను ఒకే సమయంలో చూడగలిగినట్టు అయన చెప్పారు.

తమ విజయానికి చేనులు పులకే పెత్తగా అపోలో యాత్రికులు తమ అపూర్వానుభవాలను భూమిమీద గల మిత్రులకు వెంటనే తెలిపారు.

అపోలో యాత్రికులలో ఒకరు ఇలా చెప్పారు :— "మన ఛార్లెస్ కన్రాడ్‌కు చెప్పండి. అయన నెలకొల్పిన ప్రమాణం అల్పమైనదని."

కన్రాడ్ జెమినీ-11 రోదసీ నౌకలో భూమిచుట్టూ ఎరిభ్రమించినప్పుడు 815 మైళ్ళ ఎత్తువరకు ప్రయాణించి మానవ ప్రమాణాన్ని సృష్టించాడు.

జాన్సన్ అభినందనలు

వాషింగ్టన్, డిసెంబర్ 22 — వ్యాధికి చికిత్స పొందుతున్న ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న అపోలో-8 ప్రయోగాన్ని తిలకించారు. అ యన చంద్రమండల యాత్రికులకు అభినందన సందేశం పంపారు.

రోదసీలో యాత్రికుల మొదటి భోజనం

అపోలో రోదసీ నౌకలో పయనిస్తున్న ముగ్గురు యాత్రికుల లైఫ్ జాకట్ ఇచ్చినట్టు వార్త వచ్చింది.

రోదసీ నౌక ఒక సందర్భంలో అది పయనించవలసిన మార్గం తప్పింది. వెంటనే రోదసీ యాత్రికులు దాన్ని సరియైన మార్గంలో పుంజగలిగారు.

యాత్రికులు నేడు రోదసీలో మొట్ట మొదటిసారిగా భోజనం చేశారు.

చంద్రమండలం ఉపరితలం లేత ఊదా రంగులో కలదని రోదసీ యాత్రికుడు లొవెల్ తెలియచేశారు.

రష్యాచే కొత్త స్పుత్నిక్ ప్రయోగం

మాస్కో, డిసెంబర్ 22— బల్గేరియా, హంగరీ, తూర్పు జర్మనీ, పోలెండు శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణుల సహకారంతో సోవియెట్ యూనియన్ మొన్న రాత్రి "కాస్మాస్-261" స్పుత్నిక్‌ను ప్రయోగించింది. అది నిన్న ఉదయం భూప్రదక్షిణం చేయడం ప్రారంభించింది

భూమి వాతావరణం ఉన్నతభాగంలో కలిగే పరిణామాలను ఈ కొత్త స్పుత్నిక్ పరిశోధిస్తున్నట్టు సోవియెట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించింది.

సూర్యమండలం భోగట్టాను ఈ ఉపగ్రహంద్వారా సేకరించడం జరగగలదని ఆ ప్రకటన తెల్పుతున్నది.

రైలు ప్రమాదాలకు కారణాలు

సిబ్బంది పొరపాట్లేనని దర్యాప్తు సంఘం భావన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22—దేశంలో జరుగుతున్న రైలు ప్రమాదాలలో ఎక్కువ భాగం సిబ్బంది పొరపాటువల్ల జరుగుతున్నట్టు ఈ ప్రమాదాల దర్యాప్తు సంఘం అభిప్రాయపడింది.

1965-66 లో జరిగిన రైలు ప్రమాదాలను గురించి ఈ సంఘం దర్యాప్తు జరిపింది.

1965-66 లో మొత్తం 5062 రైలు ప్రమాదాలు జరిగినవి అంతకు ముందు ఏడాది 1964-65 లో జరిగిన ప్రమాదాల కంటె 55 శాతం కన్నువ.

రెండువేల ప్రమాదాలకుగల కారణాలను గురించిఈసంఘం దర్యాప్తుజరిపగా వాటిలో 1200 ప్రమాదాలు పనివారి అశ్రద్ధవల్ల జరిగినట్టు స్పష్టమైంది.

సాంకేతిక లోపాలవల్ల 500 ప్రమాదాలు జరిగినట్టుకూడా ఆ దర్యాప్తులో వెల్లడైనది. రైల్వే ప్రమాదాలను అరికట్టడానికి రైల్వే భద్రతా సంఘం వారు చేసిన సిఫారసులను రైల్వే బోర్డు పాటించలేదనికూడా ఆ సంఘం విమర్శించింది.

కుటుంబ నియంత్రణకు హోమ్యోపతి మందులు

పరిశోధనా కేంద్రాలను నెలకొల్పాలని సంకల్పించినట్టు కేంద్రమంత్రి సిన్హా వివరణ

గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళి వైద్యం చేయాలని హైదరాబాద్‌లో అఖిలభారత మహాసభను ప్రారంభిస్తూ వైద్యులకు ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 22—

గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళి, ప్రజలకు వైద్య సహాయం చేసే విషయంలో అలోపతి వైద్యులతో పోటీ చేయవలసిందిగా హోమియోపతి వైద్యులకు కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ సత్య నారాయణసిన్హా నేడు ఉద్బోధించారు

17 వ అఖిలభారత హోమ్యోపతి వైద్యుల మహాసభను మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు

తీరుక వైద్యంలో ఉత్తీర్ణులైన వైద్యులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళి వైద్యం చేయడానికి వెనుకాడుతున్నారని అందువల హోమోపతి డాక్టర్లు తమ ధైర్యం గొప్పతనాన్ని ఉజుపుచేసుకొనడానికి గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళాలని శ్రీ సత్యనారాయణ సిన్హా సూచించారు.

ఇతర వైద్యులతో సమానమైన పరిగణలో హోమియోపతికి ఇవ్వడం జరగదని కేంద్ర మంత్రి స్పష్టంచేశారు. అయితే, హోమియోపతితో సహా స్వదేశీ వైద్య విధానాలను ఆధునిక వైద్యంతో సమంగా చేయడానికి తమ శాయశక్తులా, కృషి చేయగలనని అయన హామీనిచ్చారు

హోమియోపతి వైద్యానికి ఇతర వైద్యాలతో సమానమైన పరిగణన

(మిగతా 3 వ పేజీలో)

'ఎస్. వి. డి. ప్రభుత్వాలవల్ల ప్రయోజనం శూన్యం'

ఉత్తర ప్రదేశ్ ఎన్నికల సభలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటన

బులంద్‌షార్, డిసెంబర్ 22—

దేశ పురోభివృద్ధికి ఏవిధంగాను సహాయపడలేని సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వాలు ఎట్టి ప్రయోజనాలను సాధించబోవని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ప్రజలు కాంగ్రెస్‌కు ఓటుచేసిన పక్షంలో సంయుక్త విధాయక్ దళ్ ప్రయోగాలపక్కనని గుణపాఠం చెప్పినట్టు కాగలదు, రాష్ట్రంలో శాంతి సౌభాగ్యాలు వర్ధిల్లాలంటే ప్రజలు పటిష్టమైన, శక్తివంతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగిన పార్టీని ఎన్నుకోవాలని ఆమె సూచించారు.

ఉత్తరప్రదేశ్ ఇప్పటికే చెనుకబడి వున్నదని, దళ్ ప్రభుత్వ కాలంలో మరి దెబ్బతిన్నదని ఆమె అన్నారు.

ఢిల్లీ నుంచి ఇక్కడికి వచ్చే సమయం 50 మైళ్ళ మార్గంలోను అసంఖ్యాక ప్రజలు ఆమెనుచూసి హర్షధ్వానాలు చేశారు. పెక్కు చోట్ల వారు కొందనుఅపి ఆమెకు పూలమాలలు వేశారు.

ఇక్కడికి చేరేలోగా ఆమె నాలుగు చోట్ల ప్రసంగించారు.

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అవసరమైనప్పటికి, అవి తరచుగా జరగరాదని. ప్రజలు జాగ్రత్తగా ఓటు చేసి సుస్థిర ప్రభుత్వం సాధించగల పార్టీని ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బలపడగలదని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

సుస్థిర ప్రభుత్వం స్థాపించగల పార్టి కాంగ్రెస్ ఒక్కటేనని ఎస్.వి.డి.ప్రభుత్వం నిరూపించింది

కాంగ్రెస్ పార్టి మాత్రమే బల, పర్, పత భారతమ్యం లేకుండా సర్వప్రజల సంక్షేమాన్ని కోరుతున్నదని ఆమె స్పష్టపరచారు.

హంగరీతో చెక్ మైత్రీ ఒప్పందం

ప్రాగ్ పార్లమెంట్ ఓటింగ్‌లో కొంతమంది పాల్గొనలేదట

ప్రాగ్, డిసెంబర్ 22— హంగరీ, బల్గేరియాలో చెకోస్లొవాకియా చుదుర్చుకొన్న మైత్రి ఒప్పందాలను పార్లమెంట్ ఆమోదానికి ప్రతిపాదించినప్పుడు ఓటింగులో పలువురు సభ్యులు పాల్గొనలేదు

గత ఆగస్టులో ఈ రెండు దేశాల సైనికులు రష్యా సేనలతో కలసి చెకోస్లొవాకియాలో ప్రవేశించినవి.

హంగరీ మైత్రీఒప్పందాన్ని ఆమోదానికి పెట్టినప్పుడు 18 మంది సభ్యులు వోటింగ్‌లో పాల్గొనలేదని ప్రాగ్ రేడియో పేర్కొన్నది

బల్గేరియాతో మైత్రీఒప్పందం. పరస్పర సహాయక ఒప్పందాన్ని ఓటింగ్‌కు పెట్టినప్పుడు 14 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

భారత సినిమా పరిశ్రమ పురోగతి

బొంబాయి, డిసెంబర్ 22—భారత దేశంలో చలన చిత్ర పరిశ్రమ 1966 కంటె 1967లో గణనీయంగా అభివృద్ధి చెందినట్టు ఒకసర్వేలో వెలడైనది.

1966లో దేశంలో మొత్తం 316 చలన చిత్రాలు తయారు కాగా, 1967లో వాటి సంఖ్య 333కు పెరిగింది.

దేశంలో ఇంత పెద్దఎత్తున చలన చిత్ర నిర్మాణంజరుగుతున్నదూజరగలేదు.

333 చలనచిత్రాలలో 248ప్రాంతీయ భాషా చిత్రాలుకాగా 85 హిందీచిత్రాలు. అయితే హిందీ చిత్రాలసంఖ్య అంతకు ముందు సంవత్సరం కంటె తగ్గింది. 1966లో మొత్తం 107 హిందీ చిత్రాలు తయారైనాయి,

1966 లో మొత్తం 41 తెలుగు చిత్రాలను నిర్మించగా 1967లో 61 చిత్రాలు విడుదలైనవి. 1967 లో తమిళంలో 67 చిత్రాలు, 24 కన్నడం చిత్రాలు, 39 మళయాళ చిత్రాలు, 20 మరాఠీ చిత్రాలు విడుదలకాగా పంజాబీ చిత్రాలు అయిదు, గుజరాతీ చిత్రాలు మూడు, అస్సామీ చిత్రాలు రెండు, ఒరియా చిత్రాలు రెండు విడుదలైనవి

కొంకణి, సింధి భాషలలో ఒక్కొక్క చిత్రం నిర్మించబడినవి.

బెంగాలీ భాషలో చలన చిత్రాల సంఖ్య 1966 కంటె 1967 లో తగ్గింది 1966 లో 30 చిత్రాలు నిర్మించబడగా, 1967లో 25 చలనచిత్రాలువిడుదలైనవి.

దేశం మొత్తంమీద సినిమా పరిశ్రమపై 90 కోట్ల రూపాయలు వ్యయమైనది. దేశంలో చలన చిత్రాలకు 90 కోట్లరూపాయలు అదాయం వస్తున్నది విడుదలకు ఎగుమతిచేయడంద్వారా మరి రెండు కోటి రూపాయలవరకు సంపాదిస్తుంది

ఈ ఏడు నాడు చలన చిత్రాల నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి 1967 వరకు దేశంలో మొత్తం 9335 చలన చిత్రాలను నిర్మించారు

మొత్తం దేశంలో 5600 సినిమా థియేటర్లు వున్నవి. ఈ థియేటర్లలో ప్రతి రోజు 50 లక్షల మంది ప్రజలు సినిమాలు చూస్తున్నారు.

లోకంతీరు

"ఏ విచిత్రా గుండూ, ఆ ఉత్తరాలు ?"

"నువ్వూ నాన్నా చిన్నప్పుడు రాసుకున్న ఉత్తరాలన్నీ సంకలనం చేస్తున్నా"

ఖామన్వెల్తు దేశాల శిఖరాగ్ర సమావేశం

జనవరి ఏడున ప్రారంభం

లండన్, డిసెంబర్ 22 — కామన్వెల్తు ఎదుర్కొంటున్న ఆర్థిక, రాజకీయ చిక్కులను గురించి చర్చించడానికి కామన్వెల్తు దేశాల అధినేతలు వచ్చేనెలలో ఇక్కడ సమావేశం కానున్నారు

అయితె వైదేశియాలో జరుగుతున్న అంతర్యుద్ధాన్ని ఈ సమావేశం అజెండాలో చేర్చలేదు.

జనవరి ఏడవ తేది నుంచి ప్రారంభం కానున్న ఈ సమావేశానికి 28 దేశాల ప్రధానులు అధ్యక్షులు హాజరు కాగలరని అనుకుంటున్నారు.

కెన్యా, ఘనా, పాకిస్తాన్ ప్రభుత్వాల అధికారులు ఈ సమావేశానికి హాజరుకారు. వారి ప్రభుత్వాలలో సీనియర్ మంత్రులు మాత్రం హాజరౌతారు.

1966 సెప్టెంబర్ 5 జరిగిన 23 కామన్వెల్తు దేశాల సమావేశానికి 13 దేశాల ప్రధానులు మాత్రమే హాజరైనారు. ఆ సమావేశం జరిగిన తర్వాత మరి అయిదు దేశాలకు— హరిషస్, బార్బడోస్, బోట్సానా లెసోతో, స్వాజిలెండ్— స్వాతంత్ర్యం వచ్చింది.

కిరాయి సైనికుల రిక్రూట్‌మెంట్‌పై నిషేధం

సభ్య దేశాలకు జనరల్ అసెంబ్లీ విజ్ఞప్తి

న్యూయార్క్, డిసెంబర్ 22—కిరాయి సైనికుల రిక్రూటింగ్ శిక్షణను నిషేధించాలని సమితి సభ్య దేశాలన్నిటికి జనరల్ అసెంబ్లీ నిన్న విజ్ఞప్తి చేసింది.

తమ దేశాలకు కిరాయి సైనికులుగా పనిచేయడాన్ని నేరంగా ఎరిగణించాలని అన్ని దేశాలు జనరల్ అసెంబ్లీ సూచించింది

జాతీయ విమోచన ఉద్యమాలను వ్యతిరేకంగా ఎనిచేస్తున్న కిరాయి సైనికులను ముర్దాబాజీలుగా ఎరిగణించాలని అయన చెప్పారు.

యువతరం సమస్యలపట్ల సానుభూతి వైఖరి

ఢిల్లీలో విశ్వయువక కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి ఉద్బోధ

అంతర్జాతీయ అవగాహన పెంపొందింపజేయడానికి సంస్థ కృషి చేయగలదని శ్రీ మూర్తీ ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22—

నేటి యువతరం సమస్యలపట సానుభూతి వైఖరితోను, నిర్మాణాత్మకమైన వైఖరితోను వ్యవహరించాలని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ నేడు ఉద్బోధించారు.

సమాజంలో కొత్త మార్పులను తేవడానికి యువతరంవారు సమ్మె చేయడానికే నిర్ణయించుకొంటున్నారని, అయితే కొత్త విధానాలను, కొత్త సిద్ధాంతాలను, కొత్త జీవన విధానాలకోసం వారు ఇందుకు ఉద్యమిస్తున్నారని రాష్ట్రపతి వివరించారు.

ఇక్కడ నేడు విశ్వయువక కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి పైవిధంగా అన్నారు.

యువతరంవారి అభిప్రాయాలను, సమస్యలను అవగాహనచేసుకొనడం చాలా అవసరమని ఈ సందర్భంగా రాష్ట్రపతి ఉద్బోధించారు.

యువతరంలో అశాంతికి కారణాలు

యువతరంలో అలజడికి, అశాంతికి మౌక గల కారణాలను వివరిస్తూ,శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞాన అభివృద్ధివల్ల వచ్చిన మార్పులకు అనుగుణంగా పరిణామాలను వ్యవహరించడంలకపోటున్నారని, విపరీతమైన మార్పులు చెందిన ప్రస్తుత జీవన విధానం అవసరాలను విస్మరించేటట్టుగా కొన్ని సమయాలలో వారు వత్తిడికి గురిఅవుతున్నారని రాష్ట్రపతి ఉద్ఘాటించారు.

పెద్దల జీవన విధానంలోను, వారి ఆలోచనలలోను నవ్యత లోపించినదని, ఎలా తంగా ఎక్కడ చూసినా సంఘ వ్యతిరేక శక్తులు తలదెత్తుతున్నాయని అయన వివరించారు.

ఉపప్రధాని శ్రీ మూర్తి దేశాలు ప్రసంగిస్తూ, సమాజ సంక్షేమం నిమిత్తం అవకు తాము అంకితమయ్యేవిధంగా యువకులు స్వేచ్ఛాభావాలను,అంతర్జాతీయ సహకారభావాలను "విశ్వయువక కేంద్రం" ప్రేరేపించగలదన్న నమ్మకం విశ్వాసాన్ని వ్యక్తంచేశారు

మేనేజింగ్ ట్రస్టీ శ్రీ రామకృష్ణ ఒజాకర్ మాట్లాడుతూ, విశ్వయువక కేంద్రం కార్యక్రమాలను రూపొందించడంలోను, విలువైన సలహాలిచ్చి తోడ్పడినందుకు అంతర్జాతీయ సౌభ్రాతృత్వ సంస్థకు చెందిన యువజన కార్యకలాపాల ఒర్మన్ నిబ్బుడు థాన్క్ లుడిరీ ఈవింగ్‌కు కృతజ్ఞత తెలియజేశారు.

అంతర్జాతీయ అవగాహన పెంపొందింపజేయడానికి ఇండియాలో "ఇండియా యూత్ సెంటర్ ట్రస్టు" ఏర్పాటుచేసిన కేంద్రాలలో "విశ్వ యువక కేంద్రం" మొట్టమొదటిది, ఈ పథకం విజయం కావాలని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ ఆశించినట్లుగా, విద్యా మంత్రిత్వ శాఖ చాలా ఎక్కువ కాలం ఆమోదించింది మారిన మంత్రిత్వ శాఖ ఈ కేంద్రానికి ఆర్థిక సహాయం చేస్తున్నది.

యువజనులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఈకేంద్రం దోహదం చేస్తుంది. విదేశ విద్యార్థులకు ఆతిథ్యం కేంద్రంగా ఈ "విశ్వయువక కేంద్రం ఉపకరించగలదు యువజన నాయకుల ద్వైపాక్షిక మార్పిడుల కార్యక్రమాలను ఈ కేంద్రం నిర్వహిస్తుంది.

కేంద్రం భవనానికి ఒక ప్లాటుభూమిని, అరు లక్షల రూపాయలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది కేంద్రం నిర్మాణానికి మొత్తం రు. 28 లక్షలు వ్యయంకాగలదు,

జనరల్ అసెంబ్లీ 23వ సమావేశం సమాప్తి

1969 కి 115 కోట్ల బడ్జెట్టు ఆమోదం

న్యూయార్క్, డిసెంబర్ 22 — ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 23 వ సమావేశం నిన్న ముగిసింది.

ఈ సమావేశంలో 1969 సంవత్సరానికి దాదాపు 115 కోట్ల రూపాయలు ఖర్చు కాగల బడ్జెట్టును ఆమోదించారు.

ఇది గత ఏడాది బడ్జెట్టు కంటె దాదాపు ఏడు కోట్ల రూపాయలు ఎక్కువ.

ముగింపు సమావేశం సందర్భంలో అసెంబ్లీ అధ్యక్షుడు గ్యాబమెలా ప్రసంగిస్తూ ప్రపంచంలో చెలరేగుతున్న ప్రధాన సమస్యలు పరిష్కారమైనట్లయితే ఆర్థిక ప్రయోజనాలు కలిగినవి ప్రభుత్వ విధానాలు మాత్రమేనని అన్నారు.

ప్రస్తుతం దేశాలు పోటీవాదానికంటె ఉద్రేకాలకు అధిక ప్రాధాన్యత మిస్తున్నాయని ఇది ప్రమాదకర ధోరణి అని అయన హెచ్చరించారు.

జనరల్ అసెంబ్లీ అధ్యక్షుని తుది ప్రసంగంలో మార్పులు

ఆసియన్ దేశాల ప్రతినిధుల అభ్యంతరాలపై

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 — ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 23 వ సమావేశం ముగింపు సందర్భంలో తాను రూపొందించిన ప్రసంగం పాఠాన్ని ప్రెసిడెంట్ ఎమిరిమో అరెవాల్వ్ కొంతలాగే మార్చవలసి వచ్చింది.

ఈ ప్రసంగం పాఠాన్ని ముందుగా విడుదల చేయడంలో దాన్ని పలువురు ప్రతినిధులు పి శీతంగా విమర్శించారు. కోస్టారికాకు చెందిన ఆసియన్. ఆఫ్రికన్ దేశాల ప్రతినిధులు అయిన కొన్నాయిలో దాదాపు తమను అన్యాయంగా వున్న కొన్ని పదాలను తొలగించవలసిందిగా కోరారు.

ఆ అధ్యక్షుడు ఆఫ్రికా దేశాల ప్రతినిధులు అభ్యర్థనను ఆమోదించి ఇచ్చిన భయపడి ఆ పదాలను తొలగించవలసిందిగా జనరల్ అసెంబ్లీ అధ్యక్షుని కోరారు.

చివరకు ప్రెసిడెంట్ అరెవాల్వ్ తన ప్రసంగంలో కొన్ని పదాలను తొలగించారు.

ప్రైవేట్ బాంబ్స్ చెల్లింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 22— ప్రమిదం ప్రైవేట్ బాంబ్లు విసిరి చెల్లింపు చేసే సెలవు ఒకటవ తేదీ నుంచి ప్రారంభం కాగలదు.

బాంబు పేలుళ్ల మేరకు రాయితీ చెల్లింపు జరుగగలదని అధికారి తెల్పారు.

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

పాడి పంటలు

అపూర్వ యాత్ర

చంద్రలోక యాత్రా పథంలో అమెరికా మరొక అడుగు ముందుకు వేసింది. నక్షత్ర మండలానికి మానవుడు వేస్తున్న నిచ్చెనలో అది మరొక మెట్టు ఎక్కింది.

బ్రహ్మాండమైన శక్తిగల శాటర్న్-5 రాకెట్ సహాయంతో అపోలో-8 రోదసీ నౌకను అమెరికా ప్రయోగించింది దీనిలో ముగ్గురు యాత్రికు లుండడమే కాదు, వారు చంద్ర మండలానికి అభిముఖంగా ప్రయాణం సమకట్టడం విశేషం

అపోలో రోదసీ నౌకలోని ముగ్గురు యాత్రికులు సుమారు మూడురోజులు ప్రయాణంచేసి చంద్రమండలాన్ని సమీపించాలి దాని చుట్టూ 20 గంటలసేపు ప్రదక్షిణంచేసి, తిరిగి మూడు రోజులపాటు ప్రయాణంచేసి భూమండలానికి దిగిరావాలి, అంతా సవ్యంగా జరిగితే, సంభవించగల అద్భుత సంఘటన ఇది.

చంద్రమండల స్వరూప,స్వభావాలు మానవునికి అపరిచితమైనవికావు ఆధునిక యుగం ప్రారంభమైన తర్వాత, వైజ్ఞానిక ప్రగతి ప్రారంభమైన తర్వాత చంద్రగోళాన్ని ఎప్పటికప్పుడు పరిశోధించి శాస్త్రవేత్తలు అనేకానేక నూతన విషయాలు కనుగొంటూనే వచ్చారు.

ఇక స్పుత్నిక్‌ల యుగం ప్రారంభమైన తర్వాత, భూమి వాతావరణాన్ని ఛేదించుకుని మానవ నిర్మితమైన ఉపగ్రహాలు రోదసిలో విహరించడం ప్రారంభించిన తర్వాత చంద్రలోకాన్ని గురించి మరిన్ని వివరాలు తెలియవచ్చాయి రేంజర్లు, ఆర్బిటర్లు, సర్వేయర్లు, జాండ్‌లు మరెన్నో చంద్రలోకాన్ని గురించి ఎన్నో నూత్న విషయాలను శాస్త్రజ్ఞులకు తెలియజేశాయి చంద్రుని ఉపరితలంపై బరువైన రోదసీ నౌకలు దిగవచ్చునని కూడా స్పష్టపడింది. చంద్రునిపై సురక్షితంగా రోదసీ నౌకలు దిగడం జరిగింది, చంద్రుని చుట్టూ ప్రదక్షిణం చేసిన రోదసీనౌక భూమికి నిరపాయంగా తిరిగి రావచ్చునని వెల్లడైంది. అందు చేత మానవులకు చంద్రమండలం ఒక విధంగా కొత్తదికాదు.

కాని, మానవులు ఆ మండలాన్ని స్వయంగా సమీపించి దర్శించడానికి యత్నించడం ఇదే ప్రథమం ఇందులో అమెరికన్లు కృతకృత్యులైతే మరెన్ని వినూత్న విషయాలు వెల్లడి కాగలవో? చంద్రో పరితలానికి కేవలం 70 మైళ్ళ ఎత్తునుంచే అమెరికన్ యాత్రికులు పరిభ్రమించబోతున్నారు ఇదే విశేషం.

రష్యా మొదటి స్పుత్నిక్‌ను ప్రయోగించినప్పుడు అదే అపూర్వ విజయంగా భావించి ప్రపంచం విస్తుపోయింది ఇప్పుడు స్పుత్నిక్‌లే కాదు, ల్యూనిక్‌లు, జెమినీలు, వోస్టాక్‌లు, సోయుజ్‌లు, ఆర్బిటర్లు, సర్వేయర్లు అన్నీ మొన్నటి అపోలో ప్రయోగంతో పోల్చితే మానవుడు తొలిసారిగా వేసే తప్పటడుగులుగానే కనిపిస్తాయి.

కాని, ముమ్ముందు జరుగనున్న అద్భుతాలతో పోల్చినప్పుడు ఇది కూడా మరొక తప్పటడుగుగా కనిపించక తప్పదు, అపోలో-8 జయప్రదమైతే, మరి రెండుమూడు ప్రయోగాల తర్వాత, మరొక ఏడాదిలోనే మానవులను చంద్రో పరితలంపై దించడానికి అమెరికా కృషిచేస్తున్నది,

రష్యాకంటె అమెరికా ఈ పోటీలో విజయాన్ని ముందుగా సాధించవచ్చునని సర్ బెర్నార్డ్ లోవెల్‌వంటి శాస్త్రజ్ఞులు జోస్యం చెబుతున్నారు, రష్యా దృష్టి చంద్రలోకంపై కాక, సుదూరగ్రహాలపై వున్నదని సర్ బెర్నార్డ్ భావన,ఇది నిజం కావచ్చు; కాకపోవచ్చు అమెరికావలె రష్యా తన రోదసీ కార్యక్రమాలను గురించి ముందుగా ప్రచారం చేయదు ఉన్నట్టుండి అది ఈ సారి ఎప్పుడో చంద్రునిలోనికి యాత్రికులను పంపినా పంపవచ్చు అయితే, మొన్నటి అమెరికన్ అపోలో ప్రయోగాన్ని "ప్రమాద భరిత" మని రష్యన్ "రెడ్‌స్టార్" వర్ణించడం చూస్తే రష్యన్లు చంద్రలోక యాత్రకు ఇంకా సంసిద్ధులుగా లేరేమోనని అనుమానించవలసి వస్తున్నది

ఈ పోటీలో ఎవరు గెలిచినా, అది మానవవైజ్ఞానిక ధీశక్తికే విజయంగా పరిగణించాలి దానివల్ల ఎటి ఫలితాలు చేకూరనున్నవో ఈనాడు మన ఊహలకు అందదు గాని, అవి మానవ కల్యాణదాయకాలు కాగలవనే ఆశించాలి.

పొగాకు రైతులపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

(1) సిగరెట్ పొగాకును పండించడంలో అమెరికా, చైనాల తరువాత ప్రపంచంలో మన దేశం గణనీయమైన స్థానం పొందింది ఇండియాలో ఉత్పత్తి అవుతున్న సిగరెట్ పొగాకులో 99 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే పండడం గర్వకారణం, ఉభయ గోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలలో పొగాకు వ్యవసాయం జరుగుచున్నది, ప్రధానంగా గుంటూరు జిల్లాలలో కేంద్రీకృతమై యున్నది. ప్రతి సంవత్సరం దాదాపు సగటున 3,00,000 (మూడు లక్షల,)ఎకరాలలో పొగాకుతోటలు పండింపబడుచున్నాయి. ఇందు పొలాకు సగటున 100 మిలియనుల కిలోగ్రాములు (ఒకలక్ష టన్నులు) వాతావరణం అనుకూలంగా వుంటే పండించబడుచున్నది.

పొగాకు ప్రాధాన్యత

(2) దేశంలో అవసరమైన సిగరెట్లు తయారు చేయుటకు పోగా మిగిలినది విదేశాలకు ఎగుమతి యగుచున్నది. సాలుకు 20 నుంచి 30 కోట్ల రూపాయల వరకు విదేశ మారకద్రవ్యం లభ్యమగుచున్నది. చుట్టలు, బీడీలు, నోట్లో వేసుకొను రకాల నాటు పొగాకు, సిగరెట్ల తయారీ పొగాకులపై ప్రతి యేటా కేంద్ర ప్రభుత్వమునకు 100 కోట్లకుపైగా ఎక్సయిజుడ్యూటీ ద్వారా ఆదాయం లభించుచున్నది. దేశ ఆర్థిక వ్యవస్థలో ఆంధ్రలో పండించబడే ఈ పొగాకుకు ఎంతటి ప్రాముఖ్యం గలదో పై అంకెలు రుజువు చేయగలవు. ఇంతేకాకుండా గుంటూరు నగరం కేంద్రంగా, ప్రపంచ ప్రసిద్ధి చెందిన వర్జీనియా పొగాకు పరిశ్రమ లక్షలాది రైతాంగంతోపాటు అశేష శ్రామిక జనాలకు ఉపాధి కల్పించుచున్నది,

ప్రభుత్వ నిర్లక్ష్యం

(3) ఇంతటి ప్రపంచ విఖ్యాతి కలిగి, జాతీయ ఆదాయమునకు వివిధరూపాలలో గణనీయమైన పెద్ద మొత్తంను సంపాదించి ట్టు ఈ పొగాకు వ్యవసాయంవలన దీనిని ఉత్పత్తి చేస్తున్న రైతాంగం మాత్రం న్యాయము, ధర్మమునైన ప్రయోజనాన్ని పొందజాలకున్నారు. ధైర్యంతో పొరవలో- నేర్పుగా అనేక వ్యయప్రయాసలు, కష్టనష్టాలకోర్చి పండించిన వాణిజ్య పంటలకు గిట్టుబాటుగాగల ప్రతిఫలం రైతుకు దక్కకపోవుట ఎంత దురదృష్టం.

గత నాలుగు దశాబ్దాలకుపైగా పొగాకు వ్యవసాయం చేస్తున్నా అనాటి పరాయి పాలకులుగాని, తరువాత వచ్చిన ప్రజా ప్రభుత్వంగాని వ్యవసాయోత్పత్తులకు అవసరమైన, క్రమమైన మార్కెటింగ్ సౌకర్యాలు కలిగించకపోవుట విచారకరం. ఈ అన్ని కారణాలచేత రైతు క్షేమంతో నిమిత్తం లేకుండా వ్యాపారస్తుల సహకారంతో, లాభ దృష్టితో విదేశ వ్యాపారసంస్థలు, మన రైతుల శ్రమను మన జాతీయ సంపదను చౌక ధరలకు కాజేయుచున్నారు, తత్ఫలితంగా పొగాకు వర్తకులను, ఎగుమతి దారులను మినహాయిస్తే రైతాంగం మాత్రం ఆర్థికంగా అభివృద్ధి చెందక అణగారిపోయినారు, ప్రకృతి ప్రతికూలతలను అననుకూల వాతావరణ స్థితిగతులను ఎదుర్కొంటూ పొగాకు వ్యవసాయంలో రైతులు నానా అగచాట్లకు లోనవుతుంటారు. ఇన్ని ఇబ్బందులు పడి, వ్యయప్రయాసలకు గురై ఎలాగో పండించిన పొగాకును స్థిమితంగా గిట్టుబాటు ధరలకు అమ్ముకొనడానికి వసతిలేక రైతాంగం మరింత కృంగిపోతున్నారు. అభివృద్ధి చెందిన దేశాలలోవలె వ్యవసాయోత్పత్తులకు సక్రమమైన మార్కెట్ వసతులు ప్రభుత్వం ఇంతకరకు కలిగించలేకపోయినది, అందుచేత రైతాంగానికి నష్టం, కష్టం, నిస్పృహ, విరాళ విరుత్సాహాలు మాత్రమే చివరకు ప్రతిఫలంగా లభిస్తున్నాయి.

ఉత్పత్తి ఖర్చులు

(4) ప్రపంచ మార్కెట్లలో లభించు పొగాకు ధరలతో పోల్చితే మన పొగాకు ధరలు సరసంగా ఉన్నవాడే విదేశాలనుంచి గిరాకీ వుంటుంది, జనాభా ఎక్కువగా కలిగి, మనదేశంలో మానవ శ్రమ విలువ తక్కువగా వడం మూలంగా తక్కువ ఖర్చు అయినా తక్కువ ధరలకు గిట్టుబాటుగాదు. కారణమా? అమెరికా, రొడీషియా మున్నగు దేశాలలో పండలు. వేల ఎకరాల భూకమతాలుంటాయి. మన దేశంలో 90 శాతం 5 ఎకరాలు, అంకు తక్కువ కమతాలు మాత్రమే, ఎడ్లు, క్రిమి సంహారక మందులు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ సహకారం పుష్కలంగా లభించడం, ట్రాక్టర్లు మున్నగు వ్యవసాయ యంత్రాలు విరివిగా ఉపయోగించడం, గ్రామీణ ప్రాంతాలు మంచి రహదారి సౌకర్యాలు కలిగివుండడం, మొదలయిన వ్యవసాయానికి సౌలభ్యాలు కలిగివుండడం మూలంగా ఆ దేశాలలో హెచ్చుపంట పండించబడి,సగటు ఉత్పత్తి ఖర్చులు తగ్గుతాయి. దానికితోడు సిగరెట్ల, క్రమబద్ధమైన మార్కెట్లు ఉన్నందున రైతుకు ఇబ్బడి ముబ్బడిగా లాభాలు వస్తున్నాయి. ఇందుకుకేవలం భిన్నంగా వున్నది మనదేశ పరిస్థితులు రైతుకు లాభం లేకపోగా, గిట్టుబాటుయిన ధరలు కూడా రావడం లేదు. అభివృద్ధిచెందిన దేశాలలో వ్యవసాయంనకు, వ్యవసాయోత్పత్తులకు ప్రభుత్వ ఆదరణ, రక్షణ లభిస్తున్నది. అటువంటి ఆదరణ, రక్షణ మనకు లేకపోగా మన దేశంలో వ్యాపారస్తుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసిన దుర్గతి కల్పించబడింది.

ఎగుమతి పొగాకుకు గిట్టుబాటు ధరలు

(5) కేంద్ర ప్రభుత్వం బారన్ పొగాకుకు కనీస ఎగుమతి ధరలను నిర్ణయించుట సంతోషించదగినది. దీనివలన మన దేశంలోని వర్తకులను అడ్డం పెట్టుకొని, విదేశాలలోని దిగుమతి దారులు, మన పొగాకు తక్కువ ధరలకు కాజేయడానికి వీలు లేకుండా పోయినది. ఈ కనీస ధరలు ప్రతి సంవత్సరం అవసరాన్నిబట్టి పెంచడానికి, తగ్గించడానికి లేగిన అవకాశం కూడా వున్నది. అయితే. ఈ కనీస ధర ఎగుమతి ధరలకు, వ్యవసాయోత్పత్తుల ఖర్చులకు సంబంధం లేదనుట విస్మరించరాదు.ఉత్పత్తి ఖర్చును ఆధారంగా చేసుకొని మన ఎగుమతి ధరలను నిర్ణయించుకొనుట పరాధీనకము, శాస్త్రీయం, దేశహితకరమునైయున్నది. దురదృష్టవశాత్తు ఈ కనీస ధరల నిర్ణయం విరుద్ధంగా ఉత్పత్తి ఖర్చులను పరిశీలించకుండా రైతాంగ శ్రేయస్సులో నిమిత్తంలేకుండా జరుగుచున్నది. ఈ రకమైన తప్పుడు, అవాస్తవిక, విధానాన్ని తక్షణం పునఃపరిశీలన చేయవలసిన ధర్మం కేంద్ర ప్రభుత్వంపై గలదు.

ఉత్పత్తి స్థాయిలో కనీస ధరల నిర్ణయం

(6) రైతాంగం ప్రయోజనం ప్రాతిపదికగా, పొగాకు కనీస ధరలు నిర్ణయించబడిడం అత్యవసర అవసరమైవున్నది. భూమి కౌలు వ్యవసాయ ఖర్చులు, ఎడ్లు, మందులు, పెట్టుబడిపై వడ్డీ రైతుశ్రమ, అమ్మకంచేయుటకయ్యే ఖర్చులు మొదలగు పొగాకు ఉత్పత్తి ఖర్చులు గణనలోనికి తీసికొని ఉత్పత్తి ఖర్చులను నిర్ణయించి దానిపై ఇతర పరిశ్రమలవలె ఉత్పత్తిదారుకు న్యాయము, ధర్మమూనైన శాతం ఆదాయం చూపించి, రైతు స్థాయిలో కనీస అమ్మకం ధర నిర్ణయించబడాలి, ఈ విధంగా నిర్ణయించబడిన ధరలకు తక్కువగా కూడా వర్తకులు రైతులవద్ద పొగాకు క్రయము చేయునట్లుగాను, తరువాత క్రయవిలువను రైతుకు ఖాయంగా అందునట్టు చూడవలసిన బాధ్యత ప్రభుత్వం వహించాలి. రైతులవద్ద నిర్ణయమైన కనీస అమ్మకం ధరను ఆధారంగా చేసుకొని వర్తకులకు కూడా గిట్టుబాటు అగునట్టుగా కనీస ఎగుమతి ధరలు నిర్ణయించబడాలి. ఇది తక్షణం జరగవలసిన కనీస కార్యక్రమం.

హెచ్చు పంటలు — సమస్య

7 విదేశ కొనుగోలుదారులు దేశావసరాలకు సరిపోగా ఇంకా మిగిలివుండే పక్షంలో వర్తకులు రైతులదగ్గర నుంచి మెరుగైన పొగాకును పైపైన ఏరుకొంటారు. దానితో తమవద్ద మిగిలిన పొగాకును అలువసులవలకు అమ్ముకొనవలసిన దుర్గతి ఏర్పడుతుంది. అందుచేత ఆహారధాన్యాలవలె కాకుండా ఎక్కువ పొగాకు పండిన సంవత్సరం రైతు నష్టపడిపోతున్నాడు. మూడువాలుగేండ్ల కొకసారి శీతోష్ణ పరిస్థితులు అనుకూలించి ఎక్కువ పంటలుపండడం, తక్కిన మూడు సంవత్సరాలు ఒక మాదిరిగా వుండడం జరుగుతూ వస్తున్నది. 1964 లో పొగాకు విపరీతంగా పండింది. అలాగే 1969 అంటే ఈ సీజనులో అత్యధికంగా పంట వస్తుందని, ఒక లక్ష 25 వేల టన్నులవరకు వుండవచ్చునని అంచనాలు వేస్తున్నారు. 1965-1967, 1968 వ సంవత్సరాలలో ఒక లక్ష టన్నులలోపుగా పంట వస్తూ ఏవోవిధంగా అప్పటి కప్పుడు తాత్కాలికంగా వెళ్ళమారిపోతుంది, అక్కడికి ఇంకా మూడు కోట్ల రూపాయలు ఖరీదు చేయు పాత పొగాకు నిల్వలు పేరుకొన్నాయి.

అసాధారణ మాంద్యం

(8) గత రెండేళ్ళుగా పొగాకు ధరలతో పాటు, మిర్చి ధరలు కూడా పడిపోయాయి. వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు తల క్రిందులయ్యారు. వాణిజ్య పంటల సంగతి ఇలావుంటే, ఆహార ధాన్యాలయిన కందులు, పెసలు, మినుములు, సెనగలు. ధనియాల ధరలు కూడా విపరీతంగా పడిపోయినాయి. వీటికి తోడు తొలకరి వర్షాలు సకాలంలో పడక పునాసపైరులు అసలు వేయనేలేదు. వేసిన పైరులు మాడిపోయాయి. ఈ విధంగా రైతుకు దెబ్బ మీద దెబ్బ తగిలింది. సెప్టెంబర్‌లో పడిన వర్షాలు భూమికి బాగా సరిపోయింది. మంచి పనుస్తైంది. నారు చౌకగా వున్నది. భూములు ఖాళీగా వున్నాయి. ఎంతో పైరు వేయుటకు వీలులేక అదనుదాటి పోయిన యావత్తు భూములు పొగాకు వ్యవసాయమునకు మళ్ళించారు. గత కాలంలో వచ్చిన నష్టాలు పూడ్చుకోవాలంటే, ఇక మిగిలింది పొగాకు మాత్రమే ననుకొన్నాడు రైతు. మొత్తం పొగ తోటల విస్తీర్ణం 3, 75, 000 ఎకరాలవి అందనా వేస్తున్నారు. తోటలు బాగున్నాయి. దిగుబడి కూడా హెచ్చుగానే వుంటుందని తెలుస్తున్నది, మొత్తం 1, 25, 000 టన్నుల బారన్ పొగాకు, అంటే నిరుటికంటె 25000 టన్నుల అదనం మార్కెట్‌కు వస్తుందని ఇప్పటి అంచనాలు,

పాత పొగాకు నిల్వలు

(9) 1966, 67, 68 సంవత్సరాల తాలూకు తక్కువ రకం, మధ్యరకం పొగాకు వ్యాపారస్తుల వద్ద ఇంచుమించు 3 కోట్ల రూపాయల విలువచేయు నిల్వలు పేరుకపోయాయని గత సంవత్సరంగా ఆందోళన చేయుచున్న విషయం తెలిసింది, వర్జీనియా పొగాకుకులోడు నాటుపొగాకు 1 లక్ష కిలోగ్రాముల వరకు నిల్వవున్నట్లు అంచనాలున్నాయి. ఇంత విలువకలిగిన పొగాకు పాతది వ్యాపారస్తుల వద్ద పేరుకొనడం వలన, తిరిగి కొత్త పొగాకు కొనుగోలుకు మార్కెట్లో నిలబడగల స్తోమత అనేక మంది చిన్న వ్యాపారస్తులకు వుండదు. ఇక నాలుగైదు గుత్తివ్యాపార సంస్థలు మాత్రమే మార్కెట్లో వున్నప్పుడు వారి ఇష్టారాజ్యం. వ్యాపారంలో పోటీ వుండదు, రానున్న పంట పుష్కలంగా వుంటుందని మంచి రంగు కూడా వస్తుందని పెద్దగా అంచనాలు వేయడం జరుగుతుండడం వలన, కొత్త పొగాకు అమ్ముడు పోతుందో లేదోననే ఆందోళన బయలుదేరింది రైతాంగంలో, మన దేశంలోని సిగరెట్ ఫ్యాక్టరీల అవసరాలు పరిమితం కావడం విదేశాలలో మన పొగాకుకు గిరాకి లేకపోవడం, మొదలయిన కారణాలవలన కొత్తపొగాకు కూడా పెద్దమొత్తంలో మిగిలిపోవచ్చును, ఈ పరిస్థితులు ఎరిగిన వ్యాపారస్తులు కొత్త పొగాకును, చౌకగా కొనుటకు ప్రయత్నించడం, అందువలన రైతులు సహజంగా దెబ్బతినడం జరుగుతుంది, అయినప్పుడు చేయవలసిన దేమిటి? పొగాకు అమ్మకమునకు అనుసరించదగు పద్ధతులేమి? రైతాంగానికి నష్టం రాకుండా, వర్తకులకు చేతులు కాలకుండా చూడడం ఎలా? ఇదే నేటి తక్షణ సమస్య. ఈ సమస్యలు జాగులేకుండా యుద్ధకాలవర్యయవలె చేసునేటనపరిష్కరించవలె. ఇందుకు కొన్ని సదుపాయాలు అలోచిద్దాము.

ప్రభుత్వ వాణిజ్య సంస్థ

(10) కేంద్ర ప్రభుత్వంలో వాణిజ్య శాఖ ఆధ్వర్యమున ప్రభుత్వ వ్యాపారసంస్థ 1956 లో ఏర్పాటు చేయబడింది. ఎగుమతి దిగుమతి వాణిజ్యం జరుపుట, ప్రత్యేకించి గుత్త వ్యాపారం చేయు దేశాలలో వాణిజ్యం సాగించి, జాతీయ ఆర్థిక వ్యవస్థను బలియమైనట్టుటకు, ప్రజల శ్రేయస్సాధనకు అనువయిన వర్తకం సాగించుట యీ సంస్థ ప్రధానోద్దేశం. అంతేకాకుండా వాణిజ్య పంటల ధరలను స్థిరీకరించుటకు సాయపడుట దాని ఆశయాలలో ప్రధానం.

అధునాతన ఎద్దతులలో వ్యవసాయం, రసాయనికపు పెరువులు, క్రిమిసంహారక మందుల వాడకం మొదలగు శాస్త్రీయ, సాంకేతిక విధానాల ద్వారా లభించగల అదనపు వ్యవసాయోత్పత్తులకు న్యాయము, ధర్మము, గిట్టుబాటుకాగల కనీసధరలను రైతులకు గ్యారంటీచేయడం కూడా తమ సంస్థ ఆశయాలలో ఒకటని ప్రభుత్వ వాణిజ్యసంస్థ చైర్మన్ శ్రీ ప్రకాష్ టాండన్ ఈ మధ్య ప్రకటించడం భవిష్యత్ రైతాంగానికి ఆశాజనకంగా వుండబోతుందనే విశ్వాసం కలిగిస్తున్నది.

ఈ సంస్థ 1957 నుంచి గుంటూరులో తమ కార్యాలయమును ఏర్పరచుకొని ప్రతి సంవత్సరం తక్కిన వ్యాపారస్థులవలె విదేశాలకు పొగాకు ఎగుమతి చేయుచున్నది. ఇంతేకాకుండా 1964లో మిగిలి పోయిన పొగాకును ఒక కోటి రూపాయలు పెట్టి 1965లో కొని, వర్తకులకు, వ్యవసాయదారులకు, పొగాకు పరిశ్రమకు సాయపడినారు. అలాగే కేరళలో విమ్యగడ్డనూనె, బీహార్, బెంగాల్ ఒరిస్సా, అస్సాంలలో జనపనార, మహారాష్ట్రలో ప్రత్తి, మధ్యప్రదేశ్‌లో లక్క కూడా కొనుగోలుచేసి ఉత్పత్తి దారులకు గిట్టుబాటు ధరలు రాబట్టి పెట్టడంలో గణనీయమైన పాత్ర నిరపింది.

ఈ సందర్భంలో చెప్పుకొనదగిన, చెప్పుకొనవలసిన అసక్తిదాయకమైన విషయ మేమంటే ప్రభుత్వ వాణిజ్య సంస్థ దాని పుట్టుక నుంచి నేటి వరకు సాగించిన వాణిజ్యములలో ఒక్క పొగాకుకు మాత్రమే నష్టం రాకుండా జయపడింది. మిగతా సరకుల కొనుగోలులో అంతో యింతో చేతులు కాల్చుకొనడం జరిగింది. ఉత్పత్తి దారుల శ్రేయస్సే ప్రధానంగా నియమింపబడిన ఈ సంస్థ పొగాకు విషయంలో, లోగడ నష్టాలు రాకపోగా, కాస్తో కూస్తో లాభాలు కూడా అందినప్పుడు, ఈ గడ్డు కాలంలో పొగాకు రైతాంగాన్ని, వ్యాపారస్తులను, మొత్తంగా పొగాకు పరిశ్రమను ఆదుకొనడం ధర్మం కాదా?

మార్కెట్ల అన్వేషణ

(11) 1965 సంవత్సరం పొగాకు మార్కెట్లో గడించిన విశేషానుభవంతో, విశ్వాసముతో, పరిశ్రమను రక్షించే సత్సంకల్పంతో తిరిగి ఈనాడు రంగంలోనికి దిగాలి. ఎగుమతి చేయదగిన వర్జీనియా పొగాకు (పాతది)ను ఈ సంస్థ వెనువెంటనే క్రయం చేయాలి. నిల్వవున్న పాత పొగాకును సగం ధరలకే అమ్ముటకు సిద్ధంగా వున్నట్టు లోగడ అనేక సందర్భాలలో వర్తకులు పలికించి వున్నారు. కనీస ఎగుమతి ధరం ప్రకారం వివిధ రకాల పొగాకు గుంటూరు ధరలో సగం ధర నిర్ణయించి పాతపొగాకును కొనుగోలుచేసి అవెంటనే వర్తకులకు డబ్బు చెల్లించు ఏర్పాటుచేయవలసినదిగా ఈ సంస్థను ఒప్పించాలి. అయితే ఇదట మరొక ప్రధాన సమస్య ముఖ్యంగా మనస్సునందుకొనవలసి ఉన్నది. వర్తకులు రైతులకు కూడా తమ సరకులను అక్కడికక్కడే డబ్బు చెల్లించే విధంగా తగిన కట్టుబాట్లు చేయుట ప్రభుత్వ కర్తవ్యంగా ఎంచుకోవాలి.

పరిశ్రమకు రక్షణ

12. ఈ విధంగాకొన్న పాతపొగాకును ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఇండోనీషియా, యుగోస్లావియా, ఆఫ్రికన్ దేశాలకు ఎగుమతి చేయుటకు ప్రయత్నించాలి. అవసరమైతే కనీస ఎగుమతి ధరలను సడలించి, లేదా తగ్గించి అయినా ఈ పొగాకును ఎగుమతి చేయుటకు అనువుగా కేంద్ర ప్రభుత్వం తన విధానాన్ని తిరిగి రూపొందించాలి. ఇందువలన ప్రభుత్వ సంస్థకు కూడా నష్టంరాకుండా పొగాకు రంగంలో నెలకొన్న మాంద్యం అంతమొంది, రైతులకు, వర్తకులకు శ్రేయోదాయకమై దేశ ఆర్థిక పురోగతికి ఆరోగ్యదాయకంగా పరిణమించగలదు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వాణిజ్య సంస్థకు లాభాలు వస్తే దానిని దామాషాగా వర్తకులకు ఆ తరువాత పంచియివ్వడం ఉచితము, ఉదారము కాగలదు.

ఎగుమతుల పెంపు

(13) 1969 జనవరి, మార్చి నీజనులో రానున్న కొత్త పొగాకు అమ్మకం విషయంలో కూడా ప్రభుత్వ వాణిజ్య సంస్థ తక్షణమే శ్రద్ధ తీసుకొనవలసియున్నది. మార్కెట్‌లో జనవరినే ప్రవేశించి కొనుగోలు చేయాలి. వర్తకంలో పోటీ భావమును ప్రవేశపెట్టి ఉత్పత్తిదారుకు గిట్టుబాటు ధరలు అందునట్టుగా ఈ సంస్థ వాణిజ్యం సాగించాలి. విదేశాల నుంచి ఎక్కువ ఎగుమతి ఆర్డర్లు సంపాదించి మనపొగాకుకు హెచ్చుగిరాకిని కల్పించవలసి వున్నది.

ధరల స్థిరీకరణ

(14) ఉత్పత్తిదారుకు నష్టం రాకుండా కనీసం ధర కంటే పడిపోకుండా ధరలను స్థిరీకరించుటకు ప్రభుత్వ వాణిజ్య సంస్థ తక్షణమే మార్కెట్లో ప్రవేశించాలి. జనవరి, ప్రత్తి, లక్క, విమ్యగడ్డ నూనె మున్నగు పంటలవలె పొగాకు విషయంలో కూడా తక్షణ చర్య తీసికొని, ధరలు నిలబెట్టి, రైతాంగాన్ని ఆదుకొని, దేశ ఆర్థిక వ్యవస్థకు పటిలం చేకూర్చవలసిన గురుతర బాధ్యత వాణిజ్య సంస్థదైవున్నది. దేశావసరాలు, ఎగుమతులు పోగా మిగిలియుండగా అదనపు కొత్త పొగాకు కొనుగోలు చేయుటలో యే మాత్రం ఆలస్యంచేసినా ప్రయోజనం కలుగకపోగా అనేక విపరిణామాలకు దారితీయగలదు.

ఈసంస్థ తమ ప్రాంతీయకార్యాలయాన్ని హైదరాబాదులో నెలకొల్పుకొని, కొనుగోలుకు కావలసిన చర్యలు గైకొనవలసి వుంది. పొగాకులోపాటు ఆంధ్రలో లభించు మిర్చి, తాటినార, చెరకుపట్టి, ఎర్రచందనపు కొయ్య, పెద్దఉల్లి, మానవ శిరోజాలు పసుపు, పందివెంట్రుకలు, తవుడు, ఎండు చేపలు, మున్నగునవి అపారంగా విదేశ మారకద్రవ్యమును సమకూర్చి పెట్టగల సరకుల ఎగుమతికి కృషిచేయుట అత్యంత అవసరం. హైదరాబాదులో ప్రభుత్వ వాణిజ్య సంస్థ ప్రాంతీయ కార్యాలయం నెలకొల్పుటవలన, రాష్ట్ర ప్రభుత్వం సహాయము, సహకారము, ప్రోత్సాహము, మద్దతు జాగులేకుండా లభించగలవు. ఈ విధంగా పొగాకు పరిశ్రమకు తరచు సంభవించే సంక్షోభాలు, కష్టములు, నష్టములు శాశ్వతంగా రూపుమాపుకోవాలంటే ప్రభుత్వ వాణిజ్యసంస్థ రంగంలో ప్రవేశించడ మొక్కటే తరుణోపాయం.

కాకినాడ రేవు అభివృద్ధి

(15) మన పొగాకులో హెచ్చు మొత్తం ముద్రాసు రేవుగుండా ఎగుమతియగుచున్నది. కాకినాడ నుంచి చాలా తక్కువ మొత్తం మాత్రమే ఎగుమతి జరుగుచున్నది. ఇన్నాళ్లు గోదావరిపై వంతెన లేకపోవడ మొక ఆవరోధంగా వుండేది. ఇప్పుడు గోదావరిపై వంతెన పూర్తికాబడి, నేరుగా సరుకు కాకినాడ చేరవేయవచ్చును. కాకినాడకంటె ముద్రాసు, గుంటూరుకు దగ్గర, కూలిరేట్లు, గోదాము అద్దె, ఇతర ఎగుమతి ఖర్చులు, ముద్రాసు కంటె చాలా తక్కువ. దక్షిణ మధ్య రైల్వేవారు కాకినాడరేవు ప్రక్కనే వున్న తమ పెద్దగోదాము ఒకేసారిగాయాభై వేల టన్నుల పొగాకు నిల్వచేయుటకు వీలయినది-దాని ప్రక్కనేగల పెద్ద ఖాళీ స్థలమును ఇచ్చుటకు సిద్ధంగానున్నట్టు తెలుస్తున్నది.

దక్షిణ మధ్య రైల్వేవారు కాకినాడ రేవును ప్రోత్సహించుటకు రవాణా చార్జీలను తగ్గించి, ప్రత్యేక సౌకర్యాలను కలిగించుటకు సిద్ధంగా వున్నట్టు తెలుస్తుంది. ముద్రాసుకంటె టన్నుకు కనీసం రు. 50 లు ఖర్చు తగ్గగలదు. దాదాపు ఏటా 60 వేల టన్నులు ఎగుమతులు జరుగుచున్నాయి, కాకినాడ రేవుగుండా ఎగుమతి చేయడంవలన వ్యాపారస్తులకు రు. 30 లక్షలు అదా కాగలదు. ఈ మేరకు ఎగుమతి పొగాకు కనీసధరలలో తగ్గిస్తే ప్రపంచ మార్కెట్లో మన పొగాకుకు మంచి గిరాకి లభించగలదు. ఈ విధంగా విదేశ మార్కెట్లను ఆకర్షించవచ్చు. అంతేకాకుండా ముద్రాసులో రేవు పన్నులు తగ్గుతుంది. కాకినాడ నుంచి ఎగుమతులు త్వరగా సాగించడంవలన అమ్మిన పొగాకును వర్తకులకు త్వరగా డబ్బు చేతికి వస్తుంది. అందుచేత కేంద్ర ప్రభుత్వ రవాణా నౌకాయాన శాఖ జాతీయ ప్రయోజనమును గుర్తించి ఈ సౌకర్యమును కలిగించాలంటే కాకినాడ ఓడరేవును అభివృద్ధి పరచవలయును. అంతేకాకుండా కాకినాడ నుంచి మాత్రమే పొగాకు ఎగుమతులు జరుగుటకు వీలుగా ఓడలు కాకినాడలో నిలుచుటకు ఎగుమతి ఒరంబడికలలో తగు నిబంధనలను రూపొందించి, కట్టు దిట్టములు చేయవలసి వున్నది, ఇందుకు మార్గదర్శకంగా తమకు సంబంధించిన పొగాకు ఎగుమతులు మొత్తంగా ముద్రాసు నుంచి కాక, కాకినాడ నుంచి మాత్రమే జరుపుట ప్రభుత్వ వాణిజ్య సంస్థ కనీస ధర్మంగా ఎంచుకొనవలసియున్నది.

వ్యవసాయోత్పత్తులలో, హెచ్చు మొత్తం విదేశ మారకద్రవ్యాన్ని ఆర్జించి పెట్టడమేకాక, ఎక్సయిజు పన్నులు, అమ్మకం పన్నుల రూపంలో నూరు కోట్లవరకు జాతీయదాయమునకు జమ వచ్చే ప్రముఖమైన పంట పొగాకు. ఇందుకు తోడు లక్షలాది రైతాంగమునకే కాక, అశేష శ్రామిక జనాలకు ఆరుమాసములకుపై పని పాటలుకల్పించే పనిముంట పొగాకు అయితే రాష్ట్ర ప్రభుత్వం కాని, కేంద్ర ప్రభుత్వం కాని, ఈ పంటను పండించే రైతాంగాన్ని నిరాదరణ చేయడం నాలుగు దశాబ్దాలుగా జరుగుతూనే వున్నది, ఇక మీద ఎంత మాత్రం జాగుచేయడానికి వీలులేదు. వెనువెంటనే పై సూచనలు అడుగడుగునా అష్టకష్టములను, బాధలను తలదుమించిన నిష్ఠూరాలను తలచుచు గురిచేయబడుచున్న రైతాంగాన్ని, రైతాంగ వ్యవస్థను ద్వారాపొగాకు పరిశ్రమను రక్షించడానికి పూనుకోవాలి.

శ్రీ దరువూరి వీరయ్య

1968 డిసెంబర్ 23 సోమవారం
శ్రీ శోభకనామ సంవత్సర పుష్య శుద్ధ చవితి
చవితి : ఉ॥ 10-30 ధనిష్ఠ : తె॥ 4-40
వర్జ్యం : ఉ॥ 9-45 నుంచి 11-17 వరకు

* * *

1968 డిసెంబర్ 24 మంగళవారం
శ్రీ శోభకనామ సంవత్సర పుష్య శుద్ధ పంచమి
పంచమి : ఉ॥ 8-31 శతభిషం : తె

చంద్రుని దిశగా అమెరికన్ యాత్రికులు

అతిశక్తివంతమైన శాటర్న్ రాకెట్‌తో అపోలో రోదసీనౌక ప్రయోగం

225 వేల మైళ్లు ప్రయాణం చేసి క్రిస్మస్ రేపనగా గమ్యం చేరిక

చరిత్రలో అపూర్వం, అద్భుతం అయిన సుదీర్ఘ సాహసయాత్ర ప్రారంభం

కేప్‌కెనెడీ, డిసెంబర్ 21—

చంద్రగోళంచుట్టూ ప్రదక్షిణం చేసి తిరిగి భూతలానికి రావడానికి ఉద్దేశించిన అపోలో-8 రోదసీ నౌకను ముగ్గురు యాత్రికులతో అమెరికా నేడు అంతరిక్షం లోనికి ప్రయోగించింది.

రోదసీ ప్రయోగాల చరిత్రలో అపూర్వమైన రీతిలో అపోలో-8 చంద్రమండలాభిముఖంగా ప్రయాణం కట్టింది. ఇందుకుగాను రాకెట్ ఇంజన్‌ను పేల్చి రోదసీ యాత్రికులు భూమి ఆకర్షణ శక్తిని అధిగమించగల వేగాన్ని సాధించారు.

దారి తెన్ను లేని విశ్వాంతరాళంలో, శూన్యాకాశంలో సుదీర్ఘ ప్రయాణం చేసి వారు క్రిస్మస్ రేపనగా చంద్రగోళం కక్ష్య చేరుకుంటారు.

ప్రస్తుతం వారి రోదసీనౌక ఇంతవరకు మానవు డెన్నడు వెళ్ళనంతటి మహోన్నత గగన పథాలను అధిరోహిస్తున్నది. దాని వేగంకూడా గంటకు 25000 మైళ్లు — మానవుడింతవరకు కని విని ఎరుగనట్టిది.

రోదసీ నౌకలోవున్న ముగ్గురు యాత్రికులలో ఒకరు కర్నల్ ఫ్రాంక్ బోర్మన్, మరొకరు నేవీ కెప్టెన్ జేమ్స్‌లోవెల్, వేరొకరు విమానదళం మేజర్ విలియం యాండర్స్. భూమి ఆకర్షణ శక్తినుంచి విముక్తులై సుదూర శూన్యంలోనికి చొచ్చుకొనిపోతున్న ప్రప్రథమ మానవులు వీరే. ప్రహ్మాండమైన రాకెట్ ప్రేలుడు వారిని భూమి కక్ష్యనుంచి గగనంలోనికి విసరివేసింది.

భూమి పిడికిటి నుంచి వారు విడివడి పైకిపోతున్నప్పుడు అపోలో-8 నౌక ఇంతవరకు మానవుడు వెళ్ళనంతటి ఎత్తుకు వెళ్ళింది. 1966 లో జెమినీ-11 రోదసీ నౌకలోని యాత్రికులు 1370 కిలోమీటర్ల ఎత్తుకు మాత్రమే వెళ్ళారు.

దీనికి కావలసిన శక్తిని శాటర్న్-5 సూపర్ రాకెట్‌లోని మూడవ దశ సమకూర్చింది. ఆ రాకెట్ అపోలో-8 నౌకను నేడు భారత కాలమానం ప్రకారం సాయంత్రం 6-21 నిమిషాలకు అపోలో-8 నౌకను భూకక్ష్యలోనికి తీసుకువెళ్ళింది. దాని ప్రేలుడు భూకంపాన్ని పోలినంతటి తీవ్ర ప్రకంపాన్ని కలిగించింది.

హవాయిలో పరిశీలన కేంద్రంలోని వారు శాటర్న్‌రాకెట్ అపోలో-8ను చంద్రుడి వైపు తీసుకువెళ్ళడాన్ని ప్రత్యక్షంగా చూసినట్టు చెబుతున్నారు.

"మీరు చంద్రుడివైపు వెడుతున్నారు-" అని ప్రయోగం డైరెక్టరు క్రిస్‌క్రాఫ్ రోదసీ యాత్రికులకు రేడియో సందేశం అందజేశారు.

"రాజా! మేమిక్కడ బాగానేవున్నాము" అని బోర్మన్ బదులు పరికారు.

రెండున్నర గంటలసేపు బోర్మన్, లోవెల్, యాండర్స్ భూగోళాన్ని ప్రదక్షిణం చేశారు. రెండు లక్షల 25 వేల మైళ్ళ దూరం వారు అగమ్యగోచర రోదసీ మార్గంలో ప్రయాణం చేయవలసి వుంది. దానికిగాను తమ రోదసీ నౌకలోని యంత్ర పరికరాలన్నీ సక్రమంగా వున్నాయో లేదో చూసుకోవడానికి వారుఅప్రమత్తులయి తీసుకున్నారు. అపోలో-8 దివ్యంగా వుందని వారు తెలియజేసిన సమాచారం, భూమిమీది కంట్రోల్ సెంటర్‌వారు "ముందుకు పొండి" (గో ఎహెడ్) అని సిగ్నల్ ఇచ్చారు.

ఆ తర్వాత వారు మానవుని విశ్వయాత్రలో మొదటి సరిహద్దువైపు ప్రయాణానికి ఉపక్రమించారు.

అపోలో-8 నౌకను చంద్రుడివైపు పంపించడానికి ఆదివరకే అది భూమి ఆకర్షణ నుంచి విముక్తమవుతుంది కనుక, సరాసరి సూర్యుని కక్ష్యలోనికి వెళ్ళిపోయి వుండేది. కాని, ఇప్పుడు చంద్రుని ఆకర్షణశక్తి రోదసీనౌకను తనవైపు లాక్కుని, సూర్యుడివైపు పోకుండా చేస్తుంది.

తొలి వివరాలు

నేటి సాయంత్రం 6-21 నిమిషాలకు అపోలో-8 ప్రయోగించబడింది. ఎదకొంటున్నర నిమిషాల తర్వాత ప్రపంచంలోకెల్లా అతి శక్తివంతమైన రాకెట్ ముగ్గురు రోదసీ యాత్రికులను భూమికి పైన 185-190 కిలోమీటర్ల ఎత్తున కక్ష్యలో ప్రవేశపెట్టింది.

ప్రయోగం జరిగిన రెండున్నర నిమిషాల తరవాత రాకెట్ రెండవదశ ప్రేలింది. అది చాలా సులువుగా జరిగిందనీ, ప్రయాణం చాలా సుఖంగా వుందని బోర్మన్ తెలియజేశాడు

శాటర్న్ రాకెట్ ఫ్లోరిడాలోని కేప్‌కెనెడీ ఎరిసరాల నుంచి తలకిందులు, దగ్గరలోని బీచ్‌లో అసంఖ్యాకంగా జనం చేరారు. వారిలో చెరీ భార్య మెరిలిన్, అతని నలుగురు పిల్లలు, అతని అన్న వున్నారు.

జేమ్స్ లోవెల్

ఫ్రాంక్ బోర్మన్

బోర్మన్, యాండర్స్‌ల కుటుంబాలు ప్రయోగ దృశ్యాన్ని హ్యూస్టన్‌లోని తమ స్వగృహంలోనే టెలివిజన్‌లో వీక్షించారు.

అన్నీ సక్రమంగా జరిగితే అపోలో 8 మంగళవారంనాడు మధ్యాహ్నం 3.32 నిమిషాలకు చంద్రగోళాన్ని సమీపిస్తుంది.

ముగ్గురు యాత్రికులలో ఇద్దరు పాతవారే. వారు ఫ్రాంక్ బోర్మన్, జేమ్స్‌లోవెల్. మూడవవాడైన విలియం యాండర్స్‌కు రోదసీయాత్ర ఇదే ప్రథమానుభవం,

చంద్రునివద్దకు వెళ్ళడానికైతే 66 గంటలలోను నాలుగుసార్లు మార్గాన్ని సరిదిద్దుకోవడం జరగవచ్చు.

డిసెంబరు 24 వ తేదీన రోదసీ నౌక ప్రొపల్షన్ ఇంజన్‌ను ప్రేల్చి దాన్ని చంద్రుని కక్ష్యలో ప్రవేశపెడతారు. అక్కడ పదిసార్లు ప్రదక్షిణంచేశాక మరి ముందుకు పోవడానికి వీలులేనిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు యాత్రికులు ప్రొపల్షన్ ఇంజన్‌ను తిరిగి ప్రేల్చి నౌకను భూమికి అభిముఖంగా తిప్పుకోవలసి వుంటుంది. ఇంజన్ విఫలమైతే చంద్రునిచుట్టూ వారు ప్రదక్షిణం చేస్తూనే వుంటారు. తమ ఆక్సిజన్ నిల్వలు హరించిపోయేవరకు వారు అలా తిరుగుతూ మృత్యువుకోసం నిరీక్షిస్తూ వుండాలి.

కాని, వందలాది పరీక్షలలో విజయవంతమైన ఆ ఇంజన్ విఫలం కాబోదని శాస్త్రజ్ఞులు గట్టిగా విశ్వసిస్తున్నారు. అపోలో-8 తిరిగి భూమికివచ్చి డిసెంబరు 27 వ తేదీన భారత కాలమానం-రాత్రి 9.21 నిమిషాలకు పసిఫిక్ సముద్రంలో దిగుతుంది. అప్పటికి అది 147 గంటలు రోదసిలో విహరించినట్టు కాగలదు,

చంద్రుని కక్ష్యలోనికి యాత్రికులు విజయవంతంగా వెడితే చంద్రగోళంలో మనకు కనిపించని రెండవవైపును కళ్ళారా తిలకించిన ప్రథమ మానవులు వారే కాగలరు. వారి కక్ష్య ఒక్కొక్కసారి చంద్రునికి 69 మైళ్ళ సమీపంలో వుంటుంది. వారు చంద్రుని దృశ్యాన్ని కలర్ ఫొటోలు తీస్తారు. వాటిలో కొన్నిటిని టెలివిజన్‌లో భూమికి ప్రసారం చేస్తారు.

చంద్రునికి అభిముఖంగా రోదసీ నౌక ప్రయాణం మొదలుపెట్టినప్పుడు దాని వేగం గంటకు 17,500 మైళ్ళనుంచి 25,000 మైళ్లకు హెచ్చింది. ఇంతవేగం పుంజుకున్నప్పుడు భూమి ఆకర్షణ నుంచి పూర్తిగా అవతలికి పోవడానికి వీలువడదు.

అతిశక్తివంతమైన శాటర్న్ రాకెట్

అపోలో-8 రోదసీ నౌకకు వాహనంగా ఉపయోగపడిన శాటర్న్-5 రాకెట్ ప్రపంచంలోకల్లా అత్యంత శక్తివంతమైనది. అది 36 అంతస్తుల మహాభవనం అంత ఎత్తు వుంటుంది. దాని బరువు మూడువేల టన్నులు. అంటే పెద్ద నైజు డిస్ట్రాయర్ నౌకకంటె బరువైనది. దాని ప్రయోగశక్తి 75 లక్షల పౌనులు. అంటే అది నాలుగేసి ఇంజన్లుగల 115 విమానాలు పూర్తివేగంతో బయలుదేరడానికి కావలసినంతటి శక్తికి సమానమైనదన్నమాట.

సోవియెట్ యూనియన్ కోటి పౌనుల శక్తిగలరాకెట్‌ను చంద్రలోక యాత్రకోసం సిద్ధం చేస్తున్నది. కాని, అది ఎప్పటికి పూర్తి అవుతుందో, ఎప్పుడు ఆ ప్రయోగం జరుగుతుందో తెలియదు.

చంద్రగోళానికి ప్రప్రథమంగా వెడుతున్న ముగ్గురు అమెరికన్ యాత్రికులను ఎదురుగా ఎరచుకున్న అంధకార బంధుర పథంలో నక్షత్రాలే దారిచూపిస్తాయి.

చంద్రునికిపైన 110 నుంచి 31 కిలోమీటర్ల ఎత్తున కక్ష్యను ముందుగా ఏర్పరచుకొన్న తర్వాత వారు దానిని 110 కిలోమీటర్ల ఎత్తున సంపూర్ణ వలయాకృతిలో స్థిరపరుచుకుంటారు.

20 గంటలలో వది సార్లు వారు ఎదక్షిణాలు చేస్తూ గొప్పలు, గోతులతో కూడిన చంద్రోపరితల మహాద్భుతదృశ్యాన్ని వీక్షిస్తారు. కొన్ని వందల ఫొటోలుతీసి, మానవులు దిగడానికి యోగ్యమైన స్థలాలను అన్వేషిస్తారు.

"అమెరికాదే గెలుపు" : ఒక జోస్యం

ఇంగ్లండులోని జోడ్రెల్ బ్యాంక్ పరిశోధనశాల డైరెక్టరు సర్ బెర్నార్డ్ లొవెల్ నేడు ఒక ప్రకటనలో చంద్రలోకయాత్రలో అమెరికా గెలుపు తథ్యమని. అయితే సౌర కుటుంబంలోని ఇతర గ్రహాల పరిశోధనలో మున్ముందు రష్యా విజయంపొందవచ్చునని జోస్యం చెప్పారు. ఆయన ఇంతకుపూర్వపు ప్రకటనలలో అమెరికన్ల చంద్ర యాత్ర ప్రమాదభరితం, వృథా, మూర్ఖం అని వ్యాఖ్యానం చేశారు.

అవాంతరాలు జరిగితేతప్ప రష్యన్లు అమెరికన్లను ఈ పోటీలో ఓడించలేరని సర్ బెర్నార్డ్ ఒకటెలివిజన్ ఇంటర్వ్యూలో నేడు చెప్పారు.

"రోదసీ యాత్రలపోటీ'మరాథన్'వరుగు వంటిదనీ రష్యన్ల భావం కావచ్చు. ఆ పరుగులో మొదటి మజిలీకి మొదటగా చేరినవాడే గెలుస్తాడని ఎందుకనుకోవాలి? వచ్చే పదేళ్ళలో రష్యన్లు ఇంకా ఎక్కువ సాహసాలు చేయవచ్చు. చంద్రునిలో మానవుడిని ప్రవేశపెట్టడం రష్యన్ల దృష్టిలో అంత ముఖ్యం కాకపోవచ్చు. పౌరకుటుంబంలో వి ఇతర గ్రహాల పరిశోధన దృష్టితో నేను మాట్లాడుతున్నాను" అని సర్ బెర్నార్డ్ అన్నారు.

ప్రమాదకర ప్రయోగం

రెడ్‌స్టార్ వ్యాఖ్య

మాస్కో, డిసెంబరు 21— చంద్రుని చుట్టూ పరిభ్రమించి తిరిగి వచ్చేందుకు అమెరికా నేడు ప్రయోగించిన అపోలో-8 ప్రయోగం"ప్రమాదకరప్రయోగ"మని సోవియెట్ రక్షణశాఖ పత్రిక రెడ్‌స్టార్ నేటి ఉదయం వ్యాఖ్యానించింది.

విద్యా ప్రణాళికా విధానంలో బోధన

యూనివర్సిటీలలో నిర్వహించాలని నిపుణుల గోష్ఠిలో సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 23—

విద్యా ప్రణాళిక, పరిపాలన అధ్యయనాన్ని యూనివర్సిటీలు తమ సాంఘిక శాస్త్ర శాఖలద్వారా నిర్వహించాలని, విద్యా ప్రణాళికకు అనుకూల వాతావరణాన్ని సృష్టించే లక్ష్యంతో బోధనా విధానాన్ని రూపొందించాలని విద్యానిపుణులు సూచించారు.

విద్యాప్రణాళిక, పరిపాలన ఆసియాసంస్థ నిర్వహించిన విద్యా నిపుణుల ఆయిదు రోజుల గోష్ఠి కార్యక్రమం నిన్న ముగిసినది.

తొమ్మిది ఆసియా దేశాలకు చెందిన 20 మంది ప్రతినిధులు, గోష్ఠిలో పాల్గొన్నారు, వివిధ విద్యా సంస్థల ప్రతినిధులు పరిశీలకులుగా హాజరయారు.

వివిధ శాఖల సభ్యులు క్షేత్ర పర్యటనలకు వెళ్ళడానికి సౌకర్యాలు కల్పించాలని గోష్ఠిలో సూచించారు, విద్యాప్రణాళిక, పరిపాలనలకు సంబంధించిన సంస్థలకు ఇంటర్నిషిప్ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని గోష్ఠిలో పేర్కొన్నారు.

యూనివర్సిటీలు విద్యాసంస్థలు శాస్త్రవేత్తలను, ఉపాధ్యాయులను ఇందు నిమిత్తం పరస్పరం మార్చుకొనాలని కూడా సూచించడం జరిగింది.

విద్యాప్రణాళిక అమలు గురించి ప్రస్తుత పరిస్థితిని, భవిష్యదవకాశాలను విశేషంగా అధ్యయనం చేయాలని గోష్ఠి కార్యక్రమంలో పాల్గొన్న నిపుణులు సిఫార్సు చేశారు. దీనికోసం ఆసియా సంస్థ సభ్య రాష్ట్రాలలో కొన్ని రంగాలలో పరిశ్రమల బృందాలను ఏర్పాటుచేసే అవకాశాలను పరిశీలించాలని నిపుణులు వివరించారు.

విద్యా ప్రణాళికను యూనివర్సిటీలు వృత్తి పరమైన క్రమశిక్షణా విధానంగాఅభివృద్ధి పరచడానికి కొంతకాలం పట్టవచ్చు ననినిపుణులు గుర్తించారు, దీనిని సాంఘిక శాస్త్ర విభాగాలలో ఒక భాగంగా చేసిన పక్షంలో ఈ అంశంపై అధ్యయనం పెంపొందింపజేయగల అవకాశం వున్నట్టు వారు భావిస్తున్నారు.

ఆసియా ప్రాంతంలోని పరిశోధన, బోధనా కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై ఆసియా సంస్థ "డాటా బ్యాంకి"గా వ్యవహరించాలి. విద్యా ప్రణాళికకు సంబంధించిన జీవిత చరిత్రలను తయారు చేయాలి, అని గోష్ఠిలో సూచించబడింది.

ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ యునెస్కో ఎగ్జిక్యూటివ్ బోర్డు ఉపాధ్యక్షులు శ్రీ ప్రేతుకృపాల్ కొన్ని ప్రధాన కేంద్రాలలో విద్యా ప్రణాళిక పరిపాలనలో పరిశోధన, శిక్షణావళలను కలిగించాలని సూచించారు,

అంతర్జాతీయ విద్యా సంవత్సరం సందర్భంగా 1970 లో యునెస్కో అధ్వర్యాన విద్యాప్రణాళికావేత్తల ఆసియా ప్రాంత సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు.

బీహారు ఎన్నికలలో 250 స్థానాలకు శోషిత్‌దళ్ అభ్యర్థులు

— శ్రీ బి. పి. మండల్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 —

బీహారులో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం పతనానంతరం కొద్ది కాలం అధికారంలో వున్న శోషిత్‌దళ్ వచ్చే మధ్యంతర ఎన్నికల సందర్భంగా రాష్ట్ర శాసనసభకు 250 మంది అభ్యర్థులను నిలుపుతుందట.

ఈ పార్టీ మిగతా ఏ పార్టీలతోను ఎన్నికల పొత్తు పెట్టుకొనబోదని పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ బి. పి. మండల్ తెలియజేశారు.

అభ్యర్థుల జాబితాను పార్టీ పార్లమెంటరీ బోర్డు ఈ నెల 27 న పాట్నాలో నిర్ణయిస్తుంది.

కేంద్ర ఎన్నికల సంఘం ఈ పార్టీ ఎన్నికల చిహ్నంగా "చేప"ను నిర్ణయించింది. పార్టీ, సహర్సా, మాంఘీర్, భగల్పూర్, పూర్ణియా, షాహాబాద్, గయా, ధన్‌బాద్ జిల్లాలలో ఎక్కువ స్థానాలలో పోటీ చేస్తుందట. దర్భంగా ముజఫర్‌పూర్ జిల్లాలో విస్తీర్ణాన్ని బట్టి అభ్యర్థులను నిర్ణయించ గలదట.

ఎన్నికలలో పోటీ చేయడంలో తాను ఇంకా ఎట్టినిర్ణయం చేయలేదని శ్రీ మండల్ తెలియజేశారు. తాను పోటీ చేయదలచుకుంటే సహర్సా జిల్లాలోని మధేపురా లేదా మరొక నియోజకవర్గం నుంచిగాని, దర్భంగా జిల్లాలోని ఎవంతేజపూర్ నియోజకవర్గం నుంచిగాని పోటీచేయగలనని శ్రీ మండల్ వెల్లడించారు.

ఎవంతేజపూర్ నియోజకవర్గంనుంచి ఎస్. ఎస్. పి. అభ్యర్థి, మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్ సామాన్యంగా పోటీ చేస్తూ వుంటారు.

అహమ్మదాబాద్, డిసెంబర్ 22— గుజరాత్‌లో మైతాపూర్‌వద్ద రెండు వందల కోట్ల రూపాయల వ్యయంకాగల ఠాకా ఎరువుల ఫ్యాక్టరీ పనులు త్వరలో జరుగగలదని న్యూఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయి నేడు ఇక్కడ తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వాలకు లక్ష టన్నుల చక్కెర

విడుదల చేయాలని మిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 21— చక్కెర ఫ్యాక్టరీలు రాష్ట్ర ప్రభుత్వాలకు లక్ష టన్నులు లెవీచక్కెర. స్వేచ్ఛగా అమ్ముకానికి 66వేల టన్నుల చక్కెర విడుదల చేయాలని కేంద్రం ఉత్తరువు లిచ్చింది.

ఈ ఉత్తరువుల క్రింద విడుదలలు ఈనెల 23 నుంచి జరగాలి.

ఇప్పటికప్పుడే ఉత్పత్తి ప్రారంభించిన ఫ్యాక్టరీలు డిసెంబరు 23 నుంచి 30 రోజుల లోపల స్వేచ్ఛా అమ్మకం కోటాలు విడుదల చేయాలి. ఇంకా ఉత్పత్తి ప్రారంభించిన ఫ్యాక్టరీలు క్రషింగ్ పని మొదలు పెట్టిన కాలం నుంచి 30 రోజుల లోపల విడుదల చేయాలి.

తిరునెల్లి అడవులలో మావో సాహిత్యం

పోలీసులకు దొరికినట్టు వార్త

కాలికట్, డిసెంబర్ 21— ఉత్తర వైనాడ్ ప్రాంతంలోని తిరునెల్లి అడవులలో పోలీసులు మావో సాహిత్యాన్ని, ఉగ్రవాద గ్రంథాలను వశపరచుకొన్నారు.

పోలీసులు వశపరచుకొన్న వాటిలో కరపత్రాలు, మావో కాలెండర్లు, మావో విధానాలపై గ్రంథాలు, కొన్ని ఫొటోలు సమావేశాల వివరాలు తెలుపుతున్న ఒక మినిట్ బుక్ వున్నట్టు ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

పూల్పల్లి సంఘటన అనంతరం అడవులలోనికి పారిపోయిన నక్సల్‌బరీ వాదులు ఇవి వదలిపెట్టి పుండవచ్చునని భావిస్తున్నారు.

పత్రికలవారికి దూరంగా వుండే మురార్జీ

బెంగుళూరు, డిసెంబర్ 21— తాను కావాలని పత్రికలవారికి దూరంగా వుంటున్నానని ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయి నేడు ఇక్కడ పేర్కొన్నారు.

ఏ వార్తా పత్రికకోసం ప్రత్యక్షంగాగాని పరోక్షంగాగాని సంబంధం పెట్టుకొనడానికి తాను వ్యతిరేకిస్తానని ఆయన చెప్పారు.

అఖిలభారత వార్తా పత్రికల సంపాదకుల సమావేశాలను ఆయన ప్రారంభించారు.

ప్రజా జీవితాలలో, అధికార పదవులలో వున్నవారు వార్తా పత్రికలతో సంబంధం కలిగివుండాలన్న ఆకాంక్షను వీలైనంత వరకు తంపుకొనాలని ఆయన సూచించారు.

పదవిలోవున్న వారు పత్రికలతో సంబంధం పెటుకున్న పక్షంతో పత్రికల స్వేచ్ఛ, ప్రజాసేవలోని స్వేచ్ఛ నశించగలదని శ్రీ దేశాయి వివరించారు.

కాంగ్రెసుకు శ్రీ రారేవాలా రాజీనామా

ఎట్టి సంక్షోభం సృష్టించదని పంజాబ్ కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

చండీఘర్, డిసెంబర్ 22— పార్టీ నుంచి శ్రీ రారేవాలా రాజీనామా పట్ల పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జైల్‌సింగ్ విచారం వ్యక్తపరిచారు.

అయితే, ఈ రాజీనామా ఫలితంగా ఎట్టి సంక్షోభం ఏర్పడబోదని అయన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు.

కాంగ్రెసు విజయావకాశాలు ఈ చర్య వలన సన్నగిల్లబోవని కూడా ఆయన స్పష్టపరచారు.

స్వార్థపర వర్గాలు పార్టీ నుంచి వెళ్ళిపోవడం మంచిదనే అభిప్రాయాన్ని ఆయన ప్రకటించారు. పార్టీ పరింతగా పటిష్టంగా వుండగలదని అన్నారు.

శ్రీ రారేవాలాతో పోటీ చేయడానికి బలమైన అభ్యర్థిని నిర్ణయించగలమని కూడా ఆయన వెల్లడించారు.

మాజీ డిప్యూటి స్పీకర్ రాజీనామా

చండీఘర్, డిసెంబర్ 21— పంజాబ్ విధాన సభ డిప్యూటి స్పీకర్ శ్రీ బలదేవ్‌సింగ్ కూడా కాంగ్రెసుకు రాజీనామా యిచ్చారు.

ఆయన పార్టీలను మార్చినందున కాంగ్రెసు టిక్కెట్టు నిరాకరించడం జరిగింది, శ్రీ బలదేవ్‌సింగ్ 1967లో అకాలి టిక్కెట్టుపై గెలిచి కాంగ్రెసులో చేరారు.

శ్రీ రారేవాలా రాజీనామా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్పకు పంపడం జరిగింది.

శ్రీ సాదిక్ అలీ వ్యాఖ్య

తన రాజీనామాకు ప్రోత్సహించిన అంశాలపై శ్రీ రారేవాలా కాంగ్రెసు అదిష్ఠానవర్గంతో ఇంతకు పూర్వం చర్చించలేదని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ అన్నారు.

ఎ. ఐ. సి. సి. కి ఇంతవరకు రాజీనామా లేఖ రాలేదని అన్నారు.

శ్రీ నిజలింగప్ప వ్యాఖ్య

పార్టీనుంచి శ్రీ రారేవాలా రాజీనామా తనకు ఎట్టి ఆందోళన కలిగించలేదని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప వ్యాఖ్యానించారు.

"వెళ్ళిపోనియ్యి"అని ఆయన అన్నారు.

స్వల్ప విభేదాలపై పార్టీ నుంచి వైదొలగాలనేవారు ఎంత త్వరగా కాంగ్రెసు నుంచి బయటికి వెళ్ళిపోతే అంత మంచిదని ఆయన అన్నారు.

నైజీరియాలో అంతర్యుద్ధ పరిస్థితి

లేగాస్, డిసెంబర్ 22 — నైజీరియా అంతర్యుద్ధంలో తాము 24 గంటలపాటు యుద్ధ విరమణను పాటిస్తున్నట్టు ఫెడరల్ సైనికులు ప్రకటించారు. అయితే ఉమాహియాలోని బయాఫ్రన్ పరిపాలనా కేంద్రంపై ఫెడరల్ సైనికులు విమాన దాడులను జరిపినట్టు వార్తలు వస్తున్నవి.

బయాఫ్రా ప్రధాన కార్యాలయంపై నైజీరియా జెట్ విమానాలు దాడులు జరిపినప్పుడు 43 మంది మరణించారని, 100 మందికి పైగా తీవ్రంగా గాయపడినారని బయాఫ్రన్ అధికారులు చెప్పారు.

ప్రెసిడెంట్ నాసర్‌తో గ్రోమికో చర్చలు

కయిరో, డిసెంబర్ 22— ప్రెసిడెంట్ నాసర్ నేడు రష్యా విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికోతో చర్చలు జరిపారు.

పశ్చిమ ఆసియా సంక్షోభం పరిష్కారానికి రష్యా నూతనంగా ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తున్నది.

కేంద్ర మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 21— కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే జనవరి రెండవ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తారు.

బీదలకు ఉచిత న్యాయసలహా

ప్రభుత్వంతోపాటు బార్ ఫెడరేషన్లుకూడా ఆర్థిక సహాయం చేయాలని ముఖ్యమంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, డిసెంబరు 21—

బీదవారికి కోర్టులలో న్యాయ సలహా ఇచ్చేందుకు ప్రభుత్వం కొంత ధనాన్ని కేటాయించిందని, బార్ ఫెడరేషన్లు కూడా దానికి తోడుగా కొంత నిధిని సమకూర్చి తగు సహాయం చేయడానికి కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కృష్ణా జిల్లా బార్ ఫెడరేషన్ సభకు అధ్యక్షత వహిస్తూ విజ్ఞప్తిచేశారు.

ప్రభుత్వం 30 వేల రూపాయలు మాత్రమే బీదవారికి సహాయంగా యిచ్చేందుకు అనుమతించిందని, బార్ కౌన్సిల్సు సహకరిస్తే ఆ మొత్తాన్ని లక్ష రూపాయల వరకు పెంచగలమని ముఖ్యమంత్రి తెలియజేశారు.

త్వరితగతిని పురోగమిస్తున్న ప్రపంచంలో మార్పులు రాకతప్పవని, ఆ మార్పులకు అనుగుణంగా న్యాయశాస్త్రంలో కూడ అవసరాన్ని బట్టి మార్పులు జరుగుతూ వుంటాయని, ఆ మార్పులకు అనుగుణంగా లాయర్ల మన సత్వంలో కూడా మార్పురావాలని ఆయన అన్నారు.

విద్యావంతులైన లాయర్లు ప్రజాహిత సమాజ కార్యక్రమాలలో పాల్గొంటూ తమ వృత్తిని కొనసాగించాలని, అవసరాన్నిబట్టి చట్టాలను రూపొందించేందుకు తగు న్యాయ సలహాలను ఇవ్వడానికి కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గ్రామీణ ప్రాంతాలలో పనిచేసేలాయర్లు కష్టపడి పనిచేస్తారని, ప్రథమ దశలోనే వారి క్లయింట్సుకు న్యాయం చేకూరేందుకు ఎక్కువగా కృషి చేస్తారని, అట్టివారికి తగు ప్రోత్సాహమివ్వాలని, వారినే జడ్జీలుగా నియమించడం సముచితంగా వుండగలదని ఆయన వక్కాణించారు.

పనినుంచి విరమించిన లాయర్లకు, ఆర్థిక సహాయం చేసే విషయంపై ప్రస్తావిస్తూ, ఒకరిమీద ఒకరు ఆరోపణలను చేస్తూ కాలహరణంచేస్తే ప్రయోజనం ఏమీ వుండదని, ఆ సమస్యా పరిష్కారానికి లాయర్లు కొన్ని సూచనలు చేసి, తమకు కావలిసిన జస్టిస్‌కు కావలిసిందిచేస్తే ఉపయుక్తంగా వుండగలదని ఆయన పేర్కొన్నారు.

కోర్టులో ముగిసిపోతున్న దావాల విషయం ప్రస్తావించి న్యాయవాదులు న్యాయమూర్తులతో సహకరించాలని అన్నారు. దేశంలో అన్ని హైకోర్టులకంటె మన హైకోర్టే తక్కువ న్యాయమూర్తులతో త్వరితగతిని పనిని నిర్వహిస్తున్నదని ఆయన చెండించారు.

బార్ ఫెడరేషన్లను నెలకొల్పి తీర్మానాలు చేసినంత మాత్రాన ప్రయోజనం లేదని, దావాలు త్వరితగతిని పరిష్కరించడానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

బార్ ఫెడరేషన్‌కు ప్రారంభోత్సవం

నేటి సాయంత్రం కృష్ణాజిల్లా బార్ ఫెడరేషన్‌కు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ పి. జగన్మోహనరెడ్డి కొన్ని సలహాలను ఇచ్చారు.

సీనియర్ లాయర్లు తగుమాత్రం పనిని వారివద్ద పనిచేసే జూనియర్ లాయర్లకు అప్పగించి, తీరిక చేసుకొని, రాజకీయాలలోను, ప్రజాహిత కార్యక్రమాలలోను పాల్గొని మార్గ దర్శకులుగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

పట్టణ, తాలూకా, జిల్లా కేంద్రాలలో సలహా కేంద్రాలను స్థాపించి సీనియర్ లాయర్ల సలహా సంప్రతింపులతో జూనియర్ లాయర్లు బీద ప్రజలకు ఉచిత న్యాయ సలహాలు అందజేయడంవల్ల, వారికి ప్రజలతో ఎక్కువ సన్నిహిత సంబంధాలు ఏర్పడగలవని, తదనుగుణంగా ప్రాక్టీసు కూడా అభివృద్ధి చెందగలదని ఆయన సలహా ఇచ్చారు.

సోషల్ ఇన్సూరెన్సు స్కీము, వార్ధక్యపు పెన్షన్ స్కీములు నిర్వహించిన ఎత్తిన వార్ధక్యంలో వున్న న్యాయవాదులకు, పనిలేని జూనియర్ లాయర్లకు ఇతోధికంగా సహాయం చేయవచ్చునని ఆయన అన్నారు.

నీళ్ళవసలు దావాలు చేసుకొనుటకు ఆ స్కీముసుంచి ధనాన్ని కేటాయించడానికి అవకాశం ఏర్పడగలదని ఆయన తెలియజేశారు.

బార్ ఫెడరేషన్ల అధ్యర్యాన పింటింగ్ ప్రెస్‌లను నిర్వహించి, కోరు పనులను చేపట్టవచ్చని దానిమీద వచ్చే లాభాన్ని లాయర్లు పొందవచ్చునని ఆయన సూచించారు.

శ్రీయుతులు భాగవతుల రామారావు, తుండేరు సత్యనారాయణ, పాటిబండ్ల సుందరరావు, తురగా వెంకట్రావు, నోరి రాజేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

బార్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ పాటిబండ్ల సుందరావు వందనసమర్పణచేశారు.

రాష్ట్రంలో ప్రధాని పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబరు 21— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఫిబ్రవరి మొదటి వారంలో రెండు రోజులపాటు రాష్ట్రంలో పర్యటించే అవకాశం వున్నదని రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి శ్రీ పి. వి. రాజు నేడిక్కడ తెలిపారు.

శ్రీ రాజు నేడు ప్రధానితో నాగార్జున ప్రణాళికను గురించి చర్చించారు.

రాష్ట్ర ప్రణాళికపై వచ్చేనెల మూడవ తేదీన ప్రణాళికా సంఘం చర్చిస్తుంది. ఆ చర్చలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.

మన దేవతకు బాలుని బలి?

దర్యాప్తుకు రాయ్‌పూర్ జిల్లా క

ప్రాచ్యదేశాలప్రజలతో మైత్రి గురించి లెనిన్ ఆదేశాలు

లెనిన్ జన్మస్థలం

రైషినంటే ప్రాచ్యదేశాల ప్రజలకు మహా గౌరవం. విజానికి ఈ మహాతత్వవేత్త, విప్లవకారుడు పీడిత జాతులకు చేసిన సేవ అనంతం.

లెనిన్ నాయకత్వాన రష్యాలో సోషలిస్టు విప్లవం విజయం పొందడంవలన ప్రజలకు నిజంగా నూతన శకమేదయమే. జాతీయ విముక్తి ఉద్యమంలో అదొక మలుపు. శ్రామికవర్గ, జాతీయ విముక్తి ఉద్యమాలు కలిసి ఒకే విప్లవక్రమంగా రూపొంది, సమాజాన్ని సోషలిస్టు పద్ధతిలో పునర్నిర్మించేందుకు మార్గం సరిచేస్తుందని లెనిన్ కీలకమైన సిద్ధాంతం. అది యథార్థమయింది.

లెనిన్ మార్గదర్శకత్వాన, నూతన సోవియెట్ రిపబ్లిక్, ప్రాచ్యదేశాలలోని పెద్దచిన్న జాతుల ప్రజలందరకు ప్రపంచ వ్యవహారాలలో పాల్గొనడానికి అవిచ్ఛిన్నమైన హక్కు వున్నదని ప్రకటించింది. అక్టోబరు విప్లవం ప్రకటించిన స్వాతంత్ర్య మహాసంగ్రామంలో వచ్చి చేరవలసినవని సోవియెట్ ప్రభుత్వం నవంబరు 20 న (డిసెంబరు 3) రష్యాలోనూ, తూర్పు దేశాలలోనూ వున్న ముసల్మానులను లక్ష్యోపన్యాస చరిత్ర ప్రసిద్ధమైన విజ్ఞప్తి చేసింది. "అలాగ చేసే హక్కుమీకుంది. రష్యా ప్రజలలాగ వారుగా మీ హక్కులను విప్లవం, దాని నిర్మాణాలు. కార్మిక, సైనిక కర్షక ప్రతినిధుల సోవియెట్ సైనిక, కర్షక ప్రతినిధుల సోవియట్లు తమ యావత్శక్తిని వినియోగించి పరిరక్షిస్తాయని గుర్తించండి" అని. ఆ ప్రకటన "వందల ఏళ్ళుగా రక్త పిపాసులయిన యూరపు శోషణకు శత్రులు, అస్త్రులు. స్వాతంత్ర్యాలు మాతృదేశాలు కుదువపెట్టబడిన" భారతీయులు, అరబ్బులు, పర్షియనులు. తురుష్కులు మొదలయిన వారందరికి, యితర దేశాలను ఆక్రమించడానికి, యితర జాతులను బానిసలను చేసి, అణచి పెట్టడానికి తాను వ్యతిరేకినని సోవియట్ ప్రభుత్వం విస్పష్టంగా ప్రకటించి చెప్పింది.

నూతన తరహా సంబంధాలు

లెనిన్ నాయకత్వాన సోవియట్ ప్రభుత్వం కొన్ని చర్యలు వరసగా తీసుకొంది. ఎన్నో ఏళ్ళనుంచి దౌత్య సంబంధాలు లేని ప్రాచ్యదేశాలు వీటిలో ఆ దశనుంచి బయటపడడం ప్రారంభమయింది. ప్రపంచ వ్యవహారాల పరిధిలోకి యివి వానిని తెచ్చాయి. 1918 ఫిబ్రవరిలో విదేశ వ్యవహారాలశాఖ (పీపుల్సు కమిస్సారియేట్) ప్రభుత్వ స్థానిక సంస్థల అంతర్జాతీయ వ్యవహారాల విభాగాలకు ఒక సర్క్యులరు పంపింది. "ప్రాచ్యదేశాల ప్రజలతో పూర్తిగా కొత్త తరహా సంబంధాలు ఏర్పరచుకొనేందుకు పునాదులు వేస్తున్నామని మీకు నొక్కి చెప్పడం అవసరం. సోషలిస్టు రష్యాలోని ప్రజలతో సమ్మిళితంగా బంధుత్వతో వుండేనే వారుజపానీస్, యూరపియన్ పెట్టుబడిదారుల దుర్మార్గమణ పీడనుంచి, దౌర్జన్యాల నుంచి, అరాచకత్వం నుంచి విముక్తి లభుతారు."

జార్ ప్రభుత్వపు, తాత్కాలిక ప్రభుత్వపు రహస్య పత్రాలను ప్రకటించడం తూర్పు దేశాల ప్రజలతో సోవియెట్ రష్యా మైత్రి స్థిరపడడానికి దోహదం అయింది.

విప్లవానికి పూర్వంనాటి విదేశాంగ శాఖ ఇనుప బీరువాలలో చాలా దిగ్భ్రమ కలిగించే సమాచారం దొరికింది. బ్రిటన్, ఫ్రాన్సులు, ఈజిప్టు, మొరాకోలను చెరొకటీ 1904కొనే పంచుకొన్నాయి. 1907 లోనే ఇరాన్, అఫ్గనిస్తానులను తమ ప్రయోజనాలుగల ప్రాంతాలుగా ఒప్పందపడ్డాయి. మొత్తం సంధులైతేనేం, ఒప్పందాలైతేనేం ఇతర దౌత్య పత్రాలయితేనేం ఒకమాదుకు పైగా దొరికాయి. వాటిలో సామ్రాజ్యవాద వలస వాదుల విజృంభణాలు బయటపడ్డాయి. సామ్రాజ్యవాద యుద్ధాలలో వినిపించే "మాతృదేశ సంరక్షణ" వినాదాల విలువ ఏపాటిదో జనానికి అర్థం అయింది. ఇదివరకే పంచిపెట్టి జరిగిపోయిన వలస ప్రపంచాన్ని మళ్ళీ పంచుకోవడంలో వచ్చిన ఘర్షణలను కమ్ముకొనేందుకు సామ్రాజ్యవాదులు ఈ విధానాలను వుపయోగిస్తుంటారు. ఈ రహస్య పత్రాలు ప్రాచ్యదేశాల ప్రజలకు వాటిల్లనున్న ప్రమాదాలను గురించి హెచ్చరించాయి.

జాతీయ విముక్తి ఉద్యమాలకు ప్రోద్బలం

లెనిన్ వ్యక్తిగత పర్యవేక్షణ కింద విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అఫ్గనిస్తాన్, ఇండియా, చైనా, ఈజిప్టు మొదలైన వలసలూ, పరాధీన దేశాలలోని జాతీయ స్వాతంత్ర్యోద్యమాలకు సహాయం చేయడానికి గట్టిగా పనిచేసింది. తన దేశం చెలములోవున్న ముస్లిముల విషయంలో సోవియెట్ రష్యా ఏమాదిరి ఎత్తుగడల ననుసరిస్తుందని ఒక అమెరికన్ పత్రికా విలేకరి 1919 జూలై లో లెనిన్‌ను అడిగాడు. అప్పుడు లెనిన్ సూటిగా "ప్రతిజాతీ స్వతంత్రంగా వృద్ధి పొందేందుకు" సర్వవిధాలా పాటుపడుతుందనే సోవియెట్ రష్యా లక్ష్యమని నొక్కి చెప్పారు.

ఈ విదేశాంగ విధానానికి పూర్తిగా అనుగుణంగా. సిరియా, లెబనాన్, పాలస్తీనాలమీద సామ్రాజ్యవాద ప్రభుత్వాలకు వలస పెత్తనం యిస్తూ మాదేంటు ఇవ్వడాన్ని సోవియెట్ ప్రభుత్వం, లెనిన్ నాయకత్వాన, గట్టిగా వ్యతిరేకించింది. మాండేటరీ పద్ధతిని పూర్తిగా గుర్తించ నిరాకరించిన పెద్దరాజ్యం సోవియట్ రష్యా ఒక్కటే. ముఖ్యంగా ఇరాక్, పాలస్తీనా, ట్రాన్స్ జోర్డాన్ ఓటు బిజన్‌కు, సిరియా, లెబనాన్ మీద ఫ్రాన్సుకూ మాండేట్లు నివ్వరాదని నిర్ణయించింది.

ఈమధ్యలో ప్రజలు సాగిస్తున్న జాతీయ విముక్తి పుర్యమాన్ని. బ్రిటిష్ వ్యతిరేక ప్రదర్శనలను లెనిన్ ఎంతో శ్రద్ధతో, సానుభూతితో గమనించాడు. వాని ఫలితాలను ఎంతో గొప్పగా లెక్కకట్టాడు. "అది కార్మికులున్న దేశం". కార్మికవర్గం వున్న దేశం అన్నాడు. లెనిన్ ఆ దేశాల ననుసరించి 1919 ఏప్రిల్ నెలలో విదేశ వ్యవహారాల శాఖ ఆ దేశంలో విప్లవోద్యమం పురోగతిమీద సవివరమైన నివేదిక తయారు చేసింది.

సోవియట్ రష్యా బహిష్కరణగానే అవి వరకుగల ప్రత్యేకాధికారాలను, సౌకర్యాలను వదలుకోవడం, విదేశీ పీడకులపై వలసలు, పరాధీన దేశాలు సాగిస్తున్న పోరాటాలలో విస్పష్టంగా సాయపడడం తాను పెద్ద రాజ్యం అయివుండీ, బలహీనమైన పీడిత రాజ్యాలలో విజయంగానే సమానమైన సంబంధాలను ఏర్పరచుకోవడం ఇవన్నీ అంతర్జాతీయ వ్యవహారాలలో అపూర్వ విషయాలు. వలసలుగా పీడింపబడుతున్న జాతులకు. వాని జాతీయ విముక్తి పోరాటంలో సోవియట్ రిపబ్లికు నమ్మకంగా సాయపడుతుందని విస్పష్టం అయింది.

ఆఫ్రికా, ఆసియా దేశాల ప్రజలతో సఖ్యంగా వుండడమనే లెనిన్ సంప్రదాయాన్ని సోవియెట్ యూనియన్ ఎంతో పవిత్రంగా భావిస్తుంది, అనుసరిస్తుంది. జాతీయ విముక్తి గురించిన లెనిన్ భావాలు బక్కరాజ్యసమితిలో న్యాయం కోసం నిరంతర కృషి చేయడంలో సోవియట్ దౌత్య వ్యవహర్తలకుదాసటగా వుంటాయి. వలస దేశాలకు స్వాతంత్ర్యం ఇస్తూ చేసిన బక్కరాజ్య సమితి ప్రకటన సోవియెట్ చొరవతో ప్రకటించబడినదే. దానిలో లెనిన్ మాటలు వుపహరించకపోయినా, వలసలు, వలస బానిసత్వం లేని ప్రపంచం గురించి ఆయన పెట్టుకొన్న ఆదర్శాలను అది ప్రతిబింబిస్తుంది.

1906 లో సోవియట్ యూనియన్ ఈజిప్టును గట్టిగా బలపరిచింది. రాజ్యత్రయ దుర్మార్గమణను వ్యతిరేకించింది. ఆ మరుసటి సంవత్సరం పర్షియాతో బోక్యం పెట్టుకొనేందుకు సామ్రాజ్యవాదులు వేసుకొన్న పథాలను వదలుకొనేటట్టు చేసింది. 1958 లో ఇరాక్‌లో వచ్చిన సామ్రాజ్యవాద వ్యతిరేక విప్లవాన్ని సోవియట్ యూనియన్ బలపరచింది. ఆఫ్రికాలో స్వాతంత్ర్య యోధులకు ఆయుధాలు అందజేసింది. మొదటి రివిజిక్‌కోసం, దక్షిణ యెమెన్‌లోని పీపుల్స్ రిపబ్లిక్‌కోసం స్నేహం నెరపింది, ఇప్పుడు ఇథియోపియా దుర్మార్గమణదారులు ఆక్రమించిన అరబ్ భూభాగాలను వదిలిపోయేటట్టు చేయడానికై తాను చేయగలదంతా చేస్తూంది.

సోవియట్ యూనియన్ గతంలోను, ఇప్పుడు ఈ విధంగా వ్యవహరించడానికి ఏమిటి కారణాలు? లెనిన్ ఆశయాల మొలగల విశ్వాసంచేత, అంతర్జాతీయతా భావంతోను. సామ్రాజ్యవాద దుర్మార్గమణలకు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్న జాతులవారికి అంతర్జాతీయంగా సాయపడాలని లెనిన్ ప్రపంచంలోకల్లా ప్రప్రథమ కార్మిక రాజ్యాన్ని ఆదేశించాడు. సోవియెట్ యూనియన్ ఆ ఆదేశాన్ని మాట లలో కాక' చేతలలో అమలుజరుపుతూంది.

వర్తమాన దేశాలకు అధికాధికంగా ఆర్థిక సహాయం చేయడంలో కూడ సోవియెట్ యూనియన్ అవే సూత్రాలను అమలు జరుపుతూంది.

ప్రపంచ విప్లవోద్యమం, జాతీయ విమోచనోద్యమం. భావిపురోగతిని లెనిన్ ముందే గమనించి, "మంగోలులు, పర్షియను, భారతీయులు, ఈజిప్షియన్లతో దృఢమైంది ఘటనను పెట్టుకోడానికి, కలిసిపోడానికి, యంత్రాలను శ్రమతగ్గించడంకోసం వుపయోగించేటట్టు, ప్రజాతంత్రము. సోషలిజం వైపు వారిని మళ్ళించేందుకు"సర్వవిధాలా ప్రయత్నించాలని లెనిన్‌చెప్పి 50 ఏళ్లు గడిచింది. (రచనలు, సం. 20 పుట 25) లెనిన్ యిచ్చిన ఈ ఆదేశం విస్తృతరూపంలో నేడు జీవితంలో వర్తింపచేయబడుతుంది. ఆర్థిక ప్రాధాన్యంగల వేయికిపైగా పారిశ్రామిక సంస్థలను, తదితరాలను నిర్మించడంలో వర్ధమానదేశాలతో సోషలిస్టురాజ్యాలు సహకరిస్తున్నాయి. వీనిలో 600 సంస్థల నిర్మాణానికి సోవియెట్‌యూనియన్ సహాయపడుతుంది. అది యిచ్చే సహాయం ప్రధానంగా వర్ధమానదేశాల పారిశ్రామికీకరణకే తోడ్పడుతుంది. సోవియెట్ యూనియన్ ఈ దేశాలిచ్చే దుదాలు, విరాళాలతో 70 పరిశ్రమలలో పెట్టుబడిగే పోతున్నాయి.

బక్కఅరబ్ రిపబ్లిక్‌లోని అశ్వన్ హైడామ్ నిర్మాణంలోనెమిటి, సిరియాలోని యూఫ్రేట్సునది లోయలోనేమిటి, అల్జీరియాలోని సూనె, సహజవాయు సంస్థ పరిశోధనశాలలోనేమిటి, ఇంకా అనేక వందలకొద్దీ ప్రదేశాలలో సోవియెట్ కార్మికులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు తమ అరబ్ సహోదరులతో విస్వార్థంగా సహకరించి పని చేస్తున్నారు. ఈ జాతీయ పునర్నిర్మాణ క్రియాకలాపాలలో వారిని బక్కపరుస్తున్న శక్తి ఏది?

దానికి సమాధానం సుస్పష్టమే. వివిధ జాతుల సమానత్వం, స్నేహం. పరస్పర సహాయం గురించిన లెనిన్‌భావనలే ఆ శక్తి. జాతీయ విముక్తి ఉద్యమంలో పాల్గొంటున్న ప్రజలతో సోదర మైత్రిని తన అంతర్జాతీయ విధానానికి మూలస్తంభంగా సోవియెట్ యూనియన్ భావిస్తుంది.

లెనిన్ అంతర్జాతీయతా భావాలు అజరామరాలు. అవి పజ్ఞానశాస్త్రాల సల్లరాతి పునాదులపై నిర్మించబడ్డాయి. సుదూర దర్శకాలకిది చాలా ముఖ్య విషయం. లెనిన్ చూపిన దారిని అనుసరించడం అంటే పురోగతి, అభివృద్ధి కోసం కృషి చేయడం, జాతీయపీడన, సామాజిక అన్యాయం ఏ రూపంలో వున్నా దానిని పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయడం, ప్రపంచం యావత్తులో మానవజాతి నిజంగా సుఖపడేటట్టు కృషి చేయడం.

వలెరీ యుర్యేవ్

పరిశ్రమలు అక్కడ అభివృద్ధిపొందుతున్నాయి. దేశం మొత్తం అభివృద్ధికి పరిణమించే సామాన్య సూత్రాల కనుగుణంగానే ఇదీ ప్రారంభంనుంచి వృద్ధి అవుతూంది.

పారిశ్రామికాభివృద్ధి

యుద్ధం తర్వాత, భయానకములయిన గాయాలనుంచి దేశం తేరుకున్నాక, అన్ని రంగాలలో పురోభివృద్ధి వేగం అందుకుంది. ఉల్యానోవ్‌స్క్ పెరిగి, విస్తరించింది. అంతేకాదు గత 10–15 సంవత్సరాలలో అక్కడి పరిశ్రమల అభివృద్ధి ఇతరత్రా ఎక్కడకన్నా చాల ఎక్కువ వేగంగా సాగుతూంది. ఉదాహరణకు ఆ నగరంలో పారిశ్రామికోత్పత్తి విలువ 20 శాతం పెరిగింది. నేను అక్కడి ఫ్యాక్టరీలు 1000 రకాల వస్తువుల నుత్పత్తి చేస్తున్నాయి. ఆ ఫ్యాక్టరీలలో దేశంలోకి కావలసినవే కాక, 50 దేశాలకు ఎగుమతిచేసే సరుకులు కూడా ఉత్పత్తి అవుతున్నాయి.

1950 దశాబ్దంలో స్థాపించబడిన మోటారు కార్ల కర్మాగారంలో అనేక తరహా కారు తయారవుతున్నాయి. లేలికగా వుండి, సుదూర ప్రాంతాల ప్రయాణాలకు అనువుగా వుండే కార్లు, మిని బస్సులు, లేలిక లారీలు మొదలయినవి. లెనిన్ నూరవ జన్మదినోత్సవం నాటికి ఫ్యాక్టరీని అధునికంచేసే కృషిలో ప్రథమ దశను పూర్తిచేయాలని. ఉత్పత్తి విస్తరణ కార్యక్రమం సాగించాలని ప్రయత్నం. అది నెరవేరినప్పుడు 1965 లో ఉత్పత్తిచేసిన వాటికన్నా 2.3 రెట్ల కార్లను 1970 లో ఈ ఫ్యాక్టరీ వుత్పత్తిచేస్తుంది.

పదేళ్ళ క్రితం స్థాపించిన అద్వితీయమైన భారీ లేత్ వర్క్సు ఇప్పుడు 10 నుంచి 200 టన్నులవరకు బరువుగల మిల్లింగ్ మిషన్లను తయారుచేస్తూంది. 500 టన్నుల బరువు లేతుల వుత్పత్తికి సన్నాహాలు జరుపుతుంది. వీనిలో కొన్ని యంత్రాలను ఒక చోట నుంచి మరో చోటికి రవాణా చెయ్యాలంటే ఒక రైలు మొత్తం కావలసి వుంటుంది. వేర్వేరు సోవియెట్ కర్మాగారాలలోను, విదేశాలలో. బ్రిటన్, ఫ్రాన్సు, ఆస్ట్రియా, చెకోస్లొవాకియా, పశ్చిమ జర్మనీ. స్వీడన్ మరో పన్నెండు దేశాలలోను కూడ ఉల్యానోవ్‌స్క్ లేతులకు మంచిపేరుంది.

ఈ రెండూ ఉల్యానోవ్‌స్క్‌లోని పెద్ద కర్మాగారాలలోనివి సోవియెట్ ప్రభుత్వ కాలంలో అక్కడ 70 కర్మాగారాలు వరకూ నెలకొల్పారు. అవన్నీ పట్టణ స్వరూపాన్నే మార్చివేశాయి. ప్రస్తుతపు ఉల్యానోవ్‌స్క్‌కు, వెనుకటి సింబిర్‌స్క్‌కూ పోలికలు చూడబోవడమే కష్టం.

ఆ పట్టణపు ప్రస్తుత జనాభా 3 లక్షలు. గత రెండున్నర సంవత్సరాలలో నగరంలో నిర్మించబడినన్ని ఇళ్లు విప్లవానికి పూర్వం 250 ఏళ్ళ మధ్యలో నిర్మించబడి వుండలేదంటే ఆ నగరం ఎంత వేగంగా వృద్ధి పొందుతూందో తెలుస్తుంది. ఇంత వేగంగా గృహ నిర్మాణం జరుగుతున్నా, పరిశ్రమల పెరుగుదలకు, జనాభా పెరుగుదల మూలంగా గృహాలకొరత అప్పుడప్పుడు కనిపిస్తూనే వుంది. అందుచేత 1965–85ల మధ్య సగరం పునర్నిర్మాణానికి వేసుకొన్న పథకంలో గృహనిర్మాణం ఇంతకన్నా ఎక్కువగా జరిగించాలని పేర్కొన్నాడు.

పట్టణం పాత పేటలలో కూడా నిర్మాణం జరుగుతున్నా, పట్టణ మధ్య భాగానికి దూరంగా, కొత్తగానే నూతన నగరం నిర్మించబడుతూంది. ఎన్నో కిలోమీటర్ల పొడవైన వీధులలో అనేక అంతస్తుల భవనాల వరసలు ఇటీవల తయారయాయి. అయితే నగర మధ్యభాగంలో పూర్వపు రూపురేఖలే చాలవరకు కనబడతాయి. అందుచేత కొత్తపేటలను వృద్ధిచేయడంతో పాటు, మధ్య నగరాన్ని కూడా పునర్నిర్మించాలని ఆ పథకం తలపెట్టింది. ఈ పునర్నిర్మాణం అప్పుడే ప్రారంభమయింది. లెనిన్ నూరవ జన్మదినోత్సవం నాటికి ప్రధాన నగర భాగాలు చాలావాటి నిర్మాణం పూర్తిచెయ్యాలని నిర్మాణ కార్యకర్తల ప్రయత్నం.

లెనిన్ జన్మించిన ఇంటి ప్రదేశంలో ఆయన స్మారక కేంద్రం నిర్మిస్తాడు. ఆయన జన్మించిన గృహభాగం ఇప్పుడు లేదు. కాని, తర్వాత, వాడు మారి నివసించిన ఇల్లువుంది. చారిత్రక ప్రాముఖ్యతలేని ఇతర ఇళ్ళన్నీ తీసేసి. చాలా సుందర దృశ్యాలమధ్య, ఆయనస్మారక కేంద్రాన్ని, విశాలమైన స్క్వేర్‌ను నిర్మిస్తారు.

ఆ కేంద్రమే పెద్దస్క్వేర్‌గావుంటుంది. నదేసీ మీటర్ల ఎత్తు స్తంభాలమీద విరాడం బరమైన అత్యాధునిక నిర్మాణం. దాని వాకిలిలో తన చిన్నతనం ఆరేళ్ళవరకు చాలాకాలం ఉల్యానోవ్ జీవించిన కుర్ర ఇల్లు వుంటుంది.

స్మారక ప్రాంతము, దాని కేంద్రం అయిన స్మారకకేంద్రం, పునర్నిర్మాణం పొందిన నగర మధ్యభాగము – ఇవి అసలు ఉల్యానోవ్‌స్క్‌ను పూర్తిగా మార్చేస్తాయి. పూర్వపు సింబిర్‌స్క్‌లో విలువయిన చారిత్రక చిహ్నాలన్నీ యథాతథంగానే కాపాడుతారు. అయితే, లెనిన్ నిర్మించ ప్రారంభించిన నూతన ప్రపంచానికి తగినట్లుగా వుంటుంది ఆ నగరంలోని నూతన భాగం.

'సోవియెట్ భూమి'

సచిత్ర పక్ష పత్రికకు చందా కట్టండి

(ఇంగ్లీషులోను, తెలుగు. తమిళం. మళయాళం, కన్నడం, మరి ఎనిమిది భారతీయ భాషలలో వెలువడుతున్నది.)

1968 నవంబరు ఒకటి నుంచి 1969 ఏప్రిల్ 30 వరకు

సోవియెట్ భూమి చందాదారులకు అందమైన వివిధ వర్ణసమన్వయమైన 13 పేజీలు గల 1969 సంవత్సరపు కాలెండరు ఉచితంగా ఇవ్వబడుతుంది.

తగ్గింపు ధరలు

	ఇంగ్లీషు	తెలుగు, తమిళం, కన్నడం, మళయాళం
ఒక సంవత్సరానికి	7-00	6-00
మూడు సంవత్సరాలకు	14-00	12-00

కొనసాగింపుకు : లేదా లో వుంటే మరొక రూపాయి తగ్గింపు.

మా కార్యాలయం ఇచ్చిన అధికారపత్రం వున్న గుర్తించబడిన ఏజెంట్లద్వారాగాని,

లేక

సోవియెట్ లాండ్ ఆఫీస్,

44 త్యాగరాయ రోడ్; టి. నగర్, మద్రాసు–17 కు

నేరుగా మనియార్డరు పంపిగాని చందా కట్టండి.

వేసవిలో రాష్ట్రపతి ఫ్రాన్స్ పర్యటన

అవకాశం వున్నట్టు పారిస్‌లోని భారతరాయబారి డూ వెల్లడి

పారిస్, డిసెంబరు 22— రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ వచ్చే వేసవిలో ఫ్రాన్స్‌లో పర్యటించవచ్చునని పారిస్‌లోని భారత రాయబారి శ్రీ డి. ఎస్. డూ విన్న ఇక్కడ వెల్లడించారు.

సెలవు తీసుకోబోతూ ప్రెసిడెంట్ డీగాల్‌ను కలుసుకున్న అనంతరం శ్రీడూ ఈ ప్రకటన చేశారు.

తమ సమావేశంలో డీగాల్ ఇండియా పర్యటన గురించి కూడా ప్రస్తావన వచ్చిందని అయితే అట్టి పర్యటనకు స్పష్టమైన తేదీ నిర్ణయం కాలేదని శ్రీ డూ తెలియజేశారు.

క్రిస్టమస్ రోజు ఇండియాకు బయలు దేరి వస్తున్న ఇండియా రాయబారి డీగాల్‌తో 25 నిమిషాలు ఫ్రెంచి భాషలోనే చర్చలు జరిపారు.

రాష్ట్రపతి తరఫున గాంధీజీ రచనల శత జయంత్యుత్సవ సంచికను శ్రీ డూ డీగాల్ అందజేశారు.

ఇండియాకు పశ్చిమ జర్మనీ సహాయం

ఒప్పందం క్రింద 11 కోట్లు పరపతి

న్యూఢిల్లీ, డిసెంబరు 22— మొన్న ఫ్రాంక్‌ఫర్ట్‌లో సంతకాలు జరిగిన ఒప్పందం క్రింద ఇండియాకు పశ్చిమ జర్మనీ 11 కోట్ల రూపాయలను అప్పులు తీర్చుకొనడానికి సహాయం చేస్తున్నట్టు ఇక్కడ పశ్చిమ జర్మనీ దౌత్యవర్గాలవలన తెలుస్తున్నది.

ఈ ఒప్పందంపై ఇండియా రాయబార కార్యాలయంవారు జర్మన్ బ్యాంక్ ఆఫ్ రీకన్‌స్ట్రక్షన్‌వారు సంతకాలు చేశారు.

బ్యాంకుకు చెల్లించవలసిన అప్పును చెల్లింపు గడువును ఏడు సంవత్సరాల వరకు పెంచారు.

అంతేకాకుండా ఉభయదేశాల మధ్య 19 కోట్ల 24 లక్షలు విలువచేసే వస్తువుల ఒప్పందంపై కూడా ఫ్రాంక్‌ఫర్ట్‌లో సంతకాలు జరుగుతాయి.

రష్యా విదేశాంగమంత్రి గ్రోమికో కయిరో రాక

పశ్చిమ ఆసియా సమస్య పరిష్కారానికి అగ్రరాజ్యాలు యత్నిస్తున్నట్టు వదంతులు

కయిరో, డిసెంబర్ 22— సోవియెట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో నిన్న ఇక్కడకు వచ్చారు. పశ్చిమ ఆసియా సంక్షోభానికి రాజకీయ పరిష్కారం కనుగొనే నిమిత్తం అగ్రరాజ్యాలు ప్రయత్నించవచ్చునన్న వదంతులు వ్యాపించినవి.

గ్రోమికో రాక ఇక్కడ రాజకీయ వర్గాలకు విభ్రాంతి కలిగించింది. 1967 లో కంటే ఇజ్రాయెల్, అరబ్ దేశాల మధ్య యుద్ధం జరగడానికి పూర్వం ఇక్కడకు వచ్చారు.

గ్రోమికోకు అరిబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి మహమ్మద్ రియాద్ విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

త్వరలోనే ఇతర దేశాల ఉన్నతాధికారులు కూడా ఇక్కడకు రాగలరని అనుకుంటున్నారు. వారిలో బ్రిటిష్ విదేశాంగ శాఖ సీనియర్ ఉద్యోగి గారోనీ రాబర్టు పుండగలరని అనుకుంటున్నారు.

గ్రోమికో నేడు ప్రెసిడెంట్ నాసర్‌ను కలుసుకొని సోమవారం నాడు మాస్కో తిరిగి వెళ్ళగలరని అనుకుంటున్నారు.

విమానాశ్రయంలో గ్రోమికో పత్రికల వారితో మాట్లాడుతూ, ఉభయ దేశాలకు ఆసక్తికరమైన అంశాలను గురించి ఈజిప్టు అధికారులతో చర్చలకు తాను ఇక్కడకు వచ్చినట్టు చెప్పారు.

జెరికో సమీపంలో సంఘర్షణ

ముగ్గురు అరబ్ గెరిల్లాల మృతి

టెల్‌అవీవ్, డిసెంబరు 22— జెరికోకు పశ్చిమంగా నిన్న ఇజ్రాయెల్ సైనికులకు, అరబ్ గెరిల్లాలకు మధ్య జరిగిన రెండు సంఘర్షణలలో ముగ్గురు గెరిల్లాలు మరణించారని, ఏడుగురు పట్టుబడినారని సైనిక ప్రతినిధి నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ సందర్భంలో ఇజ్రాయెల్ సీనియర్ సైనికోద్యోగి లెఫ్టినెంట్ కర్నల్ జ్వి అఫర్ మరణించాడు.

పోర్చుగీసు కాలనీల విముక్తి ఉద్యమాలు

మద్దతుకు అనుమతించాలని అఖిల భారత సదస్సు ప్రభుత్వానికి విజ్ఞప్తి

పనాజి, డిసెంబరు 22— దక్షిణ ఆఫ్రికాలో విముక్తి ఉద్యమాలకు అంగీకరించిన సౌకర్యాల వంటివే పోర్చుగీసు కాలనీలలో కూడా విముక్తి ఉద్యమాలకు కొనసాగింపుకు అనుమతించాలని, పోర్చుగీసు కాలనీలలో విముక్తి ఉద్యమాలకు మద్దతుగా అఖిల భారత సదస్సు భారత ప్రభుత్వాన్ని కోరింది.

ఆఫ్రో – ఆసియా సమైక్య భారత సంఘం, భారతీయ శాంతి సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ సదస్సు జరుగుతున్నది.

ఈ సదస్సుకు మాజీ కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ అధ్యక్షత వహించారు.

పోర్చుగీసు కాలనీల విముక్తి ఉద్యమాలకు మద్దతుగా సైక్య నిధిని ఒకదానిని ప్రారంభించాలని శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

పోర్చుగీసు కాలనీల విముక్తికి 'మరిన్ని తీవ్రమైన' చర్యలను వేగంగా తీసుకొనాలని వారిపట్ల భారత ప్రభుత్వం నిర్వర్తించవలసిన విద్యుక్త ధర్మంగా ఈ సదస్సు ప్రభుత్వానికి సూచించింది.

భారత-సింహళ దేశాల తేయాకు ఒప్పందం

అమలు పరచడానికి స్థాయీ సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబరు 22— తేయాకు పరిశోధన, ప్రోత్సాహం, తదితర విషయాలలో సంయుక్త కృషికై కుదిరిన ఒప్పందాన్ని అమలుపరచాలన్న సులభం చేయడానికి తేయాకు పంటపై భారత సింహళం దేశాల స్థాయీ సంఘం ఏర్పడింది.

ఈ ఒప్పందంపై ఈ సంవత్సర ఆరంభంలో సంతకాలు జరిగాయి.

ఈ విషయం మేరకు శ్రీ దినేష్‌సింగ్, సింహళ వాణిజ్య మంత్రికి మూడు రోజుల నుంచి జరుగుతున్న చర్చలలో అంగీకారం కుదిరింది.

పాకుకు 20 కోట్ల చైనా ఋణం

ఉభయదేశాలమధ్య త్వరలో ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెంబరు 22— పారిశ్రామికాభివృద్ధికిగాను పాకిస్తాన్‌కు చైనా ఇరవై కోట్ల రూపాయలు ఋణం యివ్వడానికి అంగీకరించినట్లు, ఆ మేరకు ఉభయదేశాల మధ్య రావల్పిండిలో డిసెంబరు 26 వ తేదీన ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని పాకిస్తాన్ రేడియో ప్రసారం చేసింది.

శాస్త్రీయ విదేశ వాణిజ్య మంత్రి శ్రీ విన్ నాయకత్వాన చైనీస్ వాణిజ్య ప్రతినిధివర్గం, ఉభయ దేశాలమధ్య వాణిజ్య సంబంధాలను సమీక్ష చేయడానికి, పరస్పర ఒప్పందం కుదుర్చుకొనడానికి నేడిక్కడకు వస్తున్నది. ఈ ప్రతినిధివర్గం పాకిస్తాన్‌లో పన్నెండు రోజులపాటు వుంటుంది

గత అరు సంవత్సరాలలోను చైనా, పాకిస్తాన్‌ల మధ్య వాణిజ్యం విస్తృతమైందని ఆ రేడియో తెలియజేసింది. పాకిస్తాన్ నుంచి చైనాకు ఎగుమతులు నాలుగు కోట్ల రూపాయలకు పైగా ఉన్నదల్లా పదకొండు కోటి రూపాయలకు పైగా పెరిగింది. చైనా నుంచి పాకిస్తాన్‌కు దిగుమతులు రెండు కోట్ల నుంచి ఎదమూడు కోట్ల రూపాయలకు పైగా పెరిగింది.

పోలీసులపై ప్రజల దౌర్జన్యం

కేరళలో మరొక సంఘటన

కారికట్, డిసెంబర్ 22— పోలీసులను డ్యూటీ నిర్వహించకుండా నిరోధించడానికి ప్రజలు ప్రయత్నించిన సంఘటన మరొకటి కాసర్‌గోడ్ జిల్లా పానూరు, బూవికొనాల నుంచి తెలియవచ్చింది.

మార్క్సిస్టు పానుభాతిపక్షం 10 మంది బాలకృష్ణనాయర్ అనే వ్యక్తి నాయకత్వాన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలుగా చెప్పబడుతున్న కొందరితో ఘర్షణపడినట్టు తెలుస్తున్నది.

"వాషింగ్టన్, సైగాన్ ప్రభుత్వాల మధ్య భేదాభిప్రాయాలు లేవు"

— అవెరెల్ హారిమన్ స్పష్టీకరణ

పారిస్, డిసెంబర్ 22—

అమెరికా, దక్షిణ వియత్నాం ప్రభుత్వాల మధ్య చీలికలు వున్నట్టు వచ్చిన వార్తలను పారిస్ శాంతి చర్చలలో అమెరికన్ ప్రతినిధి వర్గం నాయకుడు అవెరెల్ హారిమన్ నిర్ద్వంద్వంగా ఖండించారు.

అమెరికాతో సంప్రతింపులు జరపడానికి న్యూయార్క్ వెడుతున్న సైగాన్ వార్తలను వీడ్కోలివ్వడానికి విమానాశ్రయానికి వెళ్ళినప్పుడు పత్రికలవారితో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

సైగాన్‌లో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలో వున్నంతకాలం పారిస్ శాంతి చర్చలను భగ్నం చేయడానికే వారు ప్రయత్నించగలరని ఉత్తర వియత్నాం నీలియర్ ఉద్యోగి ఒకరు చేసిన ప్రకటన దురుద్దేశంతో కూడిన ప్రచారం అని వాన్స్ వర్ణించారు.

వాషింగ్టన్, సైగాన్ ప్రభుత్వాలమధ్య సంబంధాలను గురించి కమ్యూనిస్టులు వ్యాఖ్యానించవలసిన అవసరం లేదని హారిమన్ అన్నారు.

అమెరికా, సైగాన్ ప్రభుత్వాల మధ్య అపోహలు లేవని ఆయన స్పష్టంచేశారు.

తాము పరస్పర సమస్యలను గురించి సంప్రతించుకొన్నామని కూడా ఆయన చెప్పారు.

సైరస్‌వాన్స్ వాషింగ్టన్‌లో అమెరిక

చతుర్థ ప్రణాళికలో కావలి మున్సిపాల్టీకి మంచినీటి పథకం

పౌర సన్మాన సభలో ముఖ్యమంత్రి వెల్లడి

కావలి, డిసెంబర్ 22—

చతుర్థ ప్రణాళికా కాలంలో కావలి మున్సిపాలిటీలో మంచినీటి పథకం అమలులోకి వస్తుందని ముఖ్యమంత్రి ఇటీవల ఇక్కడ తనకు జరిగిన పౌర సన్మానానికి సమాధానంగా చెప్పారు.

స్థానిక శాసన సభ్యులు సమితి అధ్యక్షులు, దగర్తి-ముంగమూరు ఫానెల్ కమిటీవారు ముఖ్యమంత్రికి స్వాగతపత్రం సమర్పించారు.

రాష్ట్రంలో కరవు సహాయక కార్యక్రమాల క్రింద ఇంతవరకు పది కోట్ల 40 లక్షలు ఖర్చు పెట్టారని, ఇటీవల శ్రీకాకుళం జిల్లాలో వాటిల్లిన తుపాను వలన బాధితులకు సహాయం క్రింద రెండున్నర కోట్లు కేటాయించబడిందని ముఖ్యమంత్రి అన్నారు.

కరవు సహాయక కార్యక్రమాల క్రింద నెల్లూరు జిల్లాలో రమారమి 23 లక్షలు ఖర్చు అయిందని తెలుసుకొని సంతోషించానని, కరవు సహాయక పథకాల క్రింద మరికొంత సొమ్మును, ముఖ్యంగా అసంపూర్ణంగా అమలుపరచబడిన చిన్నతరహా నీటి పారుదల పథకాల క్రింద ఖర్చుపెట్టవలసిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

రెండు సంవత్సరాల వ్యవధిలో దగర్తి-ముంగమూరు కాలువ పని పూర్తికాగలదన్న నమ్మకాన్ని ఆయన వెలిబుచ్చారు.

గ్రామీణ విద్యుదీకరణానికి సంబంధించి సంతవరకు అగ్రికల్చరల్ రిఫైనాన్స్ కార్పొరేషన్‌ను బాగా ఉపయోగించుకొనమని వ్యవసాయశాఖ శాఖలకు సలహా ఇచ్చారు.

ముఖ్యమంత్రి సోమశిల ప్రాజెక్టు విషయాన్ని కూడా ప్రస్తావించారు.

సోమశిల ప్రాజెక్టు చతుర్థ ప్రణాళికలో చేర్చడం జరిగిందని అంటూ అభివృద్ధి పన్నును ముందుగా వసూలుచేయవలసిందని జిల్లా నాయకులను శ్రీ బ్రహ్మానందరెడ్డి కోరారు.

సాధ్యమైనంత వరకు నెల్లూరు జిల్లాకే ఎక్కువ ఫలితం దక్కేటట్టుగా సోమశిల ప్రాజెక్టును రూపొందించడం జరుగుతుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

మధ్యతరహా, లఘు పరిశ్రమలను నెలకొల్పే విషయం ప్రస్తావిస్తూ, స్థానిక పారిశ్రామికులను ప్రోత్సహించడానికి పథకాలను రూపొందించవలసిందని ఆయన కలెక్టరును ఆదేశించారు.

లఘు పరిశ్రమలపై పెట్టుబడి పెట్టడానికి జిల్లాలో ధనికులు ముందుకు రావాలని, స్థానికంగా లభ్యమయ్యే ముడిసరుకులనే ఉపయోగించుకోవాలని, ఈ విధంగానే విద్యావంతులైన యువకులలో నిరుద్యోగం నిర్మూలించవచ్చునని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

కొత్త జిల్లా ఏర్పాటు

నెల్లూరు, డిసెంబరు 22— ఒంగోలు జిల్లా ఏర్పాటు విషయంలో చేసే నిర్ణయంలో ఎట్టిమార్పువుండదని ముఖ్యమంత్రి ఇటీవల ఇక్కడ అన్నారు.

నెల్లూరు, కర్నూలు జిల్లాలకాని వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిచేసే సదుద్దేశంతోనే నెల్లూరు, కర్నూలు జిల్లాలను విభజించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

మద్రాసు రాష్ట్ర లాటరీలకు స్థానిక సంపద పోతున్న విషయం ఆయన దృష్టికి తేగా, రాష్ట్రంలో ప్రభుత్వ లాటరీలు ప్రారంభించే విషయం ఆలోచించగలమని అన్నారు.

తాడేపల్లిగూడెం : డిసెంబరు 22— అమరజీవి పొట్టి శ్రీరాములు 16 వ వర్ధంతి సందర్భంగా స్థానిక గాంధీ మండపంవద్ద శ్రీరాములు విగ్రహానికి ఖాదీమాల వేసి పుష్పాలను సమర్పించారు. శ్రీమతి మణెమ్మ ఆధ్వర్యాన ఈశ్వరోపాసన జరిగింది. సర్వశ్రీ వ్రతి శేషయ్య, వసల కృష్ణమూర్తి, మారెళ్ళ కామేశ్వరరావు పొట్టి శ్రీరాములు జీవిత విశేషాలు తెలిపారు.

"అఖిలనవసహదేవ"
డా॥ యేడెళ్ళ శ్రీరాములుగారి
అనుభవ పశువైద్య చింతామణి
600 పేజీలు : వెల : రు. 12 లు.
పశువుల పాలిట కల్పవృక్షము.
పశువ్యాధులకు అన్నిరకాల
మందులు మా వద్ద దొరుకును.
కోళ్ళ పరిశ్రమ వెల : రు. 3-00.
క్లోరోఫాస్ పాలఉత్పత్తికి
పౌను వెల : రు. 3-00.
సహదేవ పశువైద్య ఫార్మశి
మాచిపేట, తెనాలి.

రు. 10 నెలసరి వాయిదాలపై
ట్రాన్సిస్టర్ పొందండి

ప్రపంచ ప్రఖ్యాత సూతన జపాన్ మోడల్. అకర్షణీయమైన, శక్తివంతమైన, గ్యారంటీ గల "వరల్డ్ వాయిస్" 3 బ్యాండ్‌ల ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్. ఆశ్చర్యకరమైన నైట్ ల్యాంప్ కూడా కలదు. ప్రతి నగరానికి ప్రతి గ్రామానికి కూడా పంపబడును.
వివరాలకు: ALL WORLD AGENCY KALYANPURA, DELHI-6

వయోజన విద్యా బోధకులకు శిక్షణ

ఎల్. ఎల్. ఎ. ఆధ్వర్యాన బందరులో తరగతులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, డిసెంబరు 22— కృష్ణాజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ ఆధ్వర్యాన ఇక్కడ మొన్న వయోజన విద్యాబోధకుల శిక్షణ తరగతులు శ్రీ నాగులపల్లి సీతారామయ్య అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. శాసన మండలి సభ్యులు శ్రీ కొల్లూరు కోదేశ్వరరావు శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ కార్యదర్శి శ్రీ వేమూలపల్లి చంద్రశేఖరరావు మాట్లాడుతూ, ఈ శిక్షణ కేంద్రాన్ని జయప్రదంగా నడిపి, మంచి ఫలితాలను సాధిస్తే ప్రభుత్వం గ్రాంట్లు కూడా రాగలవని తెలిపారు.

లోకల్ లైబ్రరీ అథారిటీ చైర్మన్ శ్రీ కలపాల సూర్యప్రకాశరావు వయోజన విద్యాబోధకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, బాపూజీ శతజయంత్యుత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం సముచితంగా ఉన్నదన్నారు.

అంగలూరు పంచాయతీ సర్పంచ్ శ్రీ దుగిరాల త్రివిక్రమరావు కూడా సభలో మాట్లాడారు.

ఆకివీడులో దొంగల బెడద

పోలీసులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నట్లు వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఆకివీడు, డిసెంబరు 22—గత నెల రోజులుగా మెయిన్ బజారులో దొంగల బెడద ఎక్కువగా వున్నది. నెల రోజులలో పది దొంగతనాలు జరిగినట్టు, సుమారు ఎనిమిది వేల రూపాయల విలువగల ఆస్తిని దోచుకుపోయినట్టు తెలుస్తున్నది.

ఈ విషయంలో కొందరు షాపు యజమానులు స్థానిక పోలీసు స్టేషనులో రిపోర్టు ఇచ్చినా శ్రద్ధ తీసుకోలేదని తెలుస్తున్నది.

పోలీసువారి నిర్లక్ష్య ప్రవర్తనపట్ల పరోక్షంగా స్థానిక వ్యాపారస్తులు సమావేశమై వివరీతంగా జరుగుతున్న దొంగతనాల గురించి ఉన్నతాధికారులకు తెలియజేయడానికి నిర్ణయించుకొన్నారు. దొంగల బెడద రోజురోజుకు పెరుగుతున్నా పోలీసు శాఖవారు ఏవిధమైన చర్యలు తీసుకొనకపోవడం పట్ల పుర ప్రముఖులు ఆశ్చర్యం వెలిబుచ్చుతున్నారు.



రేపల్లె-నిజాంపట్నం రోడ్డులోని సంగేటిరేవు వంతెన ప్రారంభోత్సవ సందర్భంలో అచ్యుతపురంలో జరిగిన బహిరంగసభలో రాష్ట్ర రహదార్ల శాఖ మాత్యులు శ్రీ జె. వి. నరసింగరావు ప్రసంగిస్తున్న దృశ్యం

బందరు పట్టణ డ్రయినేజి పథకం

చతుర్థ ప్రణాళికలో చేర్చవలెనని ప్రభుత్వానికి మునిసిపాలిటీ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, డిసెంబరు 22—

పట్టణ డ్రయినేజి పథకాన్ని చతుర్థ ప్రణాళికలో చేర్చవలెనని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ పురపాలకసంఘం తీర్మానించి, అందుకై రాయబారానికి ప్రజా ప్రతినిధులతో కమిటీని ఎన్నుకున్నారు.

బందరు భూగర్భ మురుగు పారుదల మొదటి దశ పథకానికి ప్లానులు, అంచనాలు తయారుచేయవలసినదిగా 1956 సెప్టెంబరు 11 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల మేరకు, లోగడ ఆ పనిని చేయడానికి సాంవత్సరిక పోషణకు వరుసగా 22 లక్షల 49 వేలు, 26 వేలకు అంచనాలను తయారుచేసి ప్రస్తుతం ఆ పనిని చేయడానికి 50 లక్షలరూపాయలు పరిశోధనకు 15 వేల రూపాయలు ఖర్చు అవుతాయని ఈ పథకాన్ని అమలుపరచడానికి చతుర్థ ప్రణాళికలో కేటాయింపు లేదని, అందుచేత ఈ పథకం అమలుపరచే ఖర్చును పూర్తిగా పురపాలకసంఘం భరించే విధంగా అంగీకరిస్తూ తీర్మానం ఎంపినచో పరిశోధన, ప్లానులు, అంచనాలు తయారు చేయవచ్చునని ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీరు ఉత్తర్వును పురపాలక సంఘం సభ్యుల సమావేశంలో చర్చించి ఈ పథకాన్ని ప్రభుత్వమే అమలుపరచడానికి చతుర్థ ప్రణాళికలో డబ్బును కేటాయించవలెనని కోరుతూ కౌన్సిల్‌లో తీర్మానించారు.

ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ సన్నాల వేణుగోపాలరావు నాయకత్వాన పార్లమెంటు సభ్యులు కాశీనాథుని పూర్ణచంద్రకాజులును, శ్రీ యార్లగడ్డ అంకినీడుప్రసాద్, శాసనసభ్యులు శ్రీ బూరగడ్డ వీరంజనరావు శ్రీ పెదిశెంగు లక్ష్మణరావు, శాసనమండలిసభ్యులు శ్రీ గుంటూరు బాపనయ్య, శ్రీ కొల్లూరుకోటేశ్వరరావులతో కూడిన రాయబార వర్గాన్ని కౌన్సిల్ సమావేశంలో ఏర్పాటుచేస్తూ తీర్మానించారు.

శివగంగ డ్రయిన్ పూర్తిగా పనిచేయక పోవడంచేత మురుగునీరు పొర్లి చుట్టుప్రక్కల ప్రాంతాలలో ప్రవహిస్తున్నందున ప్రజారోగ్యానికి భంగకరంగా ఉండడంవల్ల ఆ మురుగు కాల్వలను తక్షణమే బాగుచేయవలసినదిగా పబ్లిక్ వర్క్స్ శాఖను కోరుతూ కూడా వీరు తీర్మానించారు.

సేట్‌బ్యాంకి, జిల్లాకోర్టు రోడ్లమధ్య, ఈడేపల్లిరోడ్డు, వలందపాలెంరోడ్డు మధ్య శిథించివారి అగ్రహారాన్ని అనుసరించిన ప్రాంతానికి "వల్లభాయిపటేలు నగర్"గా కౌన్సిల్‌వారు నామకరణం చేశారు.

పట్టాభి మార్కెట్టులో శ్రీ శీలం జగన్నాథరావునాయుడు బ్లాకు అంతస్తుమీద 20 కొట్లను కట్టడానికి 83,500 రూపాయల అంచనాను మంజూరు చేస్తూ, ఆ ఖర్చుకు అప్పు మంజూరు 50 వేల రూపాయలు పోను మిగతా మొత్తాన్ని విద్యుచ్ఛక్తి కాంపెన్సేషన్ నిధులనుంచి భరించడానికి జరిగిన తీర్మానాన్ని ప్రస్తుత షెడ్యూలు రేట్ల ప్రకారం రు. 90 వేలకు సవరించిన అంచనాలను ఆమోదించారు.

కాపిటరీ సిబ్బంది దుస్తులకు పది వేల రూపాయలు మంజూరు చేశారు.

అల్డర్‌మన్ శ్రీ పండల సత్యనారాయణమూర్తినాయుడు ప్రవేశపెట్టిన తీర్మానాలనుసరించి మునిసిపల్ పార్కులకు ఎదురుగా పోస్టల్ బిల్డింగును త్వరితగతిని నిర్మించవలసిని ఆ శాఖాధికారులను కోరారు.

బందరునుంచి విడుమోలు, దోకిపర్రు మీదుగా గుడివాడకు బస్సులను నడిపించవలసిని ఆర్.టి.సి. అధికారులను వీరు కోరారు.

శ్రీ కాకర్లమూడి సత్యనారాయణరావు నాయుడు ప్రవేశపెట్టిన తీర్మానాలనుసరించి పట్టణంలో పేద, మధ్యతరగతి ప్రజలు నివసించే ప్రదేశాలలో 40 బహిరంగ కొళాయిలను నిర్మించడానికి శాపిటరీ ఇంజనీర్ అనుమతిని కోరారు.

ఇనగుదురుపేటలో వున్న ప్రసూతి కేంద్రాన్ని పది పడకలతో, మరొక డాక్టరుతో అభివృద్ధిపరచే పథకాన్ని ఆమోదించారు.

మునిసిపల్ కౌన్సిల్ సమావేశానికి చైర్మన్ శ్రీ సన్నాల వేణుగోపాలరావు అధ్యక్షత వహించారు.

తక్కువ జీతం పనివారి నివాసాలకు 14 వసతి గృహాలను నిర్మించడానికి 67,200 రూపాయల కేటాయింపు మేరకు పది గృహాలను మాత్రమే నిర్మించడం జరిగినది. మిగిలిన ధనం రిఫండు చేయకుండా ఈ పథకం క్రిందనే నివాస భవన నిర్మాణానికి అనుమతిని కోరుతూ తీర్మానించారు.

ఏలూరులో పాత దొంగతనాలు బహిరతం

ఏలూరు, డిసెంబరు 22—కొంతకాలంగా ఇక్కడ పెచ్చుమీరిన దొంగతనాలు ఇప్పుడు ఎస్. వి. శ్రీ కిషన్‌సింగ్ సమర్థవంతమైన చర్యలతో బయటకివస్తున్నట్టు తెలుస్తున్నది.

సుమారు అరునెలల క్రితం, అటు తర్వాత జరిగిన దొంగతనాలకు సంబంధించిన నేరాలను పట్టుకోనినట్టు తెలుస్తున్నది.

శ్రీ కిషన్‌సింగ్ మాట్లాడుతూ కొంతకాలం క్రితం అశోకనగర్‌లో ఏలూరులోనే పదువుకొన్న ఒక పాత విద్యార్థి దాకవక్యంగా, విచిత్రంగా తాళాలుతీసి దొంగతనం చేసిన ఉదంతాన్ని వెల్లడించారు.

రాజోలు కళాశాల విద్యార్థుల ఆదర్శం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజోలు, డిసెంబరు 22. స్థానిక దాక్టరు వి. ఎస్. కృష్ణ నైట్సు, ఆర్ట్సు కాలేజీలని వివిధ అసోసియేషన్లు ఆధ్వర్యాన ఇటీవలవివిధ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాలు ప్రారంభించేముందు కాలేజీక్రిక్కనే వున్న హరిజన పేటలో పూరిండ్లు అంటుకొనగా కాలేజి విద్యార్థులు ఒక్కుమ్మడిగా అక్కడకుచేరి మండలను ఆర్పి, మండలు ఇతర ఇండ్లకు వ్యాపించకుండా నివారించారు.

ఈ సంఘటనపట్ల లెక్చరర్లు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

సినీ థియేటరు ప్రారంభోత్సవం

రాజోలు, డిసెంబరు 22. పంచాయతీ సమితికి చెందిన లక్కవరంలో శ్రీ మంగెన సత్యనారాయణమూర్తి సోదరులు నూతనంగా నిర్మించిన "శ్రీ వేణుగోపాల పిక్చరుప్యాలెస్" కు రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖల మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు.

నవయుగ, శ్రీ పిలింస్ జనరల్ మేనేజరు శ్రీధరజీ ప్రగడ విశ్వనాథశర్మ స్విచ్ ఆన్ చేయడంతో "శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం" రీలును ప్రదర్శించారు. శ్రీ మంగెన వేణుగోపాలం కృతజ్ఞతలను తెలియచేశారు.

'నిరుద్యోగ భయంతో విద్యార్థులలో అశాంతి

బందరు రోటరీ గోష్ఠిలో ప్రముఖుల వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, డిసెంబరు 22—

నిరుద్యోగ సమస్య భీకరాకృతి, పాఠ్య గ్రంథాలు, పాఠ్య ప్రణాళిక, బోధనలోని లోటుపాట్లు మొదలయిన సమస్యలే విద్యార్థులలో అశాంతికి మూలకారణాలని మొన్న ఇక్కడ జరిగిన గోష్ఠిలో పలువురు వక్తలు అభిభాషించారు.

ప్రస్తుత విద్యావిధానం చాలా అస్తవ్యస్తంగా వున్నదని, నైతికంగా దిగజారిపోతున్న పరిస్థితిని మార్చుచేసి, దేశాభివృద్ధికి పాటుపడే నిమిత్తం అభ్యుదయ భావాలుగల మేధావుల అవసరం ఎంతగానో కలదని స్థానిక రోటరీ క్లబ్బు ఆధ్వర్యాన మొన్న టౌన్‌హాల్‌లో విద్యార్థులలో అశాంతి అనే విషయం గురించి జరిగిన గోష్ఠిలో స్థానిక హిందు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి. శివరామం చెప్పారు.

నిరుద్యోగ సమస్య భీకరాకృతి విద్యార్థులను ఎక్కువగా భయపెడుతూ వున్నదని, అయితే ప్రభుత్వం ఈ సమస్యను, పెడుగుతున్న ధరలను అదుపులో పెట్టలేక పోతున్నదని, పాఠ్యగ్రంథాలు, పాఠ్య ప్రణాళిక, బోధనలోని లోటుపాట్లు మొదలయినవి విద్యార్థులలో అశాంతికి మూల కారణాలని ఆయన వివరించారు.

ఆంధ్ర జాతీయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ భాగవతుల సుబ్రహ్మణ్యరావు ప్రసంగిస్తూ, విద్యార్థులలో నైతిక పరివర్తనం తీసుకొనిరావాలని, తక్కువ విద్యా ప్రమాణాలు గల విద్యార్థులను ప్రత్యేక గ్రూపుగా చేసి వారు తగు స్థాయికి చేరుకొనేవరకు విద్యాబోధన చేయాలని, కళాశాలల క్రమశిక్షణను తగు శ్రద్ధతో గమనించడానికి తల్లిదండ్రుల సంఘాలు ఏర్పడాలని సూచించారు.

రోటరీ క్లబ్బు అధ్యక్షులు డాక్టరు తుర్లపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు ఉపన్యసిస్తూ, రాజకీయవేత్తలు ఈ సమస్యా పరిష్కారాన్ని విద్యానిపుణులకు వదలివేయాలని విజ్ఞప్తిచేశారు.

నోబుల్ హయ్యర్ సెకండరీ స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ చోడవరపు బిందుమాధవరావు, నోబుల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఎఫ్. త్యాగరాజు, హిందుకాలేజి లెక్చరరు శ్రీ ఆర్. టి. ఎస్. ఎస్. వాసుదేవశర్మ ప్రభృతులు కూడా గోష్ఠిలో పాల్గొని విద్యా విధానానికి సంబంధించిన పెక్కు విషయాలను వివరించారు.

హైదరాబాద్‌లో అయిదుగురు అరెస్టు

చార్మినార్‌వద్ద అల్లరుల సందర్భంలో

హైదరాబాద్, డిసెంబరు 22— చార్మినార్ ప్రాంతంలోని ఒకవిగ్రహంపై మొన్న అల్లరిమూక రాళ్ళు, చెప్పులు విసరిన సందర్భంలో విన్న అర్థరాత్రి ఇక్కడ ఒకమాజీ మునిసిపల్ కౌన్సిలరుతో సహా అయిదుగురిని నిర్బంధంలోకి తీసుకొన్నారు.

రాళ్ళు విసరిన ప్రమాదంలో దెబ్బతిన్న వృద్ధురాలు క్రమంగా కోలుకుంటున్నదని, ఆమెను ఆస్పత్రిలో చేర్చారని తెలుస్తున్నది.

శాంతి భద్రతల పరిరక్షణకు విస్తృతంగా గట్టి చర్యలు గైకొన్నారు.

సూర్యాపేటలో వసతిగృహ విద్యార్థుల నిరాహార దీక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సూర్యాపేట, డిసెంబర్ 22—ఇక్కడ ప్రభుత్వ సమాజ సంక్షేమ వసతిగృహాలకు చెందిన 360 మంది బాలబాలికలు వసతి గృహాలకు గ్రాంట్లు పెంచవలసినదని, తగు సౌకర్యాలు కలిగించాలని, విద్యార్థి వేతనాలలో కోత లేకుండా పూర్తిగా ఇవ్వాలనికోరుతూ నిన్నతహశీల్దారు కార్యాలయం ఎదుట 24 గంటలపాటు నిరాహార దీక్ష జరిపి తహశీల్దారు శ్రీ రఫద్‌ఖాన్‌కు వినతి పత్రం సమర్పించారు.

తెనాలిలో చెడుగుడు పోటీలు

తెనాలి, డిసెంబరు 22—వచ్చేనెల పది నుంచి 17 వ తేదీవరకు ఇక్కడ అఖిల భారత చెడుగుడు పోటీలు జరుగుతాయి. పాల్గొనదలచినవారు వచ్చేనెల ఒకటవ తేదీలోగా తెలియచేయవలసి వున్నది. ఆ మరునాడే డ్రా. పొడుగు పూళ్ళనుంచివచ్చేవారికి భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తాడు. వివరాలకు శ్రీ టి. అవధాని, రామలింగేశ్వరపేట, తెనాలి చిరునామా నుంచి పొందవచ్చు.

చీరాల, డిసెంబరు 22— ప్రపంచ శాల్వేషన్ ఆర్మీ అధినేత జనరల్ ఫ్రెడరిక్ కోట్సు, జనరల్ హుల్, జనరల్ హిడ్స్‌లో కలసి ఇక్కడకు సమీపంలో వున్న స్టూవర్టుపురం సెటిల్‌మెంటులో శాల్వేషన్ ఆర్మీ ఆధీనంలో వున్న హైస్కూలును సందర్శించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు ఆంధ్ర, మద్రాసు రీజియన్ కమాండరు శ్రీ జ్ఞానశీలన్ అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీ జె. డి. మాథ్యూ స్వాగత పత్రం సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, పరిశ్రమల కార్పొరేషన్(లి),
ట్రూప్ బజారు, హైదరాబాదు.

హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, పరిశ్రమల కార్పొరేషను (లి). 14 మొదలు 20 అశ్వశక్తి, 25 మొదలు 35 అ.శ., 50 అ.శ. కలిగినవిదేశ ట్రాక్టర్లను తెప్పించుటనే అవకాశాలున్నాయి. ఈ ట్రాక్టర్లను వ్యవసాయదారుకు మాత్రమే యిస్తారు. వీటిని కొనదలచినవారు "ఆంధ్రప్రదేశ్ స్టేట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్" పేరిట, క్రాసుచేసిన డిమాండ్ డ్రాఫ్టులేక బ్యాంక్ డ్రాఫ్టును రు. 100 లకు పంపించి కార్పొరేషను వద్ద తమ పేర్లు రిజిస్టరు చేసుకోవాలి. దరఖాస్తులలో దిగువ పేర్కొన్న వివరాలను పేర్కొనాలి :—
1. దరఖాస్తుదారు చిరునామా;
2. దరఖాస్తుదారుకు చెందిన భూమి వివరాలు, జిల్లా, తాలూకా, గ్రామం లేక గ్రామాలు, ఎకరాలు;
3. గత అయిదు సంవత్సరాలకాలంలో కొనుగోలుచేసిన ట్రాక్టరు లేక ట్రాక్టర్ల వివరాలు, ప్రస్తుతం దరఖాస్తుదారువద్ద గల ట్రాక్టరు వివరాలు.
4. (ఎ) కొనుగోలు చేయదలచిన ట్రాక్టరు అశ్వశక్తి.
(బి) ట్రాక్టరులోపాటుగా అవసరమైన పనిముట్లు, క్రెయిలర్లు;
5. దరఖాస్తుదారు, ట్రాక్టరును పూర్తిగా పైకం చెల్లించి కొనుగోలు చేస్తాడా లేక భూమి తనఖా బ్యాంకు, షెడ్యూలు బ్యాంకు నుంచి తీసుకున్న ఋణంతో కొనుగోలు చేస్తాడా లేక యీ కార్పొరేషనులో లేదా మరేదైన సంస్థలో చేసుకున్న అద్దె కొనుగోలు ఏర్పాటు క్రింద తీసుకుంటాడా.

(సం) బి.ఎస్. రామన్, మేనేజింగ్ డైరెక్టరు.

జిల్లా సంఘాలుగా రాష్ట్ర ఖాదీ గ్రామోద్యోగ మండలి వికేంద్రీకరణ

—శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రకటన

కాకినాడ, డిసెంబరు 22—

ఖాదీ గ్రామోద్యోగ మండలి కార్యక్రమాలను, జిల్లా కార్మిక సంస్థలుగా రూపొందించడానికి వికేంద్రీకరణం జరుగుతుందని రాష్ట్ర ఖాదీ గ్రామోద్యోగ మండలి చైర్మన్ శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఇటీవల ఇక్కడ సూర్యకళా మందిరంలో చెప్పారు.

ఖాదీ ఉద్యమ సందేశం సులభసరళ వ్యాపింపజేయడానికి, పరిశ్రమను స్థిరీకరించేందుకు ఇట్టి నిర్ణయం గైకొనడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

మండలికి చెల్లింపులు, జిల్లా సంస్థలకు ఆదాయాలు చెందుతాయని, ఖాదీ కమిషన్ నుంచి లభించే గ్రాంటులు నుంచి సంస్థలకు గ్రామోద్యోగమండలి పెట్టుబడులు పెడుతుందని ఆయన వివరించారు.

శ్రీయుతులు కె. జనార్దనరావు, వై. సూర్యనారాయణమూర్తిగారలు కూడా ప్రసంగించారు.

ఆంధ్ర యూనివర్సిటీ లెక్చరర్ శ్రీ బి. వి. పాట్రుడు మాట్లాడుతూ ప్రభుత్వోద్యోగులందరు నిర్బంధంగా ఖాదీ ధరించాలని శాసనం చేయాలని, ఖాది వ్యక్తికి మంత్రులు పూసుకోవాలని సూచించారు.

శ్రీయుతులు కె. ప్రభాకరరావు, జి. నరసింహమూర్తి, పి. వెంకటరమణమూర్తి, ఎమ్. సూర్యారావు, ఎస్. రాధ పి. తమ్మేశ్వరరావు, మున్నగువారు మాట్లాడారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి సమాధానం చెబుతూ ఖాదీ ఉత్పత్తులలో క్రొత్త రకాలను సరికొత్త డిజైనులను రూపొందించవలసిందని ఇదివరకే కేంద్రానికి సూచించినట్టు చెప్పారు.

ఇంతకు ముందువరకు ప్రభుత్వం తన అవసరాలకు నగదువరకు ఖాదీనే ఉపయోగించేదని, అయితే ప్రభుత్వం తన అవసరాలలో 80 శాతం చేనేత మగ్గాల నుంచే తీసుకొనవలసిందని ఉత్తర్వులు జారీచేసినట్టు శ్రీ శ్రీరామమూర్తి పేర్కొన్నారు.

శాల్వేషన్ ఆర్మీ జనరల్‌కు బాపట్లలో పౌరసన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, డిసెంబరు 22—శాల్వేషన్ ఆర్మీ అంతర్జాతీయ నాయకుడు జనరల్ ఫ్రెడరిక్ కోట్సుకు ఇటీవల ఇక్కడ పౌరసన్మానం లభించినది.

సభకు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ యడవల్లిసూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

సన్మాన పత్రానికి జవాబుగా జనరల్ కోట్సు ప్రసంగిస్తూ, హిందూదేశంలో పతప్రవృత్తి అధికంగా ప్రబలి వున్నదన్నారు. మహాత్మాగాంధి మానవ సేవను ఆయన కొనియాడారు.

శ్రీమతి కె. కమలాదేవి వందన సమర్పణ చేశారు.

శిక్షణ కేంద్రం

చీరాల, డిసెంబరు 22—కేంద్ర చేతికళల బోర్డు ఆధ్వర్యాన ఇక్కడఆనియారూమాల్ వీవర్స్ కోఆపరేటివ్ ప్రొడక్షన్, సేల్స్ సొసైటీ ఆవరణంలో ఆనియారూమాళ్ళ నేత పరిశ్రమలో ఉపయోగించే పైకళకు ఒంగోలు సబ్ కలెక్టరు శ్రీ యు.వి. రామచంద్రరావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

సభలో గుంటూరు జిల్లా పరిశ్రమలశాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ ఎం. రాధాకృష్ణమూర్తి, కేంద్ర చేతికళల బోర్డు ఫీల్డు ఆఫీసరు శ్రీ వి. అస్. దేవనాథన్ పై, పైకళను వివరించారు.

సొసైటీ అధ్యక్షులు శ్రీ పువ్వాడా రెడ్డియ్య వందన సమర్పణం కావించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)
నాగార్జునసాగరు ప్రాజెక్టు — పుడికాలువ

టెండరు నోటీసు

నెం. 5/68—69 తేదీల వాయిదా.

టెండరు నోటీసు నెం. 5/68-69 ద్వారా దిగువ పనుల నిమిత్తం కోరబడిన టెండరు స్వీకరణ గడువును ఆయా పనులకెదురుగా సూచించిన తేదీలలో, సాయంత్రం 4 గం॥ వరకు వాయిదా వేయడమైనది. అదే రోజున సాయంత్రము 4 గం॥ 30 వి.లకు టెండర్లు తెరవబడును.

పనుల నెం.	పని పేరు	టెండరు ఫారముల దరఖాస్తులు చేరవలసిన తేదీ	టెండరు షెడ్యూలు సరవరాచేయ బడు తేదీ	టెండర్ల స్వీకరణ గడువు
1	2	3	4	5
1,	నాగార్జునసాగరు కుడికాలువ మై 57/0000 నుండి మై. 57.4.186 వరకు త్రవ్వుట (మిగిలిన పని)	24-12-68	26-12-68	31-12-68
2.	నాగార్జునసాగరు కుడికాలువ మై.62.5.541 వద్ద సూపరుపాసేజి కట్టుట	24-12-68	26-12-68	31-12-68
3.	నాగార్జునసాగరు కుడికాలువ మై.63.6.568 వద్ద డిటస్ పైపు అండరు బన్నులు కట్టుట	24-12-68	26-12-68	31-12-68
4.	నాగార్జునసాగరు కుడికాలువ మై.60.1.692 వద్ద సూపరుపాసేజి కట్టుట	24-12-68	26-12-68	31-12-68
5.	నాగార్జునసాగరు కుడికాలువ మై.62.2.460 వద్ద 'L'-క్లాసు బ్రిడ్జి కట్టుట	24-12-68	26-12-68	31-12-68
6	నాగార్జునసాగరు కుడికాలువ మై.80.7.364 నుండి మై.81.7.364 వరకు త్రవ్వుట	15-1-69	16-1-69	22-1-69
7.	నాగార్జునసాగరు కుడికాలువ మై.83.7.347 నుండి మై.84.6.147 వరకు త్రవ్వుట	15-1-69	16-1-69	22-1-69
8.	నాగార్జునసాగరు కుడికాలువ మై. 115/0 నుండి 115/4 వరకు త్రవ్వుట	15-1-69	16-1-69	22-1-69
9.	నాగార్జునసాగరు కుడికాలువ మై. 115/4 నుండి మై. 116/0 వరకు త్రవ్వుట	15-1-69	16-1-69	22-1-69
10.	నాగార్జునసాగరు కుడికాలువ మై. 116/0 నుండి మై. 116/4 వరకు త్రవ్వుట	15-1-69	16-1-69	22-1-69
11.	నాగార్జునసాగరు కుడికాలువ మై. 116.4.

కమర్షియల్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్లకు గుర్తింపు

నెల్లూరు సభలో విద్యాశాఖ మంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) నెల్లూరు, డిసెంబరు 22—

రాష్ట్రంలో వున్న అన్ని టెక్నికల్ కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్‌లను ప్రభుత్వం గుర్తించాలని సంస్థల అధిపతులను పరీక్షల ఎగ్జామినేషకులుగా నియమించాలని తమకు ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వ కాంట్రాక్టు ఖరీదుల క్రింద ఇంగ్లీషు తెలుగు టైపు రైటర్లను సప్లయి చేయాలని రాష్ట్ర టెక్నికల్ కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్ల సంఘం వారు రాష్ట్ర విద్యా మంత్రిని ఇటీవల ఇక్కడ జరిగిన సంఘం తొమ్మిదవ సమావేశంలో కోరారు.

సంఘం వారు సమర్పించిన వినతి పత్రానికి విద్యామంత్రి సమాధానం చెబుతూ తెలుగు టైపు రైటర్లకు సంబంధించినంత వరకు హైకోర్టు ఇంతవరకు ఆ అంశాన్ని పరిష్కరించలేదని, కొద్ది నెలలోగా ఇన్‌స్టిట్యూట్లకు టైపు రైటర్లను సప్లయి చేసే విషయంపై పరిశీలన జరుగుతుందని భావిస్తున్నట్టు అన్నారు.

తెలుగు షార్టుహాండు పుస్తకాలను రూపొందించే విషయంలో తగిన చర్యలు గైకొనబడగలవని ఆయన హామీ ఇచ్చారు.

వినతి పత్రాన్ని పరిశీలించి సముచితమైన విజ్ఞప్తులను సాధ్యమైనంతవరకు అంగీకరించ వలసిందని విద్యా మంత్రి శ్రీ నరసింహారావు సాంకేతిక విద్యా శాఖ డైరెక్టరు శ్రీ టి. ఆర్. దాస్‌ను ఆదేశించారు.

ఇక్కడ ప్రారంభమైన ఈ సమావేశాన్ని విద్యా మంత్రి శ్రీ నరసింహారావు ప్రారంభించారు.

శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ మామిడిపూడి ఆనందం అధ్యక్షత వహించారు.

ఫోటోలో నెగ్గిన వారికి శ్రీ టి. ఆర్. దాస్ బహుమతులను పంచిపెట్టారు.

సమావేశానికి హాజరైన సదస్యులను ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. రామారావు ఆహ్వానిస్తూ, కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్లకు సముచితమైన అప్పులు, గుర్తింపు ఇవ్వాలని కోరారు.

సంఘం తరపున వినతి పత్రం సమర్పించగా, విద్యా మంత్రి శ్రీ నరసింహారావు టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టరును ఆ వినతి పత్రంలోని అంశాలను పరిశీలించ వలసిందని సూచించగా శ్రీ టి. ఆర్. దాస్ తమ ప్రసంగంలో ఇలా అన్నారు:

"ఇన్నత అధికార వర్గాల మంజూరు లభించవలసిన ఆర్థిక సహాయం, టైపు రైటర్ల సప్లయి వంటి విషయాలు మినహా, వినతిపత్రంలోని అన్ని అంశాలను అన్నిటికి మంజూరు ఇస్తున్నట్టు ప్రకటించారు.

కమర్షియల్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ల పట్ల సాంకేతికవిద్యాశాఖ డైరెక్టర్ చూపించిన అభిమానానికి సదస్సులందరు హర్షం, కృతజ్ఞత ప్రకటించారు.

టైపు రైటింగ్, షార్టుహాండులలో పరీక్షలు నిర్వహిస్తూ, గెలుపొందినవారికి బహుమతులను ఇస్తున్న సంఘం కృషిని శ్రీ మామిడిపూడి ఆనందం అభినందించారు.

ప్రభుత్వ సాంకేతిక పరీక్షలతోపాటు అసోసియేషన్ పరీక్షలను కూడా నిర్వహించ వలసిందని శ్రీ ఆనందం ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ ఎ. మాధవరావు కూడా ప్రసంగించారు.

సంఘం సాధారణ సమావేశం ఆమోదించిన కొన్ని తీర్మానాలను సంఘం అధ్యక్షులు శ్రీ జి. వి. రాఘవాచార్యులు తెలియజేశారు.

కార్యనిర్వాహకవర్గ సభ్యుల పేర్లను ఆయన ప్రకటించారు.

శ్రీయుతులు శ్రీ జి.వి. రాఘవాచార్యులు, ఇ. సూర్యనారాయణ, రామేశ్వరరావు, కె ఎస్. మూర్తి. ఎ. యల్. నరసింహం, మహేంద్రకుమార్, టి. జి. కృష్ణమూర్తి కె. వెంకటేశ్వర్లు, కె. ఆంజనేయులు, సిహెచ్. ఆంజనేయులు, పి. ఎస్. శాస్త్రి, బి. మోహన్‌సింగ్, బి. వి. రమణయ్య, కె.ఎస్. రామానుజం టి. కోటిసూర్యం ఎం. సోమయాజులు, పూర్ణచంద్రరావు, వి. హనుమంతరావు గారలు సంఘంలో వున్నారు.

ఆహ్వానసంఘం కార్యదర్శి శ్రీ జి. కృష్ణయ్య వందన సమర్పణ చేశారు. జనగణమనతో సభ ముగిసింది.

ఉపాధ్యాయులకు హితవు

"నేను లేకపోతే తరువాత ప్రళయమే" అన్న వైఖరిని ఉపాధ్యాయుల సంఘాలు ప్రదర్శిస్తున్నందుకు విద్యామంత్రి విమర్శిస్తూ అటువంటి ధోరణి చాలా అసంతృప్తి అందోళన కలిగిస్తున్నదని ఇటీవల నెల్లూరుజిల్లా సెకండరి హెడ్మాస్టర్లు సమర్పించిన వినతిపత్రానికి సమాధానంగా అన్నారు.

తమ పరిస్థితిని అసహజంగా ఊహించుకొనవలదని, విద్యారంగంలో తమకు గల బాధ్యతను పాత్రతను అర్థం చేసుకొనాలని, అందరి ఉత్తమ లక్ష్యం ఉత్తమ విద్యార్థి కనుక అటువంటి వారిని సత్సంప్రదాయాలతో పెంపొందించుతూ విద్యా మంత్రి హితవు చెప్పారు.

సర్వీసు పొడిగింపు

రిటైర్‌మెంటు తరువాత ఇంకా సంవత్సరం పైబడిన కొలువు యథార్థ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొన్నటది కాదని రాష్ట్రంలో విద్యోగ సమస్య దృష్టిలో ఉపాధ్యాయ సర్వీసు పొడిగించడం సాధ్యం కాదని శ్రీ నరసింహారావు తెలియజేశారు.

ఉపాధ్యాయుల వయోపరిమితి సమస్యను ఇక శాశ్వతంగా లేవనెత్తకుండా చేయదలచినట్టు ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన దానితో తృప్తిపడాలని ఆయన ఉపాధ్యాయులకు సలహా ఇచ్చారు.

అయితే "లాంగ్వేజ్ పండిట్స్" విషయంలో మాత్రం సర్వీసును 60 వరకు పొడిగించడం, వారి వేతనాలను పునఃపరిశీలించగలమని విద్యా మంత్రి హామీ ఇచ్చారు.

ఇక ఉపాధ్యాయులలో రిట్రెంచ్‌మెంటు వుండదని ఆయన హామీ ఇచ్చారు.

యావద్భారత దేశంలో ఒక్క ఆంధ్ర ప్రదేశ్‌లోనే ప్రాథమిక విద్య ఎదుగుబొదుగు లేకుండావుందని, దీనిపై అనవసర దుబారా చాలా అవుతున్నదని శ్రీ నరసింహారావు విమర్శిస్తూ ఇటువంటి విచారకరమైన పరిస్థితులకు టీచర్లు బాధ్యులని, ప్రాథమిక పాఠశాలలో ఏ ఉపాధ్యాయుడు హాజరు పెంచడానికి ప్రయత్నించడంలేదనివిమర్శించారు.

విద్యార్థులకు ఉపాధ్యాయులకు ప్రస్తుతం వున్న నిష్పత్తిని మార్చడానికి తనకు అనుకూలత లేదని విద్యామంత్రి విమర్శించారు.

ప్రాథమిక విద్యా విధానాన్ని పూర్తిగా నూతన పద్ధతులకు మలచడం అత్యవసరమని, ప్రాథమిక విద్యలోని అయిదవ తరగతిని సెకండరి విద్యతో చేర్చడానికి ఆయన అంగీకరించారు.

తోటల శ్రీ ఎస్. చంద్రశేఖర రెడ్డి సభికులకు, మంత్రికి స్వాగతం చెప్పారు.

ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులైన సెకండరి పాఠశాలల విద్యార్థులకు బహుమతి ప్రదానం జరిగింది.



కొచ్చిన్‌లో యూదు ప్రార్థనాలయం చతుర్శతాబ్ద్యుత్సవాలకు ప్రధాని ఇందిరా గాంధి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

బలమైన ప్రజాస్వామ్య కార్మిక ఉద్యమం ఆవశ్యకత

హైదరాబాద్‌లో కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ హాథీ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 22—

అన్ని పరిశ్రమలకు, సంస్థలకు సంబంధించి "బలమైన, ఆరోగ్యకరమైన, ప్రజాస్వామిక" ట్రేడ్ యూనియన్ ఉద్యమం ఆవశ్యకతను గురించి కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ జైరుకాల్ హాథీ నిన్న ఇక్కడ వక్కాణించారు.

ఇంతవరకు కార్మికులు సమీకరించబడని వ్యవసాయ, తదితర రంగాలలో కూడా ఈ ఉద్యమాన్ని విస్తరించాలన్నారు.

అష్టమ విద్యాధికారుల శిక్షణా తరగతులకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. కార్మికోద్యమం తనకుతానుగా కార్మిక విద్యా పథకాన్ని, పెద్దఎత్తున శిక్షణా కార్యక్రమాలను నిర్వహించే బాధ్యత తీసుకునే రోజుకోసం తాను ఎదురు చూస్తున్నానని ఆయన చెప్పారు.

ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం, కార్మిక సంఘాలు నామినేటు చేసిన 103 మందికి ఏడు శిక్షణా తరగతులను నిర్వహించినట్టు మంత్రి చెప్పారు.

విద్యా పథకాన్ని వాస్తవమైన స్వతంత్ర కార్మిక విద్యా ఉద్యమంగా చేయడానికి ప్రభుత్వం ఈ కృషి జరిపినట్టు ఆయన చెప్పారు. ఈ ఉద్యమానికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలోని యజమానులు మరింత మద్దతు యివ్వాలని ఆయన కోరారు. శిక్షణ తరగతులకు ఎక్కువమంది కార్మికులను పంపించాలని. కార్మికోపాధ్యాయులుగా కార్మికనాయకులు తయారుకావాలని కూడా మంత్రి చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం యింతవరకు 4531 సంస్థలలోని అరువైవేల లక్షలమంది కార్మికులకు, వద్దాదాదు వేల మంది కార్మికోపాధ్యాయులకు శిక్షణ ఇచ్చినట్టు శ్రీ హాథీ తెలియజేశారు.

పరిశ్రమ స్థాయిలో యజమానులతో చర్చించడానికి, సంభాషణలు జరపడానికి, ఉమ్మడిగా తమ కోర్కెలను సాధించగల శక్తిని కార్మిక సంఘాలు కలిగి వుండాలని ఆయన కోరారు. గాంధీజీ బోధించిన కార్మికోద్యమ సిద్ధాంతాన్ని కార్మిక సంఘాలు దృష్టిలో వుంచుకోవాలని కూడా ఆయన చెప్పారు. కార్మికుల కోర్కెలు న్యాయమైనవైనప్పుడు. ఆశించిన ఫలితాలు అహింసా పద్ధతిద్వారా లభించవక పోవడానికి కారణం లేదన్నారు. దేశంలోని కార్మికుల ధోరణి అటువంటి పద్ధతిలో వుండాలన్నారు.

ఉత్పత్తి ఉద్యమం కార్యక్రమంలో కార్మికులు చురుకుగా పాల్గొనాలని, నాణ్యం పెంపుదలకు, ఖర్చుల తగ్గింపుకు కృషి చేయాలని మంత్రి చెప్పారు.

వేతనాలు, ఉద్యోగ షరతులు, కార్మికులకు సంబంధించిన, ఇతర ఆర్థిక విషయాలకు సంబంధించిన సలహా మండలులలో, సంప్రతింపుల మండలులలో సమానహోదాతో పాల్గొనేటట్టు కార్మిక సంఘాలు వుండాలని కూడా శ్రీ హాథీ చెప్పారు.

సమావేశానికి రాష్ట్ర గవర్నరు శ్రీ ఖంటూ భాయ్ దేశాయ్ అధ్యక్షత వహించారు.

అధ్యాపక సమస్యలు

వాపోవడంకన్న బాధ్యతలు గుర్తెరగాలని

అమలాపురం సభలో విద్యామంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) అమలాపురం, డిసెంబరు 22—

కళాశాల అధ్యాపకులకు మేలు చేయడంలో ఇతర రాష్ట్రాలకన్న మిన్నగా మన రాష్ట్రమే చేసిందన్న సంగతి అధ్యాపకులు గుర్తుంచుకొనాలని; సాధక బాధకాల పట్టీ వల్లింపులకన్న విద్యా విషయకమైన చర్చలు బాగా జరుగగలవన్న ఆశాభావాన్ని రాష్ట్ర విద్యా మంత్రి ఇటీవల ఇక్కడ జరిగిన అనుబంధ కళాశాల అధ్యాపకుల సదస్సులో అన్నారు

మొన్న ఇక్కడ అనుబంధ కళాశాలల అధ్యాపకుల 17 వ వార్షిక సభను విద్యా మంత్రి ప్రారంభించారు

విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ వి. ప్రతాప రెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

స్థానిక కళాశాల ఆవరణలో జరిగిన ఈ సభకు ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంతంలోని అనుబంధ కళాశాలల ప్రతినిధులు అయిదు వందల మంది హాజరైనారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ జి. పి. రామేశన్ సదస్యులను ఆహ్వానించారు.

శ్రీ పి. ఎస్. ఎస్. శర్మ పద్యాలు చదివారు.

అధ్యాపక సంఘం అధ్యక్షులు ప్రసంగిస్తూ విద్యలో ప్రమాణాలు ఎందుకు దిగజారిపోయాయో ఆ దేవుడికే తెలియాలని, పరిస్థితులు మారక తప్పదని అధ్యాపకులు తమ బాధ్యతలను గుర్తించాలని అన్నారు.

అధ్యాపక సంఘం కార్యదర్శి శ్రీ మాణిక్యాలరావు మంత్రికి బహుమతిని ఇచ్చారు.

సభను రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వారంభించారు.

అసలు బాధలను వల్లించే ధోరణికి ఆయన ఓచారం వ్యక్తపరచారు.

సాధక బాధకాలపట్టీ వల్లింపులకన్న విద్యావిషయకమైన చర్చలు జరుగగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

కాల పరిస్థితులను అర్థం చేసుకొంటూ విద్యా సమస్యలపై ఆలోచించాలని శ్రీ నరసింహారావు ఉద్బోధించారు.

అధ్యాపక సంఘం పూర్వ అధ్యక్షులు శాసన మండలి సభ్యులు శ్రీ డి. సుబ్రహ్మణ్యం చేసిన విశిష్ట సేవలను కొనియాడుతూ నూతన వస్త్రాలతో సన్మానించారు

విద్యా శాఖ డైరెక్టర్ శ్రీ ప్రతాపరెడ్డి ప్రసంగిస్తూ అనసూయ తప్పక అధ్యాపక సమస్యలను సానుభూతిపూర్వక వైఖరి లభిస్తుందని అన్నారు.

శ్రీ వై. వి. కృష్ణారావు వందన సమర్పణ చేశారు

అంతర్జాతీయ అవగాహనలో విద్యార్థుల బాధ్యత

శ్రీ కొండా లక్ష్మణ్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 22— జాతీయ అంతర్జాతీయ అవగాహనలను పెంపొందించేందుకు, దేశంలో నుంచి కాని లేక విదేశాలనుంచికాని వచ్చే యువజనులకు వసతులు కల్పించడానికి గాను యువజన వసతి గృహాలు నిర్మించడానికి యువకులు ముందుకు రావాలని, రాష్ట్ర జనసంబంధశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నిన్న ఇక్కడ అన్నారు.

ఆయన నిన్న ఉదయం ఇక్కడ జూబ్లీ హాలులో "యువకులు-అంతర్జాతీయ అవగాహన" సభను ప్రారంభించారు ఈ సభను హైదరాబాద్ రోటరీ క్లబ్ ఏర్పరచింది.

రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ సంజయ దేశ్‌పాండే అధ్యక్షత వహించారు.

అంతర్జాతీయ అవగాహన సాధించడానికి ముందు యువకులు తమను తాము బాగా అర్థంచేసుకొనాలని శ్రీ కొండా లక్ష్మణ్ సూచించారు.

యువకులు, ముఖ్యంగా రోటేరియన్లు నిర్మాణాత్మక కార్యక్రమాలకు ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు.

పరీక్షలలో ఫలితాలు చాలా తక్కువ శాతం రావడంపై ఆయన విచారాన్ని వెలిబుచ్చుతూ, అవసరమైన విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించవలసిందని శ్రీ కొండా లక్ష్మణ్ రోటరీ సభ్యులకు సలహా ఇచ్చారు.

పోలీసు అధికారుల బాధ్యతారహిత ధోరణి

కడప జిల్లా సెషన్స్ న్యాయమూర్తి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, డిసెంబరు 22— ముద్దాయి ఉపయోగించిన ఆయుధం, చేసిన గాయాలు, దాడికి గురిఅయిన శరీరభాగాలు, అసలు దాడి పెనుకవున్న ఉద్దేశ్యాలు వంటి సమంజసమైన అంశాలను దృష్టిలో వుంచుకొనకుండా, కడప జిల్లాపోలీసులకు భారత శిక్షాస్మృతి 307 వ సూత్రం క్రింద కేసులు బనాయించే ధోరణి అనివార్యంగా వున్నట్టు వ్యాఖ్యానించడం తనకు తప్పనిసరి అవుతున్నదని కడపజిల్లా రెండవ అదనపు సెషన్స్ న్యాయమూర్తి శ్రీ జి. రామలింగరాజు, ప్రొద్దుటూరు హత్యకేసులో ఇటీవల తీర్పునిస్తూ అన్నారు.

ఆయన తనవ్యాఖ్యానాన్ని కొనసాగిస్తూ, పోలీసు అధికారుల వైఖరి వలన, కేవలం ఉద్దేశపూర్వకంగా కాకపోయినా బాధ్యతారహితంగా, 307 వ సూత్రంక్రింద పోలీసు అధికారులు కేసులు బనాయించడం వలన సెషన్స్ న్యాయమూర్తికి అమూల్యమైన కాలం వృధాకావడమేకాక సెషన్స్ న్యాయ విచారణ వలన నేరారోపణ పొందిన వారికి బాధలు కలుగుతున్నాయని ఆయనఅన్నారు.

కొంతమంది ప్రత్యేక అధికారులు ఈ అంశాన్ని పరిశీలించి జిల్లా సబార్డినేట్ పోలీసు అధికారులకు తగిన సూచనలీయగలరన్న విశ్వాసాన్ని న్యాయమూర్తి వెలిబుచ్చారు.

వినోదపు పన్ను బిల్లు

ముఖ్యమంత్రికి శ్రీ కామరాజు విజ్ఞప్తి పత్రం సమర్పణ

విజయవాడ, డిసెంబరు 22 — నిన్న ఆంధ్ర థియేటర్స్ చేంబర్ అధ్యక్షులు శ్రీ జి. కామరాజు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని ఇక్కడ కలుసుకొని ఇటీవల రాష్ట్ర శాసనసభలో తీర్మానించిన వినోదపు పన్ను చట్టపు సవరణల వల్ల సినిమా ఎగ్జిబిటర్లకు కలిగే ఇబ్బందులను వివరిస్తూ ఒక మెమొరాండాన్ని సమర్పించారు. సినిమా యజమానులు, వారి ఉద్యోగులు, వారి వారి కుటుంబాలు వినోదపు పన్ను కట్టనవసరం లేకుండా ఫ్రీ పాస్‌లమీద ప్రదర్శన చూడడానికి ఏ విధమైన విరోధములేకుండా చూడగలమని ముఖ్యమంత్రి అన్నారు. ఇబ్బందు చేసిన సవరణలు అటు ప్రభుత్వానికి కాకుండా ఇటు సినిమా ఎగ్జిబిటర్లు కూడా ఉచిత ప్రవేశాలను అవధాపిక సహాయకారిగా వుండేవిధంగా నిర్దేశించబడినవని ముఖ్యమంత్రి వెల్లడించారు.

కార్మిక సమస్యల పరిష్కారం

త్రైపాక్షిక సంఘాలద్వారా మాత్రమే సాధ్యమని శ్రీ వి. వి. గిరి వివరణ

కాన్పూర్, డిసెంబర్ 22 — దేశంలో కార్మిక సమస్యల పరిష్కారానికి త్రైపాక్షిక సంఘాలు ఏర్పాటుచేయడం ఒక్కటే మార్గమని ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

త్రైపాక్షిక సంఘాలను శాశ్వతంగా వుండేట్టు ఏర్పాటు చేయాలి. వివాదాలను ఈ సంఘాలు ఆర్థిక సమస్యలను దృష్టిలో పెటుకొని నేరరించిన లెక్కల ప్రకారం పరిష్కరించాలి. అని శ్రీ గిరి సూచించారు

ప్రసిద్ధ ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ హరిహరనాథ్‌శాస్త్రి స్మృతి చిహ్నంగా ఒక స్మారక సంచికను ఆయన ఆవిష్కరించారు.

త్రైపాక్షిక సంఘాలు చేపిన విస్తృతాయత్నాలకు ఇతర కార్మిక సమస్యలను తగ్గించడమే కాక యజమానులు ఉద్యోగుల మధ్య సంబంధాలను మెరుగుపరచడంలో ఎంతగానో తోడ్పడగలవని శ్రీ గిరి అన్నారు.

ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో ఐక్యతకు ప్రారంభ సూచకంగా దేశంలోని వివిధ యూనియన్లను ఒకే రిజిస్టర్‌లో కూర్చాలని ఆయన సూచించారు.

అపీల్ కేసులలో నోటీసులు ఇవ్వడంలో పోలీసుల అశక్తత

హైకోర్టు న్యాయమూర్తి మందలింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 22— హైకోర్టుకు చేయబడిన అపీల్‌లో ప్రతివాదులకు నోటీసులు ఇవ్వడంలో అశక్తత చూపడం పట్ల పోలీసు అధికారులను ఆంధ్రప్రదేశ్ హైకోర్టున్యాయమూర్తి శ్రీ ఓబుల్ రెడ్డి మందలించారు.

విశాఖపట్టణం జిల్లాలో ఒక దోపిడీ దొంగతనంచేస్తూ ఒకరిని కొట్టినట్టు చెప్పబడుతున్న ఒక కేసులో నిందితులకు నోటీసులు అందజేయలేకపోయిన పోలీసు అధికారులను న్యాయమూర్తి మందించారు.

ఈ కేసులో నిందితులను నిర్దోషులుగా విడుదలయిస్తూ క్రింది కోర్టు తీర్పు ఇచ్చింది. దానిపై ప్రభుత్వం హైకోర్టుకు అపీల్ చేసింది.

1967 ఆగస్టు 21వ తేదీ నోటీసు ఉత్తరువులిచ్చినప్పటికి, సంబంధించిన పోలీసు అధికారులు వాటిని నిందితులకు అందజేయలేకపోయారని న్యాయమూర్తి పేర్కొన్నారు.

పోలీసు అధికారులు తగిన శ్రద్ధ చూపినప్పటికీ ప్రతివాదులకు నోటీసులు అందజేయడం అసాధ్యమైనదని అనడం తాను నమ్మజాలనిని ఆయన అన్నారు.

దానికి సంబంధించిన పోలీసు అధికారిని వివేదికలో రెండవ ప్రతివాది జైలులో వున్నట్టు ఒప్పుకున్నారు. అయినప్పటికి ఆయనకి నోటీసు అందజేయడానికి అధికారి ఎందుకు అశక్తుడయారో తెలియదు అని జడ్జి అన్నారు.

"అశక్తతను తెలుపుతూ పోలీసుఅధికారి చేసిన విజ్ఞప్తి సరికాదు. అపీల్‌పై నోటీసులను అందజేయలేనిదిగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేసు దర్యాప్తు చేసిన వారిని అడిగారు. అట్టి సందర్భంలో కూడా నోటీసులు అందించడంలో అశక్తత వ్యక్తపరుస్తూ విజ్ఞప్తి చేసిన పక్షంలో 'ప్రతివాదులకు ఇతరులు నోటీసులు అందిస్తేగాలేనో నాకు అర్థం కావడంలేదు" అని న్యాయమూర్తి పేర్కొన్నారు.

"ఇట్టి కేసులు లోగడ కొన్ని తటస్థపడ్డాయి. పోలీసు అధికారులు నోటీసులు అందించడంలో అశక్తత చూపినపక్షంలో అపీల్‌లను విచారించడమే కష్టం, నిందితులకు నోటీసులు అందజేయకుండా అపీల్ విచారించడం సాధ్యంకాదు" అని ఆయన అన్నారు.

అపీల్స్ విచారణలో జాప్యం ఎక్కువగా పోలీసు అధికారుల వైఫల్యం మూలంగానే జరుగుతున్నట్టు జడ్జి వివరించారు.

డిపార్టుమెంటులోని క్రింది ఉద్యోగులు ఈ విషయంలో శక్తివంతంగా పనిచేసేట్టు ఇన్‌స్పెక్టర్ జనరల్ అదేశాలివ్వగలరన్న జడ్జి ఆశాభావం వ్యక్తపరచారు.

నోటీసులు అందజేయడంలో పోలీసు అధికారులు వివరం చెందిన పక్షంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేసును ఉపసంహరించుకొనడం తప్ప మీరు చేయజాలరని ఆయన అన్నారు.

ఈ కేసులో వారంటులను విశాఖపట్టణం పోలీసు సూపరింటెండెంట్ విడుదల చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు.

క్రీడాభిరామం

దక్షిణ మండలం రంజీట్రోఫీ

244 పరుగులకు మైసూర్ మొదటి ఇన్నింగ్సు డిక్లేర్

మద్రాసు డిసెంబర్ 22—

ఇక్కడ జరుగుతున్న దక్షిణ మండల రంజీ ట్రోఫీ పోటీలో మైసూర్ జట్టు విరామ సమయానికి తొమ్మిది వికెట్ల నష్టానికి 244 పరుగులు చేసి మొదటి ఇన్నింగ్స్ ముగిసినట్టు ప్రకటించారు. సుబ్రహ్మణ్యం 127 పరుగులు చేశారు.

మద్రాసు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 139 పరుగులకే ఔటయింది,

మైసూర్ జట్టు విన ఆటముగిసే సరికి మూడు వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. ఇవాళ తిరిగి కుండేరన్, సుబ్రహ్మణ్యం ఆట ప్రారంభించగా, 29 పరుగులకు వెంకటరాఘవన్ బౌలింగ్‌లో కుండేరని ఔట్ అయినాడు.

మైసూర్ స్కోరు 121 పరుగులు వుండగా మైసూర్ అయిదవ వికెట్ కోల్పోయింది.

మరొక పరుగు చేసిన తర్వాత వెంకట రాఘవన్ బౌలింగ్‌లో అరవ వికెట్‌ను మైసూర్ కోల్పోయింది.

భోజన విరామ సమయానికి మైసూర్ జట్టు కెప్టెన్ సుబ్రహ్మణ్యం, ఎస్ పేల్ బ్యాట్ చేస్తున్నారు.

ఒక వైపు వికెట్లు పడిపోతున్నప్పటికి సుబ్రహ్మణ్యం దృఢ చిత్తంతో బ్యాట్ చేస్తున్నాడు. సుబ్రహ్మణ్యం భోజన విరామ సమయం వరకు ఏడు బౌండరీలు, రెండు సిక్సర్స్ కొట్టారు.

214 పరుగులకు విదర్భ ఆలౌట్

నాగపూర్, డిసెంబర్ 23— మధ్య మండల రంజీట్రాఫీ పోటీలో విదర్భ జట్టు మొదట ఇన్నింగ్సులో నేడు 214పరుగులకు ఔటయినది.

అంతకుముందే రాజస్థాన్ జట్టు మొదట ఇన్నింగ్సులో మొత్తం 278 పరుగులు చేసింది.

చెరకుధర స్వల్పంగా పెంచేసూచన

ప్రభుత్వం ఆలోచిస్తున్నదా?

న్యూఢిల్లీ, డిసెంబరు 22— కాంగ్రెసు సభ్యులలో సహా పలువురు పార్లమెంటు సభ్యులు కోరినదాని మీదట చెరకు ధరను స్వల్పంగా పెంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు అధికార వర్గాలు మొన్న పేర్కొన్నాయి

ప్రస్తుతం క్వింటాలుకు 7 రూపాయిల 37 పైసల నుంచి 10 రూపాయల వరకు ఎట్టి సందర్భంలోను ధర పెంచడం జరగదని. కనీసం పది రూపాయలు పెంచాలని కాంగ్రెసు కార్యవర్గం, అది విషయమించిన ఉపసంఘం సూచించినా అంతకన్నా తక్కువే పుటుందని అధికార వర్గాలవలన తెలుస్తున్నది.

మధ్యప్రదేశ్ మున్సిపల్ ఎన్నికలు

భోపాల్, డిసెంబర్ 22—మధ్యప్రదేశ్ మునిసిపల్ ఎన్నికలలో ఇంతవరకు లెక్కింపు పూర్తిఅయిన 32 మున్సిపాలిటీలలో 14 మునిసిపాలిటీలలో కాంగ్రెస్, మూడు మున్సిపాలిటీలలో జనసంఘ్ సంపూర్ణ మెజారిటీ సాధించినట్టు ఇక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి. మిగిలిన మున్సిపాలిటీలలో నాలుగుమార్కా (సిటిజన్ ఫ్రంట్) ఒకటోటి గెలిసింది. మిగిలిన 14 మున్సిపాలిటీలలోను రెండోది స్థానాలలో అందిపెందెంటు మెజారిటీ సాధించగా అయిదు మున్సిపాలిటీలలో ఏ పార్టీకి గాని ఇందిపెందెంట్లకు గాని మెజారిటీ రాలేదు.

రాష్ట్రంలో మొత్తం 165 మున్సిపాలిటీలలోను 75 మునిసిపాలిటీలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఇంతవరకు 47 మునిసిపాలిటీలలో ఎన్నికలు పూర్తి అయినాయి,

ఎన్నికల గురించి పూర్తి వివరాలు అందలేదు. కాని ఇంతవరకు అందిన ఫలితాలను బట్టి కాంగ్రెసు, జనసంఘాలు ముఖ్య పోటీదారులుగా వున్నట్టు తెలుస్తున్నది.

32 మున్సిపాలిటీలలోని 413 వార్డులలోను 183 వార్డులలో కాంగ్రెస్, 90 వార్డులలో జనసంఘ్ గెలిచినవి. 110 వార్డులలో ఇందిపెందెంట్లు గెలిచారు.

ప్లెబిసైట్ ఫ్రంట్‌లో గందరగోళ స్థితి

కాశ్మీర్ ముఖ్యమంత్రి వెల్లడి

బొంబాయి, డిసెంబర్ 22— ప్లెబిసైట్ ఫ్రంట్‌లోను, షేక్ అబ్దుల్లా అనుచరులలోను గందరగోళ స్థితి, పరస్పరం అనుమానాలు ఎక్కువగా వున్నట్టు జమ్మూ-కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ మొన్న ఇక్కడి పేర్కొన్నారు.

వారంరోజులు నగరంలో గడిపిన అనంతరం న్యూఢిల్లీకి బయలుదేరి వెళుతూ విమానాశ్రయంవద్ద ఆయన పత్రికా ప్రతినిధులతో ప్రసంగించారు.

Catch Up with Tomorrow

Success tomorrow often depends on the decisions you take today. A vital decision you can take now is to visit Leipzig Fair. At Leipzig you can see what's new from all the world in your trade or industry, see the latest techniques and the latest designs, hear of the newest trends, examine at your leisure the competing products of East and West. At Leipzig Fair you can do business for today and make decisions for tomorrow. Leipzig Fair, centre of trade in capital equipment and consumer goods, 800 years old and as modern as the hour, reflects the economic & industrial achievements of the German Democratic Republic, and attracts exhibitors from more than 60 nations.

LEIPZIG TRADE FAIR
GERMAN DEMOCRATIC REPUBLIC
2nd/11th March 1969
31st August/7th September 1969

Fair cards and information about travel to Leipzig obtainable from Leipzig Fair Agency, P.O.B. No. 1993, Bombay-1, D-7, Nizamuddin East, New Delhi-13, 34-A, Brabourne Road, Calcutta-1, No. 6, First Cross Boag Road, Madras-17, or at the GDR State frontier.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor : Narla Venkateswara Rao.